ఆంధ్రసచిత్ర వారపత్రిక

8-8-80
90 పైసలు



21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

దీనికి ఒక ప్రబల కారణం వుంది– డెట్ యొక్క ఉజ్వలమైన ఉతుకు

ఇప్పుడు ముందుకంటే ఎంతో ఎక్కువ మంది డెట్ బిళ్ల యొక్క ఉజ్వలమైన ఉతుకును ఇష్టపడుతున్నారు, వారంటారు; అది మిరమిట్ల తెలుపును, ఎంతో ఎక్కువ పొదుపును ఇస్తుంది.

ఉత్తమమైన డిటర్జెంట్ బిళ్లల వృద్ధి	
	క్రొత్త గ్రాహకులు
డెట్ బిళ్ల	**21,00,000**
రెండవ ఉత్తమ బిళ్ల	14,00,000
మొత్తము 49,00,000 క్రొత్త గ్రాహకులు	
మూలం: రిటైల్ స్టోర్ ఆడిట్ రిపోర్ట్: జనవరి-డిసెంబర్, 1979 వాడకపు ఆధారం: 1 బిళ్ల, ప్రతి నెల, ప్రతి వ్యక్తి	

21,00,000 క్రొత్త వ్యక్తులు డెట్ బిళ్లను వాడడం మొదలెట్టారు.
మరి మీరు?




డెట్ బిళ్ల

వాడండి
తెలుపును పొందండి

Shilpi-DM-14A/80 Tel

లోకంపోకడ * డిమెన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం : 8-8-'80

రౌద్రి నామ సం. ఆషాఢ బ. త్రయోదశి

సంపుటము 73 : సంచిక 50

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 49-40

ఆరు మాసాల చందా రు. 24-70

విడి ప్రతి వెల 90 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :

'తాతయ్య ప్రేమలీలలు'లో సీన

సీరియల్

జీవితగమ్యం

శ్రీమతి యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ 8 విమలమ్మ భర్త గోపాలం బ్యాంకులో చీఫ్ అకౌంటెంటుగా పని చేస్తుంటాడు. వీరి పిల్లలు భాస్కర్, కోమలి. గోపాలం బావ రాఘవరావు విలాస పురుషుడు. ఉద్యోగంలో చేరిన దగ్గర్నుండి గోపాలం కూడబెట్టిన డబ్బును, వ్యాపారంలో నష్టమొచ్చిందనే నెపంతో రాఘవరావు నోటు వ్రాసి తీసుకుంటాడు. గోపాలం అన్న బలరాం కూతురు లక్ష్మి రామునాయుడిని ప్రేమిస్తుంది. అతనితో 'లేచి'పోతూ ఉత్తరం వ్రాసిపెట్టి పోతుంది. ఓ యాక్సిడెంట్‌లో గోపాలం మరణిస్తాడు. అతనికి వెనకతను వ్రాసిచ్చిన నోటును అపహరిస్తాడు రాఘవరావు. విమలమ్మ ఇంట్లో తన కుటుంబంతో అద్దెకుంటున్న ధనంజయరావు ఆమెను బలాత్కారం చేయబోగా, అతనిని ఇంటినుండి గెంటివేస్తుంది. మొదట్నుంచి అనుకుంటున్నట్లుగా, తన కూతురు కోమలిని శేఖర్‌కిచ్చి మేనరికం చేద్దామని అడగడానికి వచ్చిన విమలమ్మను రాఘవరావు అవమానిస్తాడు. తన మేనమామ విశ్వనాథం కూతురు సరోజని కాదని, తను ప్రక్క వాటాలో అద్దెకుంటున్న జనార్దనస్వామి కూతురు శ్రీదేవిని ప్రేమించి పెండ్లి చేసుకొని ఆమె ద్వారా టాటా నగర్‌లో వచ్చిన ఉద్యోగంలో చేరతాడు భాస్కర్. బలవంతం చేయబోయిన సత్యానికి తగినబుద్ధి చెబుతుంది కోమలి. తన పెద్దకొడుకు ఇంజనీరు శేఖర్ విషయంలో రాఘవరావు పెంచుకున్న ఆశలు అడుగంటిపోతాయి, అతను పైసాకట్నం తీసుకోకుండా ఇన్‌కంటాక్స్ ఆఫీసర్ ఈశ్వరయ్య కూతురు జానకిని ప్రేమించి పెండ్లి చేసుకొంటాడు, ఆమె తన భర్త తరఫు వాళ్ళనిగాని, చివరకు అత్తమామలను కూడా ఆదరించి ఇంట్లో ఉండనిచ్చేదికాదు. రామచంద్రయ్య కొడుకు కృష్ణమూర్తితో కోమలి పెండ్లి నిశ్చయమైన తరువాత, కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ సంబంధం చెడిపోతుంది.

సత్యవతమ్మ సరోజను దగ్గరగా తీసుకుని మెల్లిగ ఏవేవో మాట్లాడుతు వదుస్తుంది. "విశ్వనాథంగారూ! మేమిక్కడ నుంచి శ్రీకూర్మం వెళ్తున్నాం —మీరు మాతో వస్తే సంతోషిస్తాం. నా స్నేహితుడొకడు జీపు ఇచ్చాడు. అందులో వెళ్ళి వచ్చేద్దాం."

"రావడానికేంలేదుగాని మీకు జీపులో ఇరుకు అవుతుందేమోనని."

"ఫరవాలేదు, సర్దుకుందాంలెండి."

ముఖ్యంగ సంతోషించారు కృష్ణమూర్తి, సరోజ.

డ్రయివరు ప్రక్కన పెద్దవాళిద్దరు కూర్చున్నారు జీపు వెనుక రెండు సీట్లు ఎదురెదురుగ ఉన్నాయి. ఒక సీట్లో జగదాంబ, సరోజ, రామచంద్రయ్య ఆఖరి పిల్ల శ్యామల కూర్చున్నారు. మరో సీట్లో సత్యవతమ్మ, చిన్నకొడుకు గోపి, కృష్ణమూర్తి ఆ క్రమంలో కూర్చున్నారు. పెద్దవాళ్ళేమో మాట్లాడుకుంటున్నారు. సరోజ, కృష్ణమూర్తి సరదాగా అప్పుడప్పుడు ఒకరివేపు ఒకరు చూసుకుంటున్నారు.

అరసవల్లి శ్రీకాకుళంకు రెండు మైళ్ళ దూరంలో వుంది. ఆదేరోడ్డున పదిమైళ్ళ దూరాన శ్రీకూర్మముంది. అరసవల్లిలో సూర్యదేవుని ఆలయం, శ్రీకూర్మంలో కూర్మావతారంలో వెలసిన విష్ణుదేవాలయం వున్నాయి. ఈ రెండు దేవాలయాలు దేశంలో చాల ప్రసిద్ధి చెందాయి.

శ్రీకూర్మంలో ఆలయం ప్రక్కనున్న కొలనులో కాళ్ళు, చేతులు కడుక్కొని, ఆలయంలో ప్రవేశించి గుడికి ప్రదక్షిణ చేసి లోనికి ప్రవేశించారు. విష్ణుమూర్తికి సహస్రనామ పూజలు, అభిషేకం జరిపించి ఆలయ ప్రాంగణంలోకి వచ్చారు. ఆలయంలోని చెక్కడాల్ని చూస్తూ ఆనాటి కళానైపుణ్యాన్ని మెచ్చుకుంటున్నారు. మనుష్యులు చెదిరారు. సరోజ ఓ స్తంభం చూస్తోంది. దానిపై విచిత్రమైన లతలు, ఏనుగులు చాల అందంగా చెక్కబడ్డాయి. మెల్లగ కృష్ణమూర్తి ఆ దరికి చేరి

"మీకు దేముడు నచ్చాడా?" అని మెల్లగా అడిగాడు.

సరోజ అందంగ కనురెప్పలెత్తి - "చాల అందంగా వున్నాడు విష్ణుమూర్తి" అంది.

రెండు నిముషాల తరువాత సరోజ అడిగింది- "మరి ప్రక్కనున్న భూదేవి బాగుందండీ?"

"ఆమెకేమండీ— చాలా చక్కని విగ్రహం" సరోజ కళ్ళలోకి చూస్తూ కృష్ణమూర్తి జవాబిచ్చాడు.

ఇద్దరు ఆనందంగా, హాయిగా నవ్వుకున్నారు.

తిరుగు ప్రయాణంలో రామచంద్రయ్య, విశ్వనాథాన్ని ఆ మరునాడు ఓసారి తనింటికి రమ్మని కోరాడు. విశ్వనాథం కొంత విషయాన్ని గ్రహించాడు. ఆ మరునాడు వాళ్ళింటికి వెళ్ళాడు.

"విశ్వనాథంగారూ! విధి అనుకూలించలేదు, మీ మేనకోడల్ని మా కోడలుగా చేసుకోలేకపోయాం. మీ అమ్మాయిని, మా కుటుంబమంతా నిన్నను చూసాము. ఒక విధంగా నిన్నని పెళ్ళిచూపులు దేముడి సమక్షంలో జరిగినట్లే. నిన్నను నేను, నా భార్యా మా కృష్ణను అమ్మాయి గురించి అడిగాము. వాడికి మీ అమ్మాయి నచ్చిందిట. మీరు కూడా మీ అమ్మాయిని కనుక్కొని, ఆమెకు ఇష్టమైతే రేపు నాకు ఏగా అమ్మాయి జాతకం పంపించండి. ఇంతకీ మీ వుద్దేశం కనుక్కోలేదు"

"ఎంత మాట! నిజం చెప్పాలంటే మీ లాంటి వారితో వియ్యమందుతున్నందుకు

నాకు చాలా సంతోషంగా వుంది. మీకు నేనో మాట చెప్పాలి. నేను బసవరాజుగారి దగ్గర గుమస్తాగా పనిచేసి రిటైరయ్యాను. నే ఉంటున్న ఆ చిన్న పెంకుటిల్లు తప్ప నాకు ఇతర్తా మరే ఆస్తి లేదు. మీలాంటి వారితో సరితూగగలనా! అని నా సందేహం. మిమ్మల్ని సరిగా సత్కరించగలనా! అని భయపడుతున్నా. పెద్దలు మీరిది ఆలోచించుకోవాలి.'' విశ్వనాథం సవినయంగా మనవి చేసుకున్నాడు.

రామచంద్రయ్య నిండుగ నవ్వుకున్నాడు:

'ఓస్ ఇంతేనా! చూడండి విశ్వనాథం గారూ, మనం బంధుత్వం కలుపుకుంటున్నప్పుడు మీరు తక్కువ, నేను ఎక్కువ అన్న భావనే వుండకూడదు. నేను మిమ్మల్ని కట్నాలు గాని, కానుకలు గాని కోరడంలేదు కదా. మీరు వివాహం కూడా అతి స్వల్పంగా చేస్తే, నేను మా వాళ్ళు చాలా సంతోషిస్తాము. డబ్బుకు చాలా విలువుంది. అందుచేత వివాహాలలో డబ్బును మంచినీళ్ళలా దూబరా చెయ్యడం నేను సహించలేను. మనలో మాట, నేను మీలాగా బీదవాణ్ణే — ఇదంతా స్వశక్తితో మాత్రమే. అందుకే మీరేమీ సంకోచం పెట్టుకోకండి. నా ఉద్దేశంలో మంచి మనస్సు, ఆదరణ సంపదకన్నా చాలరెట్లు మెరుగు. ఆ రెండు మీ కుటుంబంలో ఉన్నాయి గనుక మాకు సంతృప్తి.''


విశ్వనాథం గాలిలో తేలిపోతూ ఇంటికి వచ్చాడు. ఇంట్లో అందరికీ ఆ శుభవార్త చెప్పాడు. సరోజకు ఆనందంతో ఆ రాత్రి నిద్ర పట్టలేదు.

ఆ మరునాడు జాతకం తీసుకుని వెళ్ళి రామచంద్రయ్యకు ఇచ్చివచ్చాడు విశ్వనాథం. వారం తిరిగేసరికి రాజమండ్రి సిద్ధాంతిగారి నుండి జవాబు వచ్చింది. పిల్ల చాల అదృష్టజాతకురాలని, అబ్బాయి అమ్మాయి జాతకాలు సరిపోయాయని, పది అంశాలకు తొమ్మిది అంశాలు కలిశాయని, ఈ జాతకులిద్దరికీ వివాహం జరిపిస్తే అన్నివిధాల శుభం కల్గుతుందని సిద్ధాంతిగారు నమ్మకంగా వ్రాసిపంపారు.

ఈ జవాబు వచ్చింతరువాత విశ్వనాథం కన్న ఎక్కువగా సంతోషించింది రామచంద్రయ్యగారు. నిండుకంటే మొదట అనుకున్న సంబంధం ఆ విధంగ చెడిపోయింది— ఇది ఇలా పరిణమిస్తుందోనని చాల బెంగపడిపోయాడు. సత్యవతమ్మ చాల ఆనందించింది. కృష్ణమూర్తి అప్పుడే ఏవేవో కలలు కనడం మొదలెట్టాడు.

రామచంద్రయ్య స్వయంగ విశ్వనాథం ఇంటికి వెళ్ళి ఆ శుభవార్త చెప్పాడు. విశ్వనాథం కళ్ళు ఆనందంతో చెమర్చాయి. జగదాంబ—''నా తల్లి, నీతో అదృష్టవంతురాలు'' అని కూతుర్ని కౌగలించుకుని ముద్దాడింది. విశ్వనాథం పిలవగ సరోజ ముందు గదిలోనికి వచ్చి కాబోయే మామగార్కి వంగి పాదాలకు నమస్కరించింది. రామచంద్రయ్య మనసారా దీవించాడు కాబోయే కోడల్ని.

రెండు నెలల తరువాత మంచి ముహూర్తం ఒకటి కుదిరింది. పెండ్లి నిశ్చయంచేసి విశ్వనాథం శుభలేఖలు కొట్టించాడు. పల్లెలు నివసించే అమ్మకు స్వయంగ శుభలేఖ ఇచ్చిరావడానికి మనస్కరించక, పెండ్లి నిశ్చయంగ కుదిరింది వివరంగ వ్రాసి, పెండ్లికి కోమలిని తీసుకుని తప్పనిసరిగా రావాలని కోరుతూ, ఉత్తరంతో శుభలేఖను జతచేసి పంపాడు.



వంటలు

మనోహరం

కావలసిన వస్తువులు: ఛాయ మినప్పప్పు —అరగ్లాసు, బియ్యప్పిండి—3 గ్లాసులు, బెల్లం—అరకిలో, వెన్న—నిమ్మకాయంత, యాలకులు—8, నూనె—తగినంత.

తయారు చేయు విధానం :—ఛాయమినప్పప్పును కమ్మని వాసన వచ్చేవరకు వేయించి మెత్తని పిండిగా విసురుకోవాలి. బియ్యప్పిండి, మినప్పిండి, వెన్న కలిపి తగిన నీరు పోసి జంతికల పిండిలా కలుపుకుని ఉంచుకోవాలి. బాణలిలో నూనె పోసి కాగాక, జంతికల గొట్టంలో పిండినింపి జంతికలు గావేసి వేయించి తీసుకోవాలి. గిన్నెలో బెల్లం వేసి కొంచెం నీళ్ళుపోసి బిళ్ళపాకం వచ్చాక దింపి, జంతికలను చిదిపి పాకంలో వేసి బాగా కలిపి, యాలకుల పొడివేసి బాగా కలపాలి. ఇలా మనోహరలకు బెల్లం బదులు పంచదార కూడా ఉపయోగించొచ్చును. నెల పైన నిల్వ ఉంటుంది వంటకం. నోట్లో వేసుకుంటే కరిగిపోయే "మనోహరం" కేరళీయులకు ప్రీతికరమైనది.

— పల్లిశ్రీ నాగరాజ్

బంగాళాదుంపలతో ఊరగాయ

కావలసినవి : బంగాళా దుంపలు —అర కే. జి, ఉప్పుగుండ — 100 గ్రా, ఆవ నూనె — పావు కే. జి, నిమ్మకాయలు — పావు కే. జి, శనగపప్పు — 2 స్పూన్లు, మినప్పప్పు — 2 స్పూన్లు, వెల్లుల్లి 4, ఎండుమిర్చి — 6, ఆవాలు — 1 స్పూను, కారం — 100 గ్రా, పసుపు—1 స్పూను, కరివేపాకు — కొంచెం.

విధానం : దుంపలను శుభ్రంగా కడిగి, ముక్కలుగా తరిగి, కొంతసేపు ఎండబెట్టి, ఉప్పు, కారం, ఆవపిండి, పసుపు, సగం నూనె, ఒక వెడల్పాటి పాత్రలో వేసి బాగా కలిపి జాడీలో రెండు రోజులు ఉంచాలి. మూడవ రోజున నిమ్మరసం వేయాలి. మిగిలిన నూనెలో పైన చెప్పిన పోపు గింజలు వేయించి, చల్లబడిన పిమ్మట జాడీలోవేసి బాగా కలియపెట్టినట్లయితే 10 రోజుల తర్వాత వాడుకకు బాగుంటుంది. సుమారు 6 నెలలు నిల్వ వుంటుంది.

— మిసెస్ రావ్

జీవితగమ్యం

కోమలి ఆ ఉత్తరం అందుకుని, ఆ శుభలేఖని చూసి నిర్ఘాంతపోయింది. ఏది నిముషాలవేక మనసు గట్టిపరచుకుని విమలమ్మకు ఆ ఉత్తరం చదివి వినిపించింది. ఆ శుభలేఖని చూపింది. తమ దౌర్భాగ్యానికి ఇద్దరి మనస్సులలో ఒకే వేదన నిండింది.

పెండ్లికి విమలమ్మగాని, కోమలిగాని వెళ్ళలేదు.

21

కాలగమనం సాగుతూనే ఉంది. విమలమ్మ ఆరోగ్యం బాగా పాడైపోయింది. అడపా తడపా మంచ మెక్కుతూనే ఉంది. ఎంత వైద్యం చేయించినా ఆ గుండె పోటుగానీ, ఆ జ్వరం, ఆ నొప్పిని దగ్గుగానీ తగ్గటం లేదు. ఆఖరికి ఇంటి పనుల్నిచేసుకునే శక్తినికూడా కోల్పోయింది. కోమలే ఇంటిపనులన్నీ చేసుకుంటూ తల్లికి సపర్యలు చేస్తూంది.

శ్రీదేవి ఏడవ నెలలో పురిటికిని పుట్టింటికి వచ్చింది. భాస్కర్ శలవు దొరక్క రాలేదు. శ్రీదేవి అత్తగారి దైన్యస్థితిని చూసిందిగాని సరైన సానుభూతి చూపలేక పోయింది. ఆడపిల్లకు పెండ్లి తప్పిపోయిందంటే అంత దిగులెందుకని ఆశ్చర్యపోయేది. ఇంటి పనుల్లో కోమలికి ఏమాత్రం సహాయం చేయబూనలేదు. ఏమంటే, తను నిండు గర్భిణి అని హాయిగా తిని ఏవేవో పుస్తకాలు చదువుకుంటూ పడుకునేది. కోమలితో ఏదో ముభావంగా మాట్లాడేది. కోమలి ఆదరంగ వదిన దగ్గర కూర్చుని మాట్లాడితే అంత సఖ్యంగా ప్రవర్తించేది కాదు. కోమలి కొన్నాళ్ళకు గ్రహించిందిది, తనంటే వదినకు అభిమానం లేదని.

శ్రీదేవికి కోమలిపై రెండు కారణాల చేత అభిమానం లేదు. తన పెండ్లి ముందర కోమలి తన మేనత్త కూతుర్ని చేసుకోమని తన అన్నను వత్తిడి చేసిందనీ, శ్రీదేవి నల్లపిల్లనీ, కళ్ళు తప్ప సినిమా మేకప్ చేసి భాస్కర్‌ని వశపర్చుకుందనీ కోమలి అన్న మాటలు యింకా మర్చిపోలేదు. రెండవ కారణం, కోమలికి వివాహమై అత్తవారింటి పోలేదనీ, తను వేసుకున్న పథకమంతా తారుమారైందనీ, ఆ మాటయాభై మనియార్డరు తప్పడం లేదని.

శ్రీదేవి సకాలంలో ప్రసవించి చక్కని మొగపిల్లవాడ్ని కన్నది. కొడుకును చూసుకుందుకు భాస్కర్ వచ్చాడు. అప్పుడు విమలమ్మ తీవ్రమైన జ్వరంతో మంచం మీద వుంది. అందరు ఆమె పోతుందనే అనుకున్నారు త్వరగా పైలోకానికి పోవాలని విమలమ్మకు వుంది. ఆమెకు ఈ జీవితంలో మరి రక్తి లేదు— మరే ఆశ లేదు. కోమలి నిశ్చయంలో కూడా ఓ రకమైన నిరాశ యేర్పడుతుంది. కోమలి బ్రతుకును కొడుకు భాస్కరే చూసుకుంటాడులే, అని మనస్సుకు బోధపర్చుకుంది. కొడుకు భాస్కర్‌కి అదే చెప్పింది నిస్సహాయంగా—

"నాయనా భాస్కర్! నేనెక్కువ కాలం బ్రతకనురా. నా కిప్పుడు ఈ జీవితం మీద ఏటువంటి ఆశ లేదు. కోమలి బ్రతుకుని ఓ తీరుకి నేను తేలేక పోయాను. దాన్నో యింటిదాన్ని చెయ్యలేకపోయాను. కోమలి బాధ్యత నీ కప్పగిస్తున్నాను. నే పోయిన తరువాత కోమలిని నీతో తీసుకువెళ్ళి దానికి సరైన సంబంధం చూచి పెండ్లి చెయ్యి. దాని బ్రతుక్కి ఓ మార్గం యేర్పర్చు. అంతేగాని దాని జీవితాన్ని గాలికి వదిలేయకు. అది నీ తోడబుట్టింది, మరచిపోకు. చిన్ననాటి ఆ పరాగాలు పెద్దయితే వుండవు చిక్కడోగాని, అందుకే నాకు మాటియ్యి నాయనా, ఏ చెల్లెలి భారం నువ్వు వహిస్తావని."

"చెల్లెలి మంచిచెడ్డలన్నీ నేను తప్పకుండా చూసుకుంటానమ్మా! దాని బ్రతుకు బాధ్యతంతా నాది. నువ్వు నిశ్చింతగా ఉండు"

అని తల్లి చేతిలో వెయ్యి వేశాడు. విమలమ్మ తృప్తిగా నిట్టూర్చింది.

మందుల బలమో, మానసిక బలమో ఓ నెలాళ్ళకు విమలమ్మ తేరుకుంది. చంటి పిల్లాడికి మూడవ నెలలో బలసారె చేశారు. అప్పటికి విమలమ్మ చాల నీరసంగానే ఉంది. అలాగే లేని ఉత్సాహం తెచ్చుకుని బాలసారె నాడు సంచరించింది. బాలసారె అయిపోయిన మరునాడు అయాసం వచ్చి మళ్ళీ మంచమెక్కింది. ఈ సంవత్సరంలోను మెల్ల మెల్లగ ఆ ఆరువేల రూపాయలు మందులకు, డాక్టర్ల ఫీజుకు, ఇంటి ఖర్చుకు కరిగిపోతున్నాయి. శ్రీదేవి అత్తింటికి వచ్చింది లగాయతు భాస్కర్ తల్లికి ఓ నూరు రూపాయలు నా తనే నెల నెలా పంపుతున్నాడు భార్య శ్రీదేవికి ఓ ఏభై రూపాయలు పంపేవాడు. కొడుకు తక్కువ పంపుతునందుకు విమలమ్మ నొచ్చుకోలేదు —అంతగా పట్టించుకోలేదు.

బాలసారె అయిన రెండు రోజుల తరువాత శ్రీదేవి భర్తకు బాగా నూరి పోసింది.

“కోమలి పెండ్లి పేరుచెప్పి సగం ఇంటిని అమ్మేసింది మీ అమ్మ. ఆ డబ్బంతా రోగాలకి, రొష్టులకు తగలేస్తున్నారు. మీరింకా ఉపేక్షించారంటే మిగిలిన ఇంటిని మీ అమ్మ అమ్మేస్తుంది. ఎలాగ మీ అమ్మ పోయేక మీ చెల్లెలు భారాన్ని మీరు వహించాలి గనుక ఈ ఇంటిని మీ పేర వ్రాయమని మీ తల్లిని అడిగి, ఆమె చేత విల్లైన ఒప్పించండి. ఈ ట్రాన్స్‌ఫర్ రిజిస్ట్రేషను చేయించుకొనే మీరు వెళ్ళండి. మీరింకా ఆలస్యం చేసారంటే మీ అమ్మ పోతుంది. మిగిలిన ఈ ఇంటిని రెండు ముక్కలు చేసి మీకు, మీ చెల్లెలుకి పంచుతారు— అంటే మనకీ, మన బాబుకి మిగిలేది చిప్పే అవుతుంది.”

భాస్కర్ మెల్లగా తల్లి దగ్గరకు చేరి కొంచెం జంకుతూనే అడిగాడు— ఆ ఇంటిని తల్లి తన పేర వ్రాయిస్తే బాగుంటుందని, తరువాత ఇంకెవరు ఈ ఆస్తి గురించి తగాదా పెట్టలేరని, ఇప్పుడెలాగు ఈ ఇంటి బాధ్యతంతా తనే వహిస్తున్నాడు గనుక తన పేర వ్రాయడం సబబని చెప్పాడు.

విమలమ్మ విరక్తిగా నవ్వింది.

“నాకెందుకురా ఈ ఇల్లు, నేడో రేపో పోయేదాన్ని. మీ నాన్న ఆస్తి ఏదేనా, ఎవరున్నారు తగాదా పెట్టడానికి- సరే, నీ కోరికే కానియ్యి.”

విమలమ్మ కూతురిని పిలిచి అడిగింది, కోమలికేమైనా అభ్యంతరముందేమోనని.

“నాకెందుకమ్మా అభ్యంతరం. నా పెండ్లికని ఆ భాగం అమ్మినప్పుడు అన్నయ్య సమ్మతించినప్పుడు, ఈ మిగిలిన ఇల్లు అన్నయ్య పేర వ్రాయడం నాకిష్టమే. అదే న్యాయం కూడ.”

మరి రెండు రోజులకు విమలమ్మ తన పేర ఉన్న ఇంటిని కొడుకు భాస్కర్ పేర మార్పించింది రిజిస్ట్రారు ఆఫీసులో — భాస్కర్, శ్రీదేవి సంతోషించారు.

భాస్కర్ మరో నాలుగు రోజులకు తన భార్యను, పిల్లాడిని తీసుకుని టాటా కు ప్రయాణమయ్యాడు. తల్లిని, చెల్లెల్ని తన వెంట రమ్మని ఎంతగానో బతిమాలాడు, గాని విమలమ్మ ససేమిరా రానంది.

“నా కెక్కడికీ పోవాలని లేదురా? ఈ ఇంటిలోనే నా ప్రాణం పోతే నాకదో తృప్తి. ఏ మట్టిలో మీ నాన్నగారు కలిసారో, ఆ మట్టిలోనే నేనూ కలియాలిరా— అదే నా అంతిమ కోర్కెరా.”

భాస్కర్ టాటా వెళ్ళిపోయిన తరువాత నెల నెలా ఏభై రూపాయలే పంపించడం మొదలెట్టాడు. తన సంసారపు ఖర్చులు పిల్లాడు పుట్టేంతరువాత ఎక్కువయ్యాయనీ, ఏదో ఇన్సూరెన్సుకు వాయిదాలు కట్టాలనీ, అందుకే ఏభై రూపాయలకన్నా ఎక్కువ పంపలేక పోతున్నందుకు విచారిస్తున్నానని తల్లికి ఉత్తరం వ్రాసాడు. విమలమ్మ చదువుకుని నిట్టూర్చింది. మరేమి అన లేదు. కోమలికి మనస్సులో ఏదో ఆవేదన పట్టుకుంది. తల్లి రోజు రోజుకి క్షీణిస్తోంది. అన్నయ్య రోజు రోజుకి మారి పోతున్నాడు. ముందు జీవితం ఎలాగుంటుందో అన్న బెంగ పట్టుకుంది కోమలికి.

విమలమ్మ మరో సంవత్సరం తిరగకుండానే కన్ను మూసింది శాశ్వతంగా. ఓ నాడు మధ్యాహ్నం అతి నీరసంగా వంటి గదిలో పడుకుంది. మెల్లగా మొదలైన గుండెపోటు చాలా ఎక్కువైపోయింది. ఆ నొప్పి బాధకు మూలుగుతుంటే విని హాల్లో వున్న కోమలి చేతిలోని వారపత్రికను క్రింద పడేసి గదిలోకి పరుగెత్తి తల్లిని చేరింది. కోమలి రాగానే చేతులు చాచి కోమలిని చంటిపిల్లను హృదయానికి హత్తుకున్నట్లు హత్తుకుని— “అమ్మా కోమలి! నేను మీ నాన్నగారి దగ్గరకు పోతున్నానమ్మా- నువ్వు జాగ్రత్త!” అని తల వాల్చేసింది.

కోమలి రోదన విని జనార్ధనస్వామి, అన్నపూర్ణమ్మ పరుగెత్తుకుని వచ్చారు. వెంటనే భాస్కర్‌కి టెలిగ్రాం ఇచ్చారు. విశ్వనాథంకు కబురంపారు. టాటాలో ఆ నాడే భాస్కర్ తన కొడుకు మొదటి పుట్టినరోజు పండుగ చేస్తున్నాడు. నాలుగు గంటలకు టెలిగ్రాం వచ్చింది. ఆ రాత్రి టాటా-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో బయలు



చేరాడు భార్యను, కొడుకుని తీసుకుని— విశ్వనాథం ఆ సాయంత్రానికే వచ్చాడు.

విమలమ్మ పోయిన నాటికి వీలునామాలో ఆరువేలలో మందులకు, డాక్టర్లకు, ఇంటి ఖర్చులకు పోను రెండు వేలే మిగిలాయి శాస్త్ర తక్కువగా. ఆ డబ్బును కోమలి అన్న చేతిలో పెట్టింది.

భాస్కర్ దినవారాలు ఆ డబ్బుతోనే చేసాడు. కర్మకాండ అంతా అయినంతరువాత ఆ ఇంటిని ఎవరికైన అద్దెకివ్వమని మామగారికి చెప్పి, తను వెళ్ళేటప్పుడు కోమలిని, భార్యని, కొడుకుని తీసుకుని టాటా వెళ్ళి పోయాడు.

22

ఒకప్పుడు కోమలి పచ్చగా, బొద్దుగా చాల అందంగా ముద్దబంతి పువ్వులా వుండేది. తల్లి పోయిన తరువాత సగమైపోయింది. ఒంటరివైన కొత్తలో అన్న భాస్కర్ చెల్లెలుకి ఏ కష్టం కలగకుండ చూసు కున్నాడు. ఎంతో ఓదార్చాడు. తల్లిని,

జీవితగమ్యం

తన విధిని తప్పుకుని అలా నిరంతరం కన్నీరు కారుస్తే కళ్ళు పాడవుతాయని బోధపరచాడు. కోమలి టైపు హయ్యరు పాసయింది కనుక ఏదైనా ఉద్యోగంలో పెడ్దామని యోచన చేసాడు. ఉద్యోగంలో చేరితే తల్లి పోయిన దుఃఖాన్ని కొంతమరచి పోతుందని ఆశించాడు. కాని ఏ ఉద్యోగం దొరకటంలేదు.

పోనీ ఏదైన సంబంధం దొరికితే వివాహం చేద్దామనుకుంటే కట్నాలు, కోరికలు ఆకాశాన్నంటుతున్నాయి. ఆరువేల కట్నంకు తక్కువైతే పిల్లను చూడ్డానికే ఎవ్వరూ ఇష్టపడటంలేదు. ఎందుకింత కట్నమంటే, వాళ్ళకు చెల్లెళ్ళున్నారట. వాళ్ళకు ఈ కట్నాలిచ్చి వివాహం చెయ్యాలట. అంటే ఈ ప్రబుద్ధులంతా ఊళ్ళో వాళ్ళ డబ్బుతో పెట్టి తమ చెల్లెళ్ళకు పెండ్లి చేసేస్తారన్నమాట. ఆడపిల్లలకు కట్నమిచ్చేం గనుక, మా మొగపిల్లలకు కట్నం పుచ్చుకుంటాం అన్నది కొందరి వాదన. ఏ విధంగా ఆలోచించినా పరిష్కార మార్గము తోచడంలేదు. ఈ కట్నాల విషవలయంలోంచి ఈ మనుష్యులంతా బయట పడేదెప్పుడో ఆ భగవంతుడికే తెలియాలి.

కోమలి ఇంటికి వచ్చిన ఆరు నెలలకు మెల్లగా సగం ఇంటి పనిని శ్రీదేవి మరదలుకి అప్పచెప్పింది. తనకి తన కొడుకుని చూసుకో డానికే తీరిక లేకపోతోందని— మొదట రాత్రి పూట వంట చెయ్యమంది. కొన్ని నెలల తరువాత రెండు పూటలా వంట చెయ్య మంది. సంవత్సరం గడిచేసరికి కోమలే ఇంటెడు చాకిరి చెయ్యవలసి వచ్చింది.

కొన్నాళ్ళకు కోమలికి ఆ ఊరులోనే ఓ కంట్రాక్టరు ఆఫీసులో టైపిస్టు ఉద్యోగం దొరికింది— నెలకు రెండు వందలు జీతం. కోమలి ఉత్సాహంతో ఉద్యోగంలో చేరింది.

"చూడమ్మా కోమలి! నువ్వేనా

ధర్మపథం

ప్రళయ చతుష్టయం

దేవతలు అమరులు—అంటే మరణం లేనివారని ప్రసిద్ధి. అది యథార్థం కాదు. ప్రళయం వచ్చినప్పుడు అందరితోపాటు వారూ అంతరించవలసినదే! మళ్ళీ సృష్ట్యాదిలో ప్రారంభమయ్యాక ఇతరుల వలెనే వారూ జన్మిస్తారు. ఉత్పత్తి, స్థితి, లయావస్థలు స్థావర జంగమాలన్నిటికీ సమానమే! వీటికన్నిటికీ కర్త మహావిష్ణువే! ఈ విషయం ఇలా చెప్పబడింది.

"సర్గస్థితి వినాశాంశ్చ
భగవాన్ మధుసూదనః,
తైస్తైరూపైరచింత్యాత్మా
కరోత్యవ్యాహతో హరిః."

అచింత్యస్వరూపుడూ, భగవానుడు, అప్రతిహతగతియు అయిన విష్ణువు ఆయా రూపాలతో—బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపాలలో సృష్టి స్థితి లయములను చేయుచుండునని దీని అభిప్రాయం.

సృష్టి ఎన్ని విధాలుగా ఉన్నదో ప్రళయం కూడా నాలుగు విధాలుగా ఉన్నది—

"నైమిత్తికః ప్రాకృతికః
తథైవాత్యంతికో ద్విజ!
నిత్యశ్చ సర్వభూతానాం
ప్రళయోఽయం చతుర్విధః"

అని విష్ణుపురాణంలో ఉన్నది. నైమిత్తికము, ప్రాకృతికము, ఆత్యంతికము, నిత్యము అని ప్రళయం నాలుగు విధాలని దీని అభిప్రాయం. వాని స్వరూపం ఇలా చెప్పబడింది.

"బ్రాహ్మో నైమిత్తికస్తత్ర
శేతేఽయం జగతీపతిః,
ప్రయాతి ప్రాకృతే చైవ
బ్రహ్మాండం ప్రకృతౌ లయమ్.
జ్ఞానాదాత్యంతికః ప్రోక్తో
యోగినః పరమాత్మని,
నిత్యః సదైవ భూతానాం
యో వినాశో దివానిశమ్."

జగత్పతి అగు శ్రీ మహావిష్ణువు కల్పాంతంలో నిద్రాముద్రితుడై శేషుని పైన శయనించే సమయమే నైమిత్తిక ప్రళయం. దానినే బ్రహ్మప్రళయమంటారు. బ్రహ్మాండమంతా ప్రకృతిలో లీనమైపోయే కాలమే ప్రాకృతిక ప్రళయం. యోగులు తమ జ్ఞానమూలంగా పరమాత్మలో లీనమైపోవడమే ఆత్యంతిక ప్రళయం. ప్రాణులు నిత్యమూ రాత్రనక పగలనక ప్రాణాలు విడిచి నాశనం పొందుటయే నిత్య ప్రళయం.

ఈ నిత్యప్రళయాన్ని మనం రోజూ చూస్తూనే ఉన్నాం. అందువల్ల ప్రళయం అంటే భయపడనవసరం లేదు.

— బులుసు వెంకటరమణయ్య

ప్రొద్దున్నే లేచి అన్నిపనులూ సరిదిద్దుకుని వంటచేస్తే బాగుంటుంది. నువ్వు, మీ అన్నయ్య భోజనం చేసిన తరువాత అంట్లు తీసేసి నాకు భోజనం పట్టుకు డైనింగు టేబిలు మీద పడేసిపో. ఈ వెధవతో ప్రొద్దున్న నాకు బొత్తిగా తీరిక కుదరడం లేదు."

కోమలి ఆరుగంటలకు లేచి, అన్ని పనులు చేసుకుని, వంటచేసి, తొమ్మిదిగంటలయ్యేసరికి భోజనంచేసి క్యారేజీ తీసుకుని వదినగార్కి టేబిలు మీద భోజనం అమర్చి, అన్నతో కలిసి తొమ్మిదిన్నరయేసరికి బస్ స్టాండుకు చేరేది. సాయంత్రం ఇంటికి చేరేసరికి ఆరుగంటలయ్యేది. శ్రీదేవి మధ్యాహ్నం కాఫీ చేసి తను త్రాగి మిగిలింది కోమలికి ఫ్లాస్కులోపోసి ఉంచేది. తనకు కాఫీ అవసరం లేకపోతే ఆ పని శ్రీదేవి చెయ్యకపోను. కోమలి వచ్చేసరికి విసుక్కోడం మొదలెట్టేది.

"ఈ ఇంటికి ఎంత చేసినా చాలదు. పైగ ఈ వెధవాయి ఒకడు, కాళ్ళకు తిరుగుతున్నాడు. నీకేమమ్మా మహారాణిలా ప్రొద్దున్నపోతావు, మళ్ళీ రాత్రికే దర్శనం. కనీసం ఈ పూట ఇంత ఉడికించి పడేయి." అని పురమాయించి పిల్లాడిని తీసుకుని పొరిగింటావిడతో చక్కగ సొల్లుకో, కబుర్లకో దయచేసేది. మళ్ళీ రాత్రి తొమ్మిది తరువాతే ఇంటికి చేరేది.

ఇల్లు ఏనాడూ శుభ్రంగా ఉంచేది కాదు. కోమలి ఇల్లంతా సర్దిపెట్టుకుని, చిందరవందరగ పడేసిన బట్టల్ని స్టాండుమీదవేసి, కింద పడున్న బొమ్మల్ని బీరువాలో పెట్టి, బాబు చింపేసిన కాగితాలను ఎత్తి పారేసి ఇల్లంతా ఊడ్చి శుభ్రం చేసేది. స్టవ్ ముట్టించి వంటచేసేది. భాస్కర్ [illegible]. ఇవేవి పట్టించుకునేవాడు కాదు. భాస్కర్‌కి తెల్సు భార్యను ఏమైనా అంటే ఎలా తనని దులిపేస్తుందో. చెల్లెలు వచ్చిన కొత్తలో తన ఆధిక్యతను చెల్లెలికి ఓనాడు శ్రీదేవిని కసిరాడు.

"ఏమిటే! ఇల్లంతా ఇలా సంతలా వుంచావు— శుభ్రంగా, నీటుగా ఉంచలేవూ? నీకు అశ్రద్ధ, బద్ధకం ఎక్కువైపోతున్నాయి, ఇల్లు గొడ్లసావిడి చేసేసావు."

దాంతో శ్రీదేవికి ఆవేశం వచ్చేసింది.

"అనండి, అనండి. మీ చెల్లెలు ముందర నా పరువు తీయండి, అప్పుడు మీ ప్రతిష్ఠ ఎక్కువైపోతుంది. ఒక్క ఆడ కూతుర్ని, ఈ వెధవతో రోజంతా సతమతమైపోతున్నాను. పైగా రెండు పూటలా వండి పెడుతున్నాను— ఆఫీసు నుండి రాగానే కొంచెం భోజనం చూడడంలేదు సరికదా నన్ను తిట్టిపోస్తున్నారా? మీరు మనుషులేనా? మీకన్నా రాక్షసులే నయమేమో! రెక్కలు విరిగిపోయేట్టు ఈ ఇంటికి బండెడు చాకిరీ చేయగా మీరిచ్చిన పారితోషికమా ఇది. అవును. మీకు మీ భార్య బానిసగా తోస్తుంది. ఎందుకు తోచదు, పైసా కట్నం పుచ్చుకోకుండా చేసుకున్నారు కదూ— అందుకే ఈ అహం చూపిస్తున్నారు. నేనేం అంత గతిలేక మిమ్మల్ని పెండ్లాడలేదు. మా అమ్మగారే గొప్పకి పోయి కట్నం పుచ్చుకోలేదు. అంత మాత్రంచేత మీరు నాచేత వెట్టిచాకిరి చేయించుకుందామనుకుంటున్నారు కాబోలు. ఈ చక్కనమ్మాయిని కొంత తిప్పిపొమ్మనండి శుభ్రం చేసినా, ఉడికించినా అంతే. వంటపిల్లదాన్ని 'అది నాకెలా గుంటుంది?' తెలియకపోతే నోరు మూసుకోనుండండి. అంతేగాని చీవాట్లు పెడితే నే మారుకునేది లేదు. తిని కూర్చునే బదులు మీరు, మీ చెల్లెలు ఇల్లు శుభ్రం చేసుకోండి. మీ చెల్లెలికి రోజంతా ఏడుపాటో సరిపోతుంది. అదేది పనిచేస్తుంది. నాకు ఒక ముద్ద అన్నం పెట్టడానికి కష్టమైతే చెప్పండి. మా అమ్మ ఇంటికి పోతాను." అని

రాగాలు పెడ్తూ, భర్తను వెడమడా దులిపేస్తూ చిందులు తొక్కింది. భాస్కర్‌కి తన భార్య కేకలకి ఇరుగు పొరుగు వాళ్ళు చెవులు రిక్కించుకుని వింటున్నారని.

ఆ కోపంలో ఆ కొడుకు వీపుమీద రెండు వేసింది. వాడు ఆరున్నొక్కరాగంలో ఏడుపు లంకించుకున్నాడు. కోమలి పిల్లాడిని ఎత్తుకోబోతే. కోమలిమీద విరుచుకు పడింది— చెల్లెలు ఇంటికి చేరేసరికి భాస్కర్ జారిపోతున్నాడని దాంతో కోమలి తిరస్కారమనకుండా లోపలి గదిలోకిపోయి కళ్ళు ఒత్తుకుంది. అందర్నీ చీవాట్లు పెట్టి, సావధానంగ ఓ అరగంట శోకాలు పెట్టింది శ్రీదేవి.

ఆ దెబ్బతో ఆనాటి నుండి భార్యను ఏమనే సాహసాన్ని కోల్పోయాడు భాస్కర్. శ్రీదేవిని ఏమైనా అంటే తన పరువు వీధిన పడుతుందని భాస్కర్‌కి తెలుసు. అందుకే ఇంటి విషయాలు పట్టించుకోడం పూర్తిగా మానుకున్నాడు. కోమలి ఎంత చాకిరీ చేసినా భార్య సమక్షంలో సానుభూతి చూపలేకపోయేవాడు. కోమలి అంత చాకిరీ చెయ్యకుండా ఆపలేక పోయేవాడు. అందుకే భాస్కర్ ఇంట్లో వేదాంతిలా ప్రవర్తించేవాడు.

ఉద్యోగం దొరికినా కోమలికి ఇంటి చాకిరి తప్పలేదు. ఆదివారం వచ్చిందంటే విశ్రాంతి తీసుకుందికి వీలుండేది కాదు. రెండు వారాలతో బట్టలుకూరి సబ్బు రాయమని ఇచ్చేది.

“కోమలీ! మరోలా అనుకోకపోతే ఆ

జీవితగమ్యం

బట్టలకు కాస్త సబ్బురాసి పెట్టమ్మా. నేను మధ్యాహ్నం ఆ సబ్బు రాసిన బట్టల్ని ఉతుకుతాను. లేకపోతే నేనే సబ్బు రాసుకుందును గాని ఈ వెధవాయి నన్ను వదలడంలేదు.” శ్రీదేవి ఆ కొడుకును కోపమొచ్చినా, ముద్దొచ్చినా ‘వెధవాయ్’ అనే అనేది. మధ్యాహ్నం చక్కగ పిల్లల్ని ప్రక్కలో వేసుకుని శ్రీదేవి నిద్రపోయేది. చేసేదేమీలేక వదిన నోటికి దడిసి ఆ బట్టలన్నీ తనే ఉతికి ఆరవేసేది.

కోమలి ఉద్యోగంలో చేరి ఆరునెలలు కావస్తుంది. భాస్కర్ కొడుక్కి మూడో ఏడు నడుస్తోంది. శ్రీదేవి మళ్ళీ నెల తప్పింది. వేవిళ్ళ బాధతో సరి విసుక్కొనేది. చిటికి మాటకి కయ్యానికి కాలు దువ్వేది. ఏమీ ఊసుపోకపోతే పొరుగింటి మీనాక్షితో తన గోడు చెప్పుకుంటుంది శ్రీదేవి. అప్పటికి కోమలి వంటింట్లో సతమతమౌతుంటుంది.


“ఈ పాడు ఉద్యోగం నన్ను చంపడానికే వచ్చిపడింది. ఆవిడగారికేం, చక్కగా సీతాకోక చిలుకలా ముస్తాబై తొమ్మిదిన్నరకు ఆఫీసుకు దయచేస్తుంది. మళ్ళీ రాత్రే రావడం. ఈ వెధవాయ్‌ను ఒక్కసారి తియ్యడానికి కూడ ఈ ఇంట్లో గతి లేకుండాపోయింది. నాకసలే ఒంట్లో బాగు లేదు. ఇంటి చాకిరీయే చేద్దామా లేక వీడి అలనా పాలనా చూద్దామా చెప్పండి మీనాక్షిగారు. ఏదో మావారి చెల్లెలు వచ్చింది, నాకు కాస్త సహాయంగ ఉంటుందని సంబర పడిపోయాను. ఇప్పుడాఖరికి నా బాధలు నాకు తప్పలేదు. సగం పడిపోయేటట్టు ఇంత నౌకరి చేసినా మావారికి సంతృప్తి లేదే, పిసరంతైనా సానుభూతి లేదే. ఏం మగవాళ్ళో! అక్కగారూ, ఇదండీ ఈ ఇంటి భాగోతం!”

“అవునమ్మా! నేను చూస్తున్నాగా— అందుకే అడగడమే అర్థమౌతున్నారు. ఏదో అన్నయ్యను. అతని కుటుంబాన్ని చూసుకుంటూ ఇంట్లో పడుండక ఊళ్ళు ఏలడం ఏమిటి చెప్పండి. మీరూ చదువుకున్నారు, నేను చదువుకున్నాను - అలాగని ఇంటిచాకిరి ఇతర్లమీద పడేసి ఉద్యోగాలని ఊరిమీద పడ్డామా చెప్పండి. కొందరి మనుష్యుల తత్వం అంతే. మీకు చంటి పిల్లాడాయె. ఒక చంటివాడు పదిమంది పెద్దవాళ్ళతో సమానం— అంత సేవ చెయ్యాలి. నాకు తెలుసమ్మా! నా రెండవ వాడు పుట్టింతరువాత నేను యెంత బాధ పడ్డానో ఇంటి చాకిరి చెయ్యలేక ఆ భగవంతుడికే యెరుక.”

“పిల్లల్ని కన్నవారు గనుక మీరు నా బాధల్ని అర్థం చేసుకోగలరు- వాళ్ళకేం తెలుస్తుంది! పైగా నాకు వేవిళ్ళ బాధ ఒకటి. ఈ ఆరు నెలలు పురుడు వచ్చే వరకు నాకీ యాతన తప్పదు. అందుకే మా వారికి చెప్దామనుకుంటున్నాను— ఆ ముద్దుల చెల్లెలు ఉద్యోగం మాన్పించి ఇంట్లో ఉంచి నాకు కాస్త సహాయం చేయిస్తే ఈ గండం గడుస్తుందని.”

ఇలా సాగుతుంది వారి సంభాషణ అప్పుడప్పుడు. అంతటి ఘటికురాలు శ్రీదేవి. కంఠసీ వాళ్ళ ఇళ్ళు అంత పెద్దవి కావు గనుక వాళ్ళు ముందర వరండాలో మాట్లాడుకునే మాటలు కాస్త వంటగది లోనికి వినిపిస్తాయి. ఆ మాటలు విని కోమలి చాల బాధపడేది. “చాకిరి అంతా తానుచేస్తుంటే కష్టాలు చెప్పుకునేది, సానుభూతి పొందేది శ్రీదేవి. ఎంతటి విచిత్రం! శ్రీదేవి ఎంతటి గడుగ్గాయి! సినిమాల్లోని విలన్ అత్తగార్లు, విలన్ వదినగార్లు ఈ ఆవిడగారి దగ్గర కొన్ని చిట్కాలు నేర్చుకోవాలి” అనుకుంది కోమలి.

/ఇంకా వుంది/



అన్నిటికన్నా తక్కువ ధరకు
అన్నిటికన్నా ఎక్కువ శుభ్రత



ఇతర అన్ని డిటర్జెంట్ బార్లకంటే ఎంతో ఎక్కువ ఉత్తమమైనది, ఎంతో ఎక్కువ ఆదానిచ్చేది మరియు సబ్బులకంటే 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది

నీలి రంగు స్వస్తిక్
డిటర్జెంట్ ఉతుకే బార్

ఒక మారు స్వస్తిక్ బార్...మరి ఎప్పటికీ స్వస్తిక్ బార్

Shilpi DM 9 A/80 Tel

వారఫలం

8-8-1980 శుక్రవారం మొదలు 14-8-1980 గురువారం వరకు

మేషం:— ధనాదాయం బాగుంటుంది. మీ వ్యాపారంలో అధిక లాభార్జన కలదు. ఎలాగైనా మీ పనుల్లోను, వృత్తి, ఉద్యోగాలలో, వ్యాపారంలో జయిస్తారు. దూర ప్రయాణం గావించబోతారు. మీ కార్యక్రమం సాఫీగా సాగుతుంది. భవిష్యత్తుపై ఆర్థికంగా, ఉద్యోగ పరంగా మీకు లాభదాయకం. కొందరికి క్రీడారంగ ప్రవేశముండగలదు. స్త్రీలకు: విద్యా వైజ్ఞానిక రంగంలో అధికంగా అవకాశాలుండ గలవు.

వృషభం:— ఆరోగ్యలోపం కనిపిస్తుంది. ముఖ్యంగా వృద్ధులు, చాలా విధాల జాగ్రత్త పడాలి. కొంత అస్వస్థత సేవనను ఉండగలదు. మీరు ఎన్నో ప్రాభవాలు ప్రదర్శించిన గాని, అనుకున్న పనులు నిర్విఘ్నంగా నెరవేరవు. సంతానం పరీక్షల్లో ఉత్తీర్ణులగుటచేత, మీకు ఆనందం కల్గగలదు. దైవకార్యాలు నెరవేరుతాయి. స్త్రీలకు:— వివాహం కావలసిన వారికి, శుభకార్యాలు నెరవేరే గ్రహస్థితి గలదు. ఉద్యోగ బాధ్యతలు నెరవేర్చగలరు.

మిథునం:— చాలా ప్రోత్సాహకరమైన వారం గా ఉన్నది. చాలమందికి భాగి వ్యాపారం జోరుగా సాగుతుంది. ఉద్యోగంలో పైఅధికారులతో జాగ్రత్తగా, మర్యాదగా ఉండండి. చాలమందికి వాహన ప్రాప్తి లభించనున్నది. ప్రమాదాలు జరుగ కుండా చూసుకోవాలి. స్త్రీలకు: లాభార్జన అవకాశమున్నది. కళారంగ ఖ్యాతి లభించనున్నది సభా గౌరవమున్నది.

కర్కాటకం:— సంతాన విషయంలో అధిక శ్రద్ధ వహించాలి. పుత్రపుత్రికల ఉద్యోగాన్వేషణకై ప్రయత్నిస్తారు. కొందరి విషయంలో అవి సఫలం కాగలవు. ఆరోగ్య లోపం లేదు. వెనుకటి ప్రయత్నాలు అందిరాగలవు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరించే విషయంలో జాగ్రత్త పడాలి. రాశిలోని గ్రహం, మీ వస్తువులు పోగొట్టుకొనే లాగు చేయగలదు. అప్రమత్తతతో మెలగాలి. వ్యాపారంలో లోపం రాదు. స్త్రీలకు: ముఖ్య బంధువులు ఇల్లు చేరటం, తద్వారా వ్యయం గలదు.

సింహం:— అదృష్టవంతమైన వారం, కాని ఆరోగ్యం బాగుండదు. దీర్ఘ వ్యాధులు గలవారు మరీ జాగ్రత్తగా ఉండాలి. నష్టం వస్తుందనీ, వ్యాపారం సాగదనీ బెంగ పడుతారే గని, అంతా మీకు అనుకూలంగానే జరుగగలదు. మంచివారి స్నేహం వలన, కళారంగంలో మీ శక్తియుక్తులు గమనింప బడ గలవు. స్త్రీలకు : వస్తు వాహనాలు సంక్రమింపగలవు. చాలమందికి ఉద్యోగ ప్రాప్తి గల వారం.

కన్య:— సహజంగా మీది శాంత స్వభావమే. కాని గ్రహచారం వలన మిత్ర సంఘర్షణ బంధువులతో, ఉద్యోగంలో సాటి వారితో భిన్నాభిప్రాయాలు రాగలవు. జాగ్రత్త! వ్యాపారం యథా ప్రకారం సాగుతుంది. వ్యవసాయం చేసేవారికి, కర్షకులకు, కార్మికులకు అనుకూలత గలదు. స్త్రీలకు : ఏ రంగంలో శ్రమించే వారికైనా అనుకూల వారమే. కృషికి తగిన ఫలితమున్నది.

తుల:— జన్మరాశికి ఏకాదశంలో గల గ్రహాలు, ఆదాయ విషయంలో తోడ్పడగలవు. కృషిలోపం చేయరాదు. లాటరీ వలన, దొడ్డ మార్గాన లాభార్జన కనరావచ్చును. అంటే ఆర్థికంగా మీకు మేలైన వారమనే తాత్పర్యం. వృత్తి ఉద్యోగాలలో ఏలాటి లోపం కనిపించదు. విలువ గల వస్తు సేకరణ కూడా సమకూడగలదు. స్త్రీలకు: నగలు, వస్త్రాలు కొనటం, ఉల్లాస యాత్రకు ప్రయాణం చాలమందికి కలదు.

వృశ్చికం:— పైత్య ప్రకోపం వలన ఆరోగ్యం లోపించ వచ్చు. చాలమందికి కంటి బాధ చెప్ప దగిన వారం. ఏదో విలాస వస్తు సేకరణ చేయాలని తాపత్రయపడుతారు. ఒక విధంగా ధనాదాయం పెరగవచ్చు. అయినా వ్యయం కూడా సంభవమే. ఉద్యోగంలో శ్రమ కల్గటం, ఆలోచన ప్రకారం కార్యక్రమం జరుగక పోవటం, గమనించగలరు. స్త్రీలకు : అనారోగ్య సూచనలుంటాయి. అధిక వ్యయం చెప్పదగిన వారం.

ధనుస్సు:— కళా ప్రావీణ్యత గల వారికి అప్రయత్న లాభమున్నది. గౌరవం అతిశయింపగలదు. పత్రికా రచయితలకు, గ్రంథ కర్తలకు, పుస్తక విక్రేతలకు అనుకూల వారం. ఎంత శ్రమిస్తే అంత లాభమున్నది. చాలమందికి ఉద్యోగంలో ప్రమోషన్, అర్డర్లు లభింప గలవు. స్త్రీలకు: పరీక్షలందు విజయసిద్ధి, అప్రయత్న ఆర్థికలాభం చెప్పదగిన వారం.

మకరం:— మీ వృత్తి ఏలాంటి విఘ్నం లేకుండా సాఫీగా, సక్రమంగా సాగుతుంది. మీ వ్యాపారంలో లాభించే వారం. మీకు కళలయందు పరిచయమున్నచో, అనేకావకాశాలు లభించనున్నవి. మీకు, వ్యయం అధికమనిపించునే గాని, పెరుగుచున్న ఆదాయమున్నది. గృహ విస్తరణ కార్యక్రమం చాల మందికి సుకరంగా సాగుతుంది. స్త్రీలకు: అన్నింటా అనుకూల వారమే.

కుంభం:— వ్యాపారంలో నిరుత్సాహత కల్గుతుంది. అధికారుల బెడద సంభవించగలదు. అయినా వెళ్ళిన అధిక వ్యయం సంభవిస్తుంది. ఆత్మీయులు అనుకోకుండా ఇల్లు చేరగలరు. ఉద్యోగస్థులకు ఇబ్బంది లేని వారం. స్త్రీలకు:— నూతన విధానాలలో రాణించగలరు. ప్రయత్నించిన కార్యాలలో లాభించగలరు.


మీనం: — ఆరోగ్య లోపం లేదు. అధికారుల వలన చాలమందికి ఉద్యోగంలో అనుకూలతగలదు. ఆర్థిక విషయంలో రాణించలేకపోవుకుంటారేగాని వ్యాపారానికి మీకు లాభమున్నది. స్త్రీలకు: ఉన్నత విద్యావకాశాలున్నాయి. కళారంగంలో అవకాశాలుంటాయి. గమనించి చేబట్టండి, ఆర్థిక లాభముంటుంది.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి



పక్షి

ఆదిత్య



మధ్యాహ్నం రెండు గంటలు.

వైశాఖ మాసానికి పట్టం కట్టుకుని ఏకఛత్రాధిపత్యంగా, విశ్వాంతరాళాన్ని పరిపాలిస్తున్నాడు సూర్యుడు. వేడిగాడ్పు గాలులు వీస్తూ ప్రాణికోటిని శిక్షిస్తూంది–ఎండ.

సామాన్యుడు తల్చుకోవటానికి కూడా భయపడే ఖరీదయిన వీధి. ఆ వీధిలోని ఇళ్ళన్నీ ప్రత్యేకంగా కట్టినట్టుగా ఒకదాన్ని మించి ఒకటి ఉన్నాయి.

అన్నింటిలోకి తలమానికంలా, ప్రతివారినీ ఇట్టే తనవైపు ఆకర్షించుకునే ఒక మేడ ఆరోజు మరీ ఆకర్షణీయంగా సింగారించుకుంది. అతి సుందరంగా, హృద్యమంగా, ప్రత్యేకంగా, అలంకరించబడిన ఆ మేడ ముందు ఆ వీధిలో ప్రవేశించిన ప్రతివారూ ఓ రెండు నిముషాలు పేద తీరినట్టు నిలబడి ఆ మేడలోని మనుషుల పట్ల, వారి ఐశ్వర్యం పట్ల ఓ క్షణం అసూయ చెంది మరీ వెళ్తున్నారు ముందుకి.

అగ్నివర్షం కురుస్తున్న ఆ సమయంలో గేటుకి కుడివైపున గోడ తాలూకు నీడలో ఓ అస్థిపంజరం నిలబడి ఉంది. ఆ అస్థిపంజరానికి సింపుల్‌గా అలంకారాలు కూడా ఉన్నాయి. నలుపో, తెలుపో, కాషాయరంగో కూడా తెలీని ఓ పంచ కట్టుకుని ఉంది. చొక్కా లేదు. చిన్నగా పంచా మడత పెట్టి భుజాల చుట్టూ ఉంది. గడ్డం బాగా పెరిగి ఉంది. వెనకవైపు చిన్న పిలక. వంటిమీద ఉన్న జంధ్యం వదులుగా పడి నడుము వరకూ వేలాడుతోంది. చిన్న కాకీసంచీ తన యావదాస్తీ అందులోనే ఉన్నంత భద్రంగా చంకలో ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే, ద్వాపరయుగం నాటి కుచేలుడిని చూడలేదని ఎవరైనా దిగులు పడుతుంటే ఈ ఆకారం చూసి తృప్తి పడవచ్చు.

కదిలే ఆ అస్థిపంజరం పేరు భైరవశాస్త్రి. గేటు నుంచి ఇంటి వరండా వరకూ గచ్చు చేయబడిన నేలనీ, వెడల్పయిన ఆ బాట కిరుపక్కలా ప్రొటెక్షన్‌లాగా పెంచబడిన రంగు రంగుల గులాబీ మొక్కల్నీ, పోర్టికోలో ఆగిన ఫియట్ కారునీ, అతి నున్నగా– రెండో అంతస్తు మీద నీటిబిందువు పడితే తిన్నగా నేలమీదకి దిగజారేంత నున్నగా మెరుస్తున్న ఆ ఇంటి గోడల్నీ, కిటికీలకీ, ద్వారాలకీ వేలాడుతున్న ఇంపోర్టెడ్ సిల్కు పరదాల్నీ చూస్తూ మతిపోయిన వాడిలా నిలబడ్డాడు భైరవశాస్త్రి. అతని ముఖంమీద ద్వారకా నగర వైభవాన్ని మొట్టమొదటిసారిగా చూసిన తర్వాత కుచేలుడికి కలిగిన సంభ్రమం, ఆశ్చర్యం లాంటివి కనపడుతున్నాయి.

భైరవశాస్త్రి గేటు లోపల జరుగుతున్న సందడిని గమనించసాగాడు. గేటు నుంచి మేడ వరకూ గల ఆవరణంతా పందిరివేసి ఉంది. పందిరికి లోపల తెల్లటి చాందినీ కట్టి రకరకాల రంగు కాగితాలతో తయారుచేసిన బుట్టలతో అలంకరించారు. లోపలి నుంచి మంగళ వాద్యాలు వినపడుతున్నాయి.

ఎదురుగా ఉన్న మేడ ముందు కూడా పందిరివేసి అలంకరించారు. ఆ ఇంటికీ, ఈ ఇంటికీ మనుషులు హడావిడిగా తిరుగుతున్నారు.

ఇంతలో గేటు ముందు తెల్లని అంబాసిడర్ వచ్చి ఆగింది. రెండుసార్లు విసుగ్గా హారన్ మ్రోగింది. తోటమాలి పరిగెత్తుకుంటూ వచ్చి గేటు బార్లా తీసాడు. కారు రయ్‌మని లోపలికి దూసుకు పోయింది.

ఆగిన కారులోంచి వెడల్పాటి జరీ అంచున్న ముదురాకుపచ్చ రంగు చీర కట్టు

కుని మెడలో రవ్వల నెక్లెస్‌తో, అందమైన హెయిర్ స్టైల్‌తో, అంత ఎండలో వచ్చినా కించిత్తు కూడా వాడకుండా అప్పుడే తయారయినంత ఫ్రెష్‌గా ఉన్న అలంకరణతో ఆ యింటి యజమానురాలు, మాలతీదేవి దిగింది.

కారు చూడగానే లోపలినుంచి పరిగెత్తుకుంటూ వచ్చిన నౌకర్లు కారు డిక్కీలోంచి ఏవేవో పెద్ద పెద్ద పాకెట్లూ, బుట్టలూ లోపలికి మోస్తున్నారు.

అందమైన పట్టు పరికిణీ జాకెట్టూ వేసుకుని బాబ్డ్ హెయిర్‌తో ఏపిల్ పండులా ఉన్న పదహారేళ్ల అమ్మాయి— మాలతీదేవి కూతురు— కవిత పరిగెత్తుకుంటూ వచ్చింది. మాలతీదేవి చెయ్యిపట్టుకుంటూ బుంగమూతితో అంది—

"ఏమిటి మమ్మీ? ఇంత ఆలస్యం? ఇక్కడింత హడావిడి పెట్టుకుని ఇవాళ కూడా క్లబ్‌కి వెళ్లకపోతేనేం? . బజారెళ్ళి నాక్కావాల్సిన సామాన్లు తెస్తానన్నావుగా?... టైము అప్పుడే రెండయిపోయింది. పెళ్ళివారు వచ్చేస్తారు కూడా. నువ్వు లేకపోతే ఎలాగ? అప్పుడే కాఫీ పంపించమని నీరజ కబురు చేసింది."

మాలతీదేవి నవ్వింది. "డోంట్‌వర్రీ బేబీ! ఈ పనిమీదే బజారుకెళ్లాను. వాళ్లకివ్వాల్సిన బట్టల్లో ఏదో చెప్పటం మర్చిపోయాడు పురోహితుడు. అందుకు అర్జెంటుగా మీటింగ్ నుంచి అలా బజారెళ్ళిపోయాను. అయినా రాత్రి ఏడుగంటలకి కదమ్మా ముహూర్తం పెట్టించావు? ఇప్పటినుంచే ఎందుకు హడావిడి?" కూతురి భుజం మీద చెయ్యేసి లోపలికి తీసికెళ్తూ అంది.

మాలతీదేవి వెనకాతలే చేతిలో కాష్ బాగ్, ఓ చిన్న నోట్‌బుక్ పట్టుకుని ఆవిడ సెక్రటరీ దిగాడు. బుక్‌లోంచి ఏదో లిస్టు బయటికి తీసి రాసినవన్నీ తెచ్చామా! తెచ్చినవన్నీ లోపలికి వెళ్తున్నాయా? లేదా?... అని జాగ్రత్తగా చూస్తున్నాడు. ఏది మర్చిపోయినా అందరి ముందూ పట్టుకుని దులిపెయ్యటమే కాకుండా మళ్ళీ బజారు పరిగెట్టిస్తుంది మాలతీదేవి. సిటీబస్సుకి డబ్బులు కూడా ఇవ్వదు. స్వగతంలో అనుకొన్నాడు సెక్రటరీ.

భైరవశాస్త్రి మెల్లగా అడుగులో

పెళ్లి

అడుగు వేసుకుంటూ సెక్రటరీ దగ్గరికెళ్ళి నమస్కారం పెట్టాడు.

సెక్రటరీ పక్కకి తిరిగి చూసి, "నువ్వటయ్యా? మళ్ళీ వచ్చావా? అమ్మగారిని కలుసుకున్నా ఏం లాభం లేదని చెప్పానా? పొద్దుటి నుంచీ ఈ ఎండలో కూర్చున్నావా? మాడి భస్మమవగలవ్ బాబూ! అసలే బక్కపీనుగులా ఉన్నావు!" కొట్టినట్టే చెప్పాడు.

భైరవశాస్త్రి సెక్రటరీ రెండు చేతులూ పట్టుకున్నాడు: "బాబ్బాబు! అలాగనకండి. పిల్లలు కలవాడిని నా దగ్గర పైసా కూడా లేదు. ఇక పెళ్లి ఏం చేయగలను? ఎవరో

ఎప్పుడు?

ప్రేమ కవిత్వం రాసుకొచ్చాడు
పెళ్ళి చేసి పంపించాను-
ఆకలి కవిత్వం రాశాడు అపిదప
అన్నానికి ఏర్పాటు చేశాను—
బూతు కవిత్వం రాశాడు కసిగా
బుద్ధి చెప్పి పంపించాను—
విప్లవ కవిత్వం వినిపిస్తున్నాడిప్పుడు
వింటూ కూర్చున్నాను-
తూర్పున— సూర్యుడూ
తుపాకీల చప్పుడూ
పదాలు 'మార్పు' తెచ్చేదెప్పుడు?
కథలు సుఖాంతమయ్యేదెప్పుడు?

— నాగభైరవ కోటీశ్వరరావు

మీ బోటి ధర్మాత్ములు కట్నం లేకుండా చేసుకుంటానన్నాడు. ఎంత తక్కువగా చూసుకున్నా పెళ్లి ఖర్చులకి ఓ వెయ్యైనా ఉండాలి. బాబూ! మీ బోటివారు దయ తలచకపోతే మాకు దిక్కెవరు?... ఒక్కసారి అమ్మగారితో చెప్పండి."

సెక్రటరీ పొద్దుటి నుంచీ చాలాసార్లు ఈ కథ విన్నాడు. సెక్రటరీ మనస్సు భైరవశాస్త్రి వాడిపోయి పీక్కుపోయిన మొహం, గుంటలు పడి లోతుకుపోయి జాలితో నిండిపోయిన కళ్ళూ చూసేసరికి ఒక్క సెకండ్ హృదయం కదిలింది. ఆ రోజే తన జీతం ఇచ్చింది మాలతీదేవి. సెక్రటరీ జేబులో చెయ్యి పెట్టి డబ్బు తీశాడు. అప్పులు పోగా ఏభై మిగిలాయి. రెండు రూపాయలు తీసి భైరవశాస్త్రి చేతిలో పెట్టాడు.

భైరవశాస్త్రి అక్కడినుంచి కదలలేదు. "బాబూ! అమ్మగారితో చెప్పు. దయగల తల్లులు. ఓ యాభయ్యో అరవయ్యో ఇస్తే ధన్యుడిని బాబూ! పై వీధిలో ఎవరో చెప్పారు. ఇక్కడివారంతా చాలా డబ్బుగల వాళ్లనీ... బాగా సాయం చేస్తారనీ ...చెప్పారు. ఒక్కసారి అమ్మగారితో చెప్పండి."

ఆ మాటలు విన్న సెక్రటరీ కళ్లల్లో వేళాకోళం, హాస్యం మిళితమైన భావం కదిలింది. "చెప్తే వినవేమయ్యా పిచ్చి బామ్మర్దీ! అమ్మగారు నీతో మాటాడరు. లోపలికి పంపించినందుకు నన్నూ, వచ్చినందుకు నిన్నూ బయటికి తరిమేస్తారు. పద, పద!"

భైరవశాస్త్రి వదలేదు: "బాబ్బాబు! అలాగనకు. చచ్చి నీ కడుపున పుడతాను. ఇవి చేతులు కావు. నీకంటే పెద్దవాడిని. నన్ను క్షమించి ఆవిడతో చెప్పు."


"ఏం పిచ్చి బేమ్మడివయ్యా! సరే పద!"

భైరవశాస్త్రి సెక్రటరీ వెనకాతల లోపలికి వెళ్ళేసరికి మాలతీదేవి మధ్య సోఫాలో కూర్చుని ఉంది. ఆవిడ పక్కనే కవిత కూర్చుని హడావిడిగా పెళ్ళివారికి జరగవలసిన మర్యాదల గురించి అడుగుతోంది.

పైనుంచే చూసి మతి పోగొట్టుకున్న భైరవశాస్త్రికి ఇంటిలోపల చూసేసరికి స్వర్గంలో అడుగు పెట్టినట్టుగా అనిపించింది.

అడుగేస్తుంటే జారిపోతూ నవ్వుతున్నట్టు వాళ్ల నీడలు కనిపిస్తున్న మొజాయిక్ ఫ్లోరింగూ, నున్నగా మెరుస్తున్న ఆకుపచ్చని గోడలూ, షోకేస్‌లో అమర్చబడిన అందమైన బొమ్మలూ, హాలుకి నాలుగు మూలలా అందం కోసం పెట్టబడిన కంచు బొమ్మలూ, వాటికి చేసిన ఖరీదైన అలంకరణా, చూసేవారికి వెంటనే ఒక్క నిముషమైనా కూర్చోవాలనిపించే మెత్తని సోఫాలూ... ఇవన్నీ చూస్తూంటే సినిమాలు ఎప్పుడూ చూడని భైరవశాస్త్రికి సినిమాలాగా అనిపించింది. అసహాయపడటం చేతకాని భైరవశాస్త్రి

శుభ్రమైన తాజా శ్వాస... ఆరోగ్యం చిందే గట్టి పళ్ళు




కోల్గేట్ డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫార్సు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.


మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన ఆపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.


కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:



మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.




కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది.



ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ.

కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.

నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి!



పరిపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ఫైగార్డ్ టూత్‌బ్రష్‌లనే వాడండి.
మూడింతలు మేలైనవి

1. పళ్ళ ఎనామల్‌కి రక్షణ
2. పళ్ళ సందులనుండి రక్షణ
3. చిగుళ్ళకు రక్షణ

DC.G.74 TL

పెళ్ళి

నోరుతెరిచి, కళ్ళు విప్పార్చుకుని అన్నీ వింతగా చూస్తున్నాడు. గాఢ నిద్రలో పంచరంగుల స్వప్నంలో మేలుకొన్నట్టు విభ్రమంగా ఉందతనికి.

మాలతీదేవితో చెప్పమని అంతగా సెక్రటరీని వేధించి తీరా ఆవిడ దగ్గరికి వచ్చేసరికి ఏం మాట్లాడాలో, ఎలా మాట్లాడాలో అర్థం కాలేదు భైరవశాస్త్రికి. తను యాయవారం చేసుకునే ఇళ్ళు తప్ప మిగతా ప్రపంచం ఎలా ఉంటుందో తెలీని భైరవశాస్త్రికి మాలతీదేవికి తన సమస్య ఎలా చెప్పాలో బోధపడ లేదు.

సెక్రటరీ భైరవశాస్త్రి గురించి మాలతీదేవికి చెప్పాడు.

మాలతీదేవి అనవసరమైన విషయం వింటున్నట్టు మొహం పెట్టింది.

"అబ్బా! ఏం మనిషివయ్యా సెక్రటరీ? ఇలాంటి వాళ్ళు చెప్పింది నమ్మటమే కాకుండా నా దగ్గరికి కూడా తీసు కొచ్చావా? డబ్బుండాలేగాని ఏదో వంకచెప్పి పుచ్చుకోవటానికి వస్తూనే ఉంటారయ్యా! వెళ్ళు! వెళ్ళు! వెనక్కి పంపించెయ్యి."

"అమ్మా! అంత మాటనకండి! నేను చెప్పింది అక్షరాలా నిజం. పూట పూటా యాయవారం చేస్తే కాని గతి లేనివాణ్ణి. నేను కూతురి పెళ్ళి ఏం చేయగలను? మీ లాంటి వారు నన్నుకృప కటాక్షించకపోతే మాకేం దారి తల్లీ! దయ చూపించండి."

మాలతీదేవి చిరాగ్గా చూసింది. "ఏమిటయ్యా నీ గోల! పిల్లల్ని కనడం మీవంతు. పెళ్ళి చేయించటం మావంతూ నన్నమాట. అంత గతిలేని వాడివి పెళ్ళి చేయటం మానెయ్యరాదూ?" కటువుగా అంది.

భైరవశాస్త్రి జాలిగా అన్నాడు— "అంతమాటనకండమ్మా!... పేదవాడ్నైనా పిల్లలకి పెళ్ళి చేయాలనీ, పిల్లలు సుఖంగా ఉండాలన్న కోరిక ఉండదా అమ్మా?... మీరూ పిల్లలు గలవారు. మీరు నా మనసు అర్థం చేసుకోండమ్మా! మీకు తోచినంత ఇవ్వండమ్మా!" అన్నాడు బతిమాలుతూ.

వదలకుండా బంకలా పట్టుకున్న భైరవశాస్త్రిని చూస్తే కోపం వచ్చింది మాలతీదేవికి. ఒకవైపు విడిదికి వెళ్ళాలని కూతురు పేచీ పెడ్తోంది.

"సెక్రటరీ! ఎక్కడ దొరికాడయ్యా ఈ అనుదంగాడు నీకు? ఇలాంటి వాళ్ళ నెవర్నీ లోపలికి రానియ్యద్దని ఎన్నిసార్లు చెప్పాను నీకు? బయటికి పంపించెయ్యి." సోఫా లోంచి లేచింది మాలతీదేవి.

భైరవశాస్త్రి కాళ్ళమీదపడిపోయాడు. "అమ్మా! డబ్బుగల మారాజులు. మీకు తోచినంత సాయం చేయండి. కనికరించం డమ్మా! ఈ పెళ్ళి చేయలేకపోతే ఆత్మ హత్య చేసుకోవాలి తప్ప గత్యంతరం లేదు. రక్షించండి" అంటూ కళ్ళనీళ్ళు పెట్టు కున్నాడు.

ముట్టుకుంటే భైరవశాస్త్రి దరిద్రం తన కంటుకున్నట్టుగా మాలతీదేవి రెండు పాదాలూ వెనక్కి లాక్కుంది. మొహం చిట చిటలాడిస్తూ బాగ్‌లోంచి అర్ధ రూపాయి కాసు తీసి భైరవశాస్త్రి మీదికి విసిరేసింది.

అంత పెద్ద మేడ గల ఇల్లాలి మనసు ఆ చిన్న కాసులో చూసిన భైరవశాస్త్రి తెల్లబోయాడు.

వెనక్కి తిరిగి మేడ మెట్లు ఎక్క బోతున్న మాలతీ దేవిని, "అమ్మా" అంటూ అతి దీనంగా పిలిచాడు భైరవ శాస్త్రి. ఆ పిలుపుకి ఆ మేడ పునాదుల్లో నిద్రపోతున్న మానవత్వానికి మెలకువ రాలేదు.

"నే చెప్పలేదుటయ్యా! వినిపించుకో లేదు నువ్వు! స్వంతంగా అనుభవిస్తే కాని మీలాంటివారికి అర్థం కాదయ్యా! పదు ...పదు...బైటకి, మళ్ళీ అమ్మగారు కనక వస్తే బైటకి తోయించేస్తారు. పద! పద!" అంటూ సెక్రటరీ భైరవశాస్త్రి వీపుమీద చెయ్యేసి బైటకి తోసుకెళ్ళిపోయాడు.

పోర్టికో ఇవతల ఎండలో నిలబడిన భైరవశాస్త్రికి తీరని ఆశాభంగంగా అనిపించింది. ఆ ఆశాభంగం ఎంత షాకిచ్చిందంటే ఎంత ప్రయత్నం చేసినా ఒక్క అర అంగుళం కూడా కాలు కదపలేకపోయాడు. ఆ ఇంటి వైభవం, పూలతోటా, ఇంపాలా కారు అన్నీ చూసి తను మోసపోయినట్టుగా అనిపించింది.

(44వ పేజీ చూడండి)

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

మువ్వల మురళి



సీరియల్ — ఆర్. సంధ్యాదేవి

8

(గత సంచిక తరువాయి)

ఆ వేళ అంతా ఇంట్లో హడావుడిగా వుంది. కారణం మల్లిఖార్జునరావు ఫ్రెండ్స్ నల్గురు రాత్రి భోజనానికి వస్తున్నారు. గోవిందమ్మ, విశాలి ఎక్కడా తీరికలేకుండా వున్నారు.

పనిమనిషి ఫలావ్‌లోకి మషాలాలు అన్నీ నూరి ఇస్తోంది. సూపర్‌బజార్ నుండి డ్రస్సింగ్ చికెన్ తెచ్చి నౌకర్ గోవిందమ్మ చేతికి ఇచ్చి వెళ్ళిపోయాడు.

హరితకు వంట గదిలోకి వెళ్ళాలంటే అసహ్యం వేస్తోంది. ఆ వాసనలు, ఆ కూరలు పడవు. తనగదిలో కూర్చుంది పుస్తకం చదువుకుంటూ — అంతలో బాబు వంట గదిలోకి వచ్చి అల్లరి చేస్తుంటే, విశాలికి విసుగేసి ఆడపడుచుని పిలిచింది — "హరితా, ఓ హరితా! బాబుని తీసుకువెళ్ళమ్మా" అంటూ.

"అబ్బబ్బ! వీడితో భరాయించలేకుండా వున్నాను, వెధవ అల్లరి వీడూనూ" అంటూ హరిత వచ్చి వాడ్ని బరబరా లాక్కుపోయింది.

బాబుకి అత్తయ్య అంటే భయం. హరిత కొరకొర చూపులు ఆ పసివాడ్ని హడల్ గొట్టేస్తాయి. అందుకే హరిత దగ్గర బుద్ధిమంతుడిలా నోరు మాట్లాడకుండా అల్లరి మాని చెప్పినట్టు వింటాడు.

బాబుకి బంతి ఇచ్చి "కూర్చుని ఆడుకో!" హుంకరించింది

బాబు అల్లరి మానేసి పిల్లిలా ముడ్చుకుపోయి చక్రాల్లాంటి పెద్ద పెద్ద కళ్ళతో అత్తయ్యనే చూస్తూ వుండిపోయాడు "అమ్మా, నాన్నా, నాన్నమ్మ అంతా తనని ముద్దుగా చూస్తే, ఈ అత్తయ్య ఎప్పుడూ గుడ్లురుము చూస్తుంది ఎందుకు?" అన్నట్టుగా వున్నాయి ఆ చూపులకి అర్థం.

ఆ చూపులకి అర్థం గ్రహించేటంత తీరిక లేనట్టు పుస్తకంవైపు దృష్టి సారించింది హరిత.

సాయంత్రం ఆఫీసునుండి కాస్త త్వరగా వచ్చేశాడు మల్లిఖార్జునరావు. వంటలు అవీ పూర్తి అయ్యాక, వాళ్ళు ఇక రావటమే ఆలశ్యం అన్నట్టు చేసినవన్నీ షెల్ఫ్‌లోపెట్టి జాగ్రత్త చేశారు.

విశాలి స్నానంచేసి ఇస్త్రీచీర కట్టుకుని, తల దువ్వుకుని ముస్తాబు అయింది. భోజనాల దగ్గర ఏమైనా అందివ్వాల్సి వుంటుందేమోనని హరితను కూడా మంచిచీర కట్టుకుని ముస్తాబు అవమన్నారు.

హరిత ముఖం మొటమొటలాడిస్తూ రుసరుసలాడింది. 'తనని ఓ చిన్నపిల్లనుచేసి వీళ్ళు చెప్పటమా' అని. అయితే, అన్నగారి ఎదురుగా 'నేను మీ మాట వినను' అని గట్టిగా చెప్పలేకపోయింది.

అందుకే స్నానంచేసి తనూ ముస్తాబు అయింది. గదిలో కూర్చుని తల దువ్వుకుంటోంది.

మల్లిఖార్జునరావు తల్లి దగ్గరకు భార్య దగ్గరకు వచ్చి చెప్పాడు, "ఇప్పుడు వస్తున్నవాళ్ళలో ఒకతన్ని చూపిస్తాను, మీరు చూడండి. హరితకు కూడా చూపించండి. నచ్చితే అతనికి మన హరితను మాట్లాడుదాం."

"ఎవరి అబ్బాయి? ఇంటి పేరు ఏమిటి?" అడిగింది తల్లి.

"ఏమో! ఆ వివరాలు నాకూ సరిగ్గా తెలీదు. నెమ్మదిగా కనుక్కుంటాను" అంటూ అక్కడనుండి వెళ్ళిపోయాడు.

గోవిందమ్మ, విశాలి హరిత ఎక్కడ వుందో అని అటూ ఇటూ తలతిప్పి చూసి, ఆమె దగ్గరలో ఎక్కడా లేదని నిర్ధారణ చేసుకుని అత్తాకోడళ్ళు ఇద్దరూ గుసగుసలాడుకున్నారు — ఆ సంబంధం గురించి.

రాత్రి ఏడు గంటలు దాటిన తరువాత ఒక్కొక్కళ్ళే రావటం మొదలుపెట్టారు. ముగ్గురు వచ్చారు, మరొకతను ఇంకా రాలేదు. అంతా చూస్తున్నారు అతనికోసం.

గోవిందమ్మ, విశాలి కిటికీ కర్టెన్ పక్కకు కొద్దిగా తొలగించి ఎవరెవరు వచ్చారా! అని చూడసాగారు.

హరితకు అలా చూడటం అంటేనే అసహ్యం.

జరిగిన కథ — 2: పి.యు.సి. పాసయిన మల్లిఖార్జునరావు చెల్లెలు హరితకు, తెచ్చిన ఏ సంబంధమూ నచ్చటంలేదు. తన పెద్ద మామయ్య శంకరంగారి కూతురు లీల పెళ్ళికి మద్రాస్ వెళ్తుండగా ఆమెకు ట్రైన్‌లో 'కృష్ణసుమంత్'తో పరిచయ మేర్పడుతుంది. అతని అందాన్ని మనసులో మెచ్చుకొంటుంది. మళ్ళీ అతను లీల పెళ్ళిలో కనబడ్డప్పుడు ఆమె కలవరపడుతుంది. మామయ్య కొడుకయిన కుమార్ భార్య శైలజ కోరగా ఆమెతో బలభద్రరావుగారింటికి వెళ్తుంది హరిత. విజయమ్మ, బలభద్రరావుగార్ల ఏకైక పుత్రుడే ఈ కృష్ణసుమంత్ అని తెలుసుకుంటుంది హరిత. విశాఖపట్నంలో లాయర్‌గా పనిచేస్తున్న కృష్ణసుమంత్‌కి రామనాథం మేష్టారు ద్వారా పరిచయమైన తండ్రిలేని రోజాను, ఆమె తల్లి సీతమ్మను సంరక్షిస్తుంటాడు.

ఎదురుగా వెళ్ళి మాట్లాడాలి, లేదా గప్‌చిప్‌గా వూరుకోవాలి. అలా తొంగిచూసేవాళ్ళు అంటే ఒళ్ళుమంట.

అంతలో వీధిలో కారు ఆగిన శబ్దం అవటంతో, అత్తాకోడళ్ళు ఇద్దరూ కిటికీ దగ్గరకు చేరారు. వాళ్ళ కంటికి లోపలకు వస్తున్న అతను చాలా ఠీవిగా, అందంగా కనిపించాడు. అత్తాకోడళ్ళు ఇద్దరి కళ్ళు తృప్తిగా మెరిసాయి. మల్లిఖార్జునరావు చెప్పిన అతను అతనే అన్నట్టు నిర్ధారణ చేసుకున్నారు. వాళ్ళిద్దరూ కళ్ళతోనే చెప్పుకున్నారు. కనుబొమ్మలెగరేస్తూ 'అబ్బాయి చాలా బాగున్నాడు' అన్నట్టు.

హరిత అతన్ని చూడలేదు. మల్లిఖార్జునరావు లోపలకు వచ్చాడు, భోజనానికి సిద్ధం చెయ్యండని చెప్పడానికి.

"అతన్ని చూశారా!" గొంతుక తగ్గించి మెల్లగా నవ్వుతూ అడిగాడు. "ఎవరూ! ఫుల్ సూట్‌లో వచ్చాడు అతనా!" అడిగింది విశాలి. తలవూపాడు, అవునన్నట్టు.

"చూశాం! చాలా బాగున్నాడు. ఇద్దరకూ ఒక్కని ఈడూ జోడూ."

"హరితచూసిందా?" నవ్వుతూ ప్రశ్నించాడు.

"లేదు, రేపు ఏదో పరీక్ష వుందట నవల చదువుతూ కూర్చుంది" అంది. భార్య మాటలకి గట్టిగా నవ్వేశాడు. వారి సంభాషణ ఆలకించిన గోవిందమ్మ ముసిముసిగా నవ్వుకుంది.

డైనింగ్ హాలులో టేబుల్‌మీద అన్నీ వడ్డించసాగారు. వడ్డించటం పూర్తి అయ్యాక మల్లిఖార్జునరావు ఫ్రెండ్స్‌ని పిల్చుకువచ్చాడు. అంతా డైనింగ్ టేబుల్‌వద్ద కూర్చున్నారు. విశాలి అందరికీ ఏం కావాలో వడ్డిస్తోంది. అంతా భోజనాలు చేస్తున్నారు.


"కొద్దిగా కుర్మా వడ్డించండి" అన్నాడు ఒకతను.

విశాలి అతనికి కుర్మా వడ్డించి ఇంకా తీసుకు రమ్మని చెప్పడానికి ఆడపడుచుని పిలిచింది — "హరితా" అంటూ.

హరితా! అన్న పిలుపు వింటూనే కృష్ణసుమంత్ తలవంచుకుని భోజనం చేస్తున్నవాడల్లా టక్కున ఆగిపోయి తలయెత్తి గుమ్మం వైపు చూశాడు. ఆమె అడుగుల సవ్వడి వింటూ, ఆమెను చూడాలన్న ఆతృతతో.

హరిత డిష్‌తో కుర్మా పట్టుకొచ్చి వదినగారి చేతికి ఇచ్చి వెనుతిరిగి వెళ్ళిపోతూన్నదల్లా, ఆమె దృష్టి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని భోజనం చేస్తున్నవాడల్లా ఆగిపోయి తనవైపే చూస్తున్న కృష్ణసుమంత్‌పై పడింది.

చిరునవ్వు అతని పెదవులపై, నేత్రాలలో



క్షణకాలం లాస్యం చేసి మాయమయింది. అది అక్కడ వున్న అందరి దృష్టిలో పడకుండానే తప్పున చూపులు తిప్పేసుకున్నాడు.

హరిత క్షణంసేపు ఆశ్చర్యంగా తన విశాల నేత్రాలను ఇంకా విశాలం చేసుకుని అటే చూసింది.

"ఈ కృష్ణపరమాత్ముడు ఇక్కడికి ఎప్పుడు వచ్చాడు ? ఎలా వచ్చాడు ? అందుగలడు ఇందు లేడని సందేహంలేదు, ఎక్కడపడితే అక్కడే ప్రత్యక్షం అవుతున్నాడీ మహానుభావుడు."

సంభ్రమాశ్చర్యాలతో కళ్ళు రెపరెపలాడాయి. ఎవరూ ఈ విషయం గమనించకుండానే గిరుక్కున వెనుతిరిగింది. సంతోష, సందేహాలు ముసిరి గొనగా గదిలోకి పారిపోయింది. ఆమె హృదయం అంతా ఏదో అనిర్వచనీయమైన ఆనందంతో నిండిపోయింది. మనసు ఒక్కచోట ఆగక కళ్ళెం లేని గుర్రంలా పరుగులు పెడుతూంది.

ఆ మర్నాడు ఉదయం మల్లిఖార్జునరావు ఆఫీస్‌కి వెళ్ళడానికి టైము అయిందని తయారౌతూ భార్యను "ఏమోయ్ ! నిన్న వచ్చిన అతన్ని మీ మరదలు చూసిందా ? ఏమంది ?" అడిగాడు నవ్వుతూ, అద్దంలో చూసుకుంటూ దువ్వెనతో క్రాఫ్ దువ్వుకుంటూ.

విశాలి భర్త ప్రశ్నలకి తలయెత్తి చూసింది. బీరువాలో బట్టలుతీస్తూ, "మీకు చెల్లెలు అయిన తరువాతే నాకు మరదలు అయింది. ఆ సంగతి గుర్తు వుంచుకోండి" అంటూ నవ్వి, "ఆవిడ ఎందుకు చూడలేదు ! దర్జాగా చూసింది" అంది కనుబొమ్మలు ఎగరేస్తూ.

"దర్జాగా చూడకపోతే నీలా తలుపు సందుల్లోంచి, గోడలమీదనుండి చూడమంటావా!" అన్నాడు.

"ఊఁ! ఈ మాట ఒకటి బాగా నేర్చారు," అంది తెచ్చిపెట్టుకున్న కోపంతో మూతిముడ్చుకుంటూ.

తనని పెళ్ళిచూపులు చూసుకోవడానికి వచ్చినప్పుడు మల్లిఖార్జునరావుని చూడమని చెల్లెళ్ళు కిటికీ దగ్గరకు లాక్కువెళ్ళారు. చూడా లంటే సిగ్గు అనిపించినా, చూడమని మనసు తొందరచెయ్యటంతో కిటికీలోనుండి తొంగి చూసింది. అప్పుడే అతనూ తలతిప్పి కిటికీవైపు చూశాడు. అతను చిరునవ్వు నవ్వటం, తను చటుక్కున పక్కకి తప్పుకోవటం జరిగింది. అప్పటినుండీ మాట్లాడితే భార్యను ఉడికించడానికి ఆ విషయం గుర్తుతెస్తుంటాడు.

"సరే ! తరువాత ఉడుక్కుందువుగాని, నాకు టైము అయింది. నేను వెల్తున్నాను. హరితను మామూలుగా అడిగిచూడు." అన్నాడు, షర్టు టక్ చేసుకుంటూ

"ముందు అతన్ని అడగండి, దగ్గర సంబంధం వుందో ఏమిటో !"

"ఆఁ! కనుక్కుంటాను. హరితను మామూలుగా అడుగు, ఇలాగని కాకుండా."

ఆమె తల వూపింది.

బాబుకి టాటా చెప్పి అతను వెళ్ళిపోయాడు.

భర్త వెళ్ళిన తరువాత గది సర్ది, చేటల్లో బియ్యం పోసుకువచ్చి రాళ్ళు ఏరుతూ కూర్చుంది. హరిత తలచిక్కు తీసుకుంటూ అక్కడ స్టూల్ మీద కూర్చుంది. గోవిందమ్మ పనిమనిషి చెప్తున్న కబుర్లు వింటూ నూతిదగ్గర నిలబడింది. హరిత తలచిక్కు దీసుకుంటూ విసుగ్గా అంది –

"అమ్మకేం పనిలేదు, ఆ పనిమనిషి వెధవ కబుర్లు అన్నీ వింటూ కూర్చుంటుంది. ఆ పనిమనిషి ఎంతసేపూ మా యిజమాని రాత్రి త్రాగివచ్చాడు. నన్ను ఈడ్చి చావదన్నేశాడు. రాత్రి అన్నం వండుకోలేదు అనేగా ! అమ్మ ఏం వింటుంది !"

విశాలి ఫక్కున నవ్వింది. "హరితా ! ఎవరైనా ఏమైనా చెపితే వినకుండా విదిలించి ఎలా కొట్టేయగలం చెప్పు !"

"ఏమో బాబూ ! నాకు అలాటి కబుర్లు వినాలంటే తలనొప్పి."

"నీకు ఇప్పుడు అలాగే అనిపిస్తుంది. సంసారంలో పడితే అందరూ కావల్సి వస్తారు, అన్ని కబుర్లూ వినాలనిపిస్తుంది."

ముళ్ళ మురళి

''ఇదిగో ! అలాగంటే నాకు కోపం వస్తుంది. బెట్ కాస్తావా ? ఎంత?''

''ఏ పందెం వద్దు. నీకో నమస్కారంగాని నిన్న వచ్చిన అతన్ని చూశావా ?''

''ఎవరు ?'' నుదురు చిట్లించి అడిగింది.

''అదే నిన్న రాత్రి భోజనానికి వచ్చాడు, తెల్లగా, పొడుగ్గా వున్నాడు. అతన్ని'' విశాలి అలా అడగటంతోనే ఆమె వదనం ఒక్కసారిగా ఎర్రబడి పోయింది. కనురెప్పలు బరువుగా క్రిందకు వాలిపోయాయి. చేతిలో దువ్వెనని పరీక్షగా చూస్తున్నట్టుగా మాట్లాడకుండా మౌనంగా వుండిపోయింది.

''ఏమిటి హరితా మాట్లాడవూ ? అతన్ని నువ్వు చూడలేదూ ?''

''చూశాను'' అతిమెల్లగా చెప్పింది.

''అతను చాలా అందంగా, దర్జాగా వున్నాడు కదూ ?''

హరిత మాట్లాడలేదు

''ఊఁ! నాకో కూతురు అయినా లేదు, అతనికి ఇచ్చి చెయ్యడానికి'' అంటూ ఆడపడుచువైపు చూసి నవ్వింది.

హరితకు ఒళ్ళుమండింది. చెప్పవలసింది ఏదో సూటిగా చెప్పకుండా, ఇలా డొంకతిరుగుడుగా మాట్లాడటందేనికి !

''ప్చ ! అతనికి భార్య కాగలిగే అదృష్టం ఎవరికి వుందో ! ఏమంటావు ?'' అంటూ మళ్ళీ ఆమెవైపు చూసింది.

హరిత వదినగారు అలా చెప్పటం విని ఉక్రోషంగా చూసింది.

''మీ అన్నయ్యను అతన్ని అడిగిచూడ మన్నాను ''

ఏమని ! అన్నట్టు చటుక్కున కళ్ళు తిప్పి చూసింది ఆమెవైపు.

''ఇంకా అర్థంకాలేదూ ! అయ్యో రామా ! ప్చ!'' అంటూ నిట్టూరుస్తూ అంది.

''అతని కాళ్ళు కడిగి, పిల్లనిచ్చి పెళ్ళి చెయ్యాలని'' అంటూ నవ్వింది.

హరితకు అర్థం అయిపోయింది. ఎర్రబడిన ముఖాన్ని చటుక్కున పక్కకు తిప్పేసుకుంటూ అక్కడనుండి వెళ్ళిపోయింది.

9

రోజా మనసులో అనుక్షణం తల్లి గురించే ఆలోచిస్తూ బెంగ పడసాగింది. ''కృష్ణనుమంత్ సమయానికి దేముడిలా వచ్చి ఆదుకోకపోతే తల్లి పరిస్థితి ఇంకా విషమించేది. తనని ఒక్క పైసా కూడా ఖర్చు చెయ్యనివ్వకుండా అంతా అతనే ఖర్చు పెడుతున్నాడు. తనకి ఉద్యోగంకూడాలేదు, చేతిలో పైసాలేదు. ఎలాగరా భగవంతుడా అనుకుంటున్న సమయంలో అతను తమకి ఎన్నో విధాల, ఎంతో సాయం చేస్తున్నాడు. అతని మేలు ఈ జన్మలో మర్చిపోలేను'' అనుకుంది.

కృష్ణనుమంత్ ప్రతిరోజూ ఏదో టైములో వచ్చి వాళ్ళని చూసి వెళ్తున్నాడు. డాక్టర్ ప్రతి రోజు వచ్చి సీతమ్మని చూసి వెళ్తున్నాడు.

ఆ రోజు సాయంత్రం కృష్ణనుమంత్ ఆవిడ్ని చూడడానికి వచ్చాడు. రోజా అతనికి కుర్చీతెచ్చి వేసింది.

''ఎలావుంది మీ వంట్లో ?'' అడిగాడు ఆవిడ్ని.

'బాగానే వుంది' అన్నట్టు తలవూపింది మెల్లగా. నీరసించి ఎముకల ప్రోగులావున్న ఆవిడ్ని చూస్తూనే అతని గుండె ద్రవించిపోయింది.

''ఈవిడకు ఈ జబ్బు నయం అయ్యేమార్గం లేదా ! ఆవిడకు ఏమైనా అయితే రోజాకి ఇక దిక్కు ఎవరు ! తను అంటూ బ్రతికి వుండగా రోజా దిక్కులేనిది ఎప్పుడూ కాదు.'' మనసులో గట్టిగా నిశ్చయించుకున్నాడు.

''మాష్టర్‌గారు వస్తున్నారా ?'' రోజా ఇస్తున్న కాఫీ కప్పు అందుకుంటూ అడిగాడు

''ఆఁ ! మాష్టర్‌గారు రోజూ వస్తున్నారు.''

''నేను మాష్టర్‌గార్ని కల్సుకుని రెండు రోజులైంది. ఏమనుకోవద్దని చెప్పు. రేపుగాని, ఎల్లుండిగాని వాళ్ళ ఇంటికి వెళ్తాను.''

రోజా మాట్లాడలేదు. మౌనంగా అతని చేతిలో ఖాళీ కప్పు అందుకుని లోపలకు వెళ్ళి అయిదు నిముషాల తరువాత ఇవతలకు వచ్చింది. అతను ఆమెను ఒకసారి పక్కకు పిల్చి కోటు జేబులోనుండి డబ్బు తీసి రోజా చేతిలో పెట్టబోతుంటే ఆమె తీసుకోలేదు.

''వద్దండి ! మీరు మొన్న ఇచ్చిన డబ్బు ఇంకావుంది.''

''పర్వాలేదు తీసుకో రోజా ! నా దగ్గర నీకు మొహమాటమా ?'' ఆమె కళ్ళల్లోకి చూస్తూ ప్రశ్నించాడు.

ఆ మాటతో చటుక్కున కళ్ళు ఎత్తి అతని ముఖంలోకి చూసింది. ఇద్దరి కళ్ళూ ఒక్క క్షణం పాటు కల్సుకున్నాయి. అతని కళ్ళు స్నేహ పూర్వకంగా, ఆదరంగా నవ్వాయి. ఆమె కను రెప్పలు బరువుగా క్రిందకు వాలిపోయాయి.

''ఈయన ఎంత మంచిమనిషి, ఎంత చల్లని మనసు.'' మరొకసారి అనుకోకుండా వుండలేక పోయింది. ఆ మంచితనానికి తట్టుకోలేక కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

''రోజా !'' అతని చెయ్యి ఆమె భుజంపైన పడింది. ఆమె మెల్లగా కళ్ళు ఎత్తి చూసింది.

''రోజా ! నేను వుండగా నీకు ఇక ఏం భయం లేదు. నువ్వు నిశ్చింతగా వుండు.'' తడికళ్ళతో చూసింది అతనివైపు.


''నేను మీకు ఏమవుతాను ! మీరు ఎందుకు మా గురించి ఇంత బాధపడుతున్నారు ! మీరు నిజంగా దేముడే !'' అన్నట్టు వున్నాయి ఆ చూపులు.

''అదే నాకూ తెలీదు. భగవంతుడు మనల్ని ఎందుకు ఇలా దగ్గర చేస్తున్నాడో నాకూ అర్థం కావటంలేదు.''అన్నట్టువున్నాయి అతని చూపులు.


రోజా బరువుగా శ్వాస తీసుకుంది. అతను తన చేతిని ఇంకా ఆమె భుజంపై అలాగే వుంచి ''రోజా ! ఈ డబ్బు వుంచు. నేను నీకు పరాయి వాడ్ని కాదని తర్వాత తెలుస్తుంది'' అన్నాడు మనసులో ఒక నిశ్చయానికి వచ్చినట్టుగా.

ఈసారి 'వద్దు' అనకుండా ఆ డబ్బు తీసుకుంది. అతను వెళ్ళిపోయాడు. రోజా అతను వెళ్ళినవైపే చూస్తూండిపోయింది. అతను చెయ్యి తీసేసినా ఆ చేతి స్పర్శ ఇంకా అలాగే వున్నట్టుగా అనిపించసాగింది. 'నేను నీకు పరాయి వాడ్ని కాదు' అన్న అతని మాటలే పదేపదే చెవుల్లో మార్మ్రోగుతున్నాయి.

''అంటే! అతను ఏమిటి ఆలోచిస్తున్నాడు!'' రోజా అలాగే నిలబడి ఆలోచిస్తున్నదల్లా తల్లి పిలుపు వింటూనే ఉలిక్కిపడినట్టు అయి మెల్లగా తల్లిదగ్గరకు వెళ్ళింది.



తెల్లదనానికి మొదటిది
ప్రకాశానికి మొదటిది



నీలం 501
డిటర్జెంట్ బార్

"హెచ్చు
ఉతికే శక్తి!
హెచ్చు పొదుపు"




"ముద్ద కాదు, ఎక్కువ
రోజులు వస్తుంది.
పుష్కలమైన నురుగు!"

మరొక 501 విజేత

CAST-5-253 TL

టాటావారి తయారీ



ఉస్తాజ్ హంజా

శ్రీ ఉస్తాజ్ హంజా హాజీ అబూ కేరళలోని ట్రిమూర్ జిల్లాలో జన్మించారు. అక్కడే విద్యాభ్యాసం చేశారు. మలేసియాలోని కౌలాలంపూర్‌లో 1974లో మొట్టమొదటి 'కాలరి–పాయత్' శిక్షణా సంస్థని స్థాపించి ఎందరో ఔత్సాహికులకు శిక్షణ యిస్తున్నారు. కాలరిపాయత్ అన్న ఈ ఆత్మరక్షణ విధానం సుమారు 2 వేల ఏళ్ళుగా కేరళ రాష్ట్రంలో వాడుకలో ఉంది. 38 సంవత్సరాల శ్రీ హాజీ అబూ తమ 5వ ఏటనుంచీ కాలరి పాయత్ విద్యలో నిపుణులైనవారివద్ద శిక్షణ పొందారు. ఎన్నో మెళుకువలు నేర్చుకుని ఈ విధానంలో మంచి నైపుణ్యాన్ని సంపాదించారు. ఈ ఆత్మ రక్షణ విధానానికి అంతర్జాతీయ స్థాయి, గుర్తింపు లభించడానికి ప్రపంచంలోని అన్ని ముఖ్యమైన ఆత్మరక్షణ విధానాలలోని కీలకమైన మెళుకువలనెన్నింటినో 'కాలరిపాయత్'కి జోడించి తమ శిక్షణ సంస్థలలో బోధిస్తున్నారు. మలేసియాలో యిది చట్టరీత్యా అంగీకరించబడిన ఆత్మరక్షణ విధానం. ప్రపంచంలోని అన్ని ఆత్మరక్షణ విధానాలకన్నా ఈ 'కాలరి–పాయత్'' మెరుగైనదేకానీ తక్కువది మాత్రం కాదు అని గట్టిగా చెప్తారు మహాగురు హాజీ అబూ. దీనిలో శిక్షణ పొందటానికి వయస్సు అడ్డురాదని మలేసియాలోని తమ శిక్షణ సంస్థలలో ఒకదానిలో 55 ఏళ్ల వ్యక్తికికూడా తర్ఫీదు యిస్తున్నారు ఈయన.

''పిలిచావా అమ్మా''

''కొంచెం మంచినీళ్ళు ఇస్తావని'' అంది ఆవిడ ఆయాసపడుతూ.

రోజా గబగబా గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి తల్లికి ఇచ్చింది. ఖాళీ గ్లాసు కూతురికి ఇస్తూ

మువ్వల మురళి

''ఆ అబ్బాయి వెళ్ళిపోయాడా ?'' అంది

''ఇప్పుడే వెళ్ళారు.''

కూతురివైపు పరీక్షగా చూస్తూ ''ఆ అబ్బాయి మనం అంటే ఎందుకింత ప్రత్యేక అభిమానం చూపిస్తున్నాడో అర్థంకావటంలేదు'' అంది. రోజా మాట్లాడలేదు.

''రోజా! అతనితో నీకు ఇంతకుముందే పరిచయం వుందా ?''

''లేదమ్మా! నాకు మాష్టర్‌గారే పరిచయం చేశారు. అంతవరకూ నాకు అతను ఎవరో తెలీదు ''

ఆవిడ బరువుగా నిట్టూర్చింది.

''అతను ఎవరో ఏమిటో తెలీదు. ఈ విధంగా మనకి ఎందుకింత సాయం చేస్తున్నాడో అర్థం కాదు ''

రోజా తల్లి మాటలు వినిపించుకోనట్టుగా అక్కడనుండి వెళ్ళిపోయి వంట ప్రయత్నంలో పడింది. ఆమెకు ఎప్పుడూ అతని చిరునవ్వు ముఖమే కళ్ళల్లో మెదులుతూంది.

అతను ఎందుకింత దయ చూపిస్తున్నాడు !

మాష్టర్‌గారు చెప్పిన మాటలకి జాలి పడుతున్నాడా !

తన జీవితం అంతా అతను తోడుగా నిలిస్తే!

కాస్త జాలి చూపించినంతలో అత్యాశకి పోతోందా !

నీరసహాసం ఆమె పెదవులమీద క్షణంసేపు నర్తించింది. తండ్రి పోవటంతోనే 'నా' అనేవాళ్ళు లేక అందరిలో వెలివేసినట్టు బ్రతికింది ఇన్నాళ్ళూ! ఇతని పరిచయంతో మనసులో అణగారిన ఆశలు తిరిగి తలఎత్తుకున్నాయి. తనూ అందరిలాగే నలుగురితో కలిసితిరిగే రోజు వస్తుందేమో !

రోజాలో కోరికలు ఉద్భవించి మనసులో ఆశలు కొత్త పుంతలు తొక్కాయి. ఏ పని చేస్తున్నా ఆమె ఆలోచనల్లో అతనే నిండిపోయాడు.

మర్నాడు సాయంత్రం రామనాథం మాష్టర్‌గారు వచ్చి కూర్చున్నారు. ఆవిడని ఆరోగ్యం ఎలావుందో ప్రశ్నిస్తూ, కృష్ణ వస్తున్నాడా ? అని అడిగారు.

ఆవిడ ఆయన ప్రశ్నలకి సమాధానం చెప్పింది. రోజాకూడా అక్కడే కూర్చుంది.

అంతలో వీధిలో కారు ఆగిన శబ్దం అయింది. రోజా అప్రయత్నంగా వీధిలోకి తొంగి చూసింది. లోపలకు వస్తున్న వ్యక్తిని చూస్తూనే ఆమె కళ్ళు సంతోషంతో మిలమిల మెరిశాయి. మనసు ఉత్సాహంతో ఉరకలు వేస్తూ లేడిపిల్లలా చెంగున గంతులు వేసింది. అప్రయత్నంగా లేచి నిలబడి అతనికి కుర్చీ వేసింది. అతన్ని చూస్తూనే పట్టరాని ఆనందం ఒక వెల్లువలా ఆమెను ముంచేస్తోంది.

కృష్ణసుమంత్ చిరునవ్వుతో లోపలకివస్తూ రామనాథంగార్ని చూస్తూనే చేతులు జోడించి నమస్కరించాడు.

ఆయన నవ్వుముఖంతో ''నూరేళ్ళ ఆయుష్షు మాటల్లోనే వచ్చావు, ఇప్పుడే నీ మాట అనుకుంటున్నాం'' అన్నారు.

అతను నవ్వి, అక్కడ ఉన్న కుర్చీలో కూర్చున్నాడు.

''ఏమిటండీ, ఏం చెపుతున్నారు !''

రోజా, ఆమెతల్లీ ఇద్దరూ అతనివైపే రెప్పవాల్చకుండా చూడసాగారు. ''ఏవుంది! నువ్వు ఈ కుటుంబాన్ని ఎంత ఆదుకుంటున్నావో, ఎంత సహాయం చేస్తున్నావో వాళ్ళు చెపుతున్నారు, నేను వింటున్నాను.''

''ఇందులో నేను చేస్తున్న సహాయం ఏముంది'' కాస్త మొహమాటంగా అన్నాడు.

''అదేమిటి బాబూ! అలా అంటావు! నువ్వేగాని ఈ సమయంలో ఆదుకోకపోతే మేము ఏమయ్యేవాళ్ళం !'' అంది ఆవిడ.

అతను మాట్లాడలేదు.

''దిక్కులేని వాళ్ళకి దేవుడే స్వయంగా వచ్చి సాయం చేస్తాడు అని అంటారు. నీ రూపంలో

[38వ పేజీ చూడండి]



కీ॥ శే॥ రాజకుమారి

మూడు దశాబ్దాలపాటు కళామతల్లికి ముద్దుబిడ్డగా నృత్య, సంగీత, సాహిత్య, చిత్రలేఖనాలలో కీర్తి ప్రతిష్ఠలార్జించిన శ్రీమతి కిళాంబి (నంద్యాల) రాజకుమారి ఆకస్మిక మరణం కళాప్రపంచానికి తీరనిలోటు. ఈమె తన మూడో ఏట యిచ్చిన గ్రామఫోను రికార్డులు ఘంటసాల, మోహన్‌సైగల్‌ల ప్రశంస లందుకున్నాయి. 5వ ఏట నుంచీ గజ్జెకట్టి దాదాపు 250 ప్రదర్శనలు యిచ్చింది. డా. సర్వేపల్లి రాధాకృష్ణ, సంజీవయ్య, రాజమన్నార్ లాంటి ప్రముఖుల ప్రశంసలందుకున్నది. భారతదేశంలో 'కూచిపూడి'కి మంచి ప్రాచుర్యం లభించడానికి ఎంతో సేవ చేసింది. చిన్నకోడలు, బ్రతుకు తెరువు, నా ఇల్లు, దేవదాసు, పెద్దమనుష్యులు చిత్రాల్లో బాలతారగా నటించి పేరు తెచ్చుకున్నది. నాట్యంమీద ఈమె పలురచనలు చేశారు. నాటికలకు దర్శకత్వం వహించారు. నృత్యశిక్షణ సంస్థ స్థాపించి వర్తమాన నృత్య కళాకారిణుల కెందరికో శిక్షణ యిచ్చారు.


ఎందుకంత నాకోసం శ్రమ తీసికొని యిప్పుడు ఫిల్టర్ కాఫీ తయారుచేశావు?
అదేంకాదు... ఇది రికొరీ ఇన్‌స్టెంట్
రికరి®
ఇన్‌స్టెంట్
Ricory
STORAGE JAR OFFER
A COFFEE CHICORY BLEND
Ricory
M-STRENGTH
A COFFEE CHICORY BLEND
ఇది ఫిల్టర్
కాఫీ వలెనే యెంతో
రుచిగా ఉంటుంది కాబట్టే
తేడా చెప్పడం చాలాకష్టం.
నెస్ కఫే ఉత్పత్తిదార్లనుండి-ప్రపంచమంతటా కాఫీ శ్రేష్టత తెలిసినవారు
SAA/FSL/R/1135



'పసుపు — పారాణి'లో ఒక దృశ్యం

సినిమా విశేషాలు -జి. వి. జి.

దేవర్ ఫిలిమ్స్ చిత్రాలు

"తమిళనాడులో కారక్కాగుడి అనే గ్రామం ఉంది. తమాషా ఏమిటంటే — తమిళనాడులో ఉన్నా — ఆ గ్రామంలో తెలుగుదనం ఉట్టిపడుతూంటుంది. అక్కడ తెలుగు మాట్లాడేవారు చాలామంది ఉన్నారింకా. తెలుగు సంస్కృతి మిగిలి ఉన్న ఆ గ్రామంలో మా "బంగారు లక్ష్మి" షూటింగ్ జరిపాం," అన్నారు డైరెక్టర్ ఆర్. త్యాగరాజన్. దేవర్ ఫిలిమ్స్‌వారు మే నెలలో ప్రారంభించిన "బంగారు లక్ష్మి"లో క్లబ్బులలో పాటలు పాడుకునే పాప్ సింగర్‌గా చంద్రమోహన్, అతను ప్రేమించిన పల్లెటూరి పిల్లగా జయసుధ నటిస్తున్నారు. పాప్ సింగర్‌కి రోజీ అనే కుక్క, పల్లెటూరి పిల్లకు రాము అనే కుక్కపిల్ల ఉంటాయి. "కొన్ని అపోహల మూలంగా విడిపోయిన ఆ ప్రేమికులను వారి పెంపుడు కుక్కలు కలపడం చాలా గమ్మత్తుగా చిత్రీకరించాం. పతాక సన్నివేశంలో మరికొన్ని జంతువులు కూడా సంభ్రమాశ్చర్యాలు కలిగించే రీతిలో పాల్గొన్నాయి," అని కూడా వివరించారు ఆర్. త్యాగరాజన్. సంగీత, గిరిబాబు, లక్ష్మీకాంత్, ప్రసాద్‌బాబు, నిర్మల, పండరీబాయి తక్కిన నటవర్గం. జంధ్యాల సంభాషణలకర్త. చక్రవర్తి స్వరకల్పనలో ఆత్రేయ గీతాలు రాశారు. రామ్మూర్తి ఛాయ, అంగముత్తు శిల్పం, బాలు కూర్పులతో సి. దండాయుధపాణి నిర్మాత. "ఆగస్టుకు షూటింగ్ పూర్తవుతుంది. అక్టోబర్‌లో విడుదలవుతుంది," అన్నారు నిర్వహణ బాధ్యతలు వహించే చిత్తూరి ఆనందనాయుడు.

దేవర్ ఫిలిమ్స్ మరో చిత్రం "రామ్ లక్ష్మణ్"లో కృష్ణంరాజు, జయసుధ నాయకా నాయికలు. ఒక ఏనుగుకూడా ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఆగస్టు 7న షూటింగ్ ప్రారంభమవుతుంది. ఆర్. త్యాగరాజన్ దర్శకత్వంలో సి. దండాయుధపాణి నిర్మాత.

పీలిమ ప్రొడక్షన్స్

వి. మధుసూదనరావు దర్శకత్వంలో కొ అంజనేయులు, కె. రమేష్‌బాబు నిర్మించే చిత్రంలో శోభన్‌బాబు సరసన జయసుధ, సీమ నాయికలు. ప్రభాకరరెడ్డి, రమాప్రభ ఆదిగా గలవారుంటారు. జూలై 23న పాటల రికార్డింగ్, ఆగస్టు 16న షూటింగ్ మొదలెట్టబడతాయి. ఆత్రేయ సంభాషణలకర్త. చక్రవర్తి, వెంకట్, కుదరవల్లి నాగేశ్వరరావు, డి. వెంకటరత్నం, కోటేశ్వరరావు తక్కిన సాంకేతికవర్గం.

పులిబిడ్డ

వి. మధుసూదనరావు దర్శకత్వంలో తయారయ్యే హేరంబ చిత్రమందిర్‌వారి ద్వితీయ చిత్రానికి "పులిబిడ్డ" అని నామకరణం చేసినట్లు చెప్పారు నిర్మాత నాము శేషగిరిరావు. "పులి కడుపున పులిబిడ్డే పుడుతుందని కదా సామెత? చక్కని సెంటిమెంట్‌తో అల్లబడిన కథ," అని కూడా అన్నారాయన. కృష్ణంరాజు, శ్రీదేవి, సావిత్రి, జానకి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, భీమరాజు, సిలోన్ మనోహర్ పాత్రధారులు. డి. వి. నరసరాజు సంభాషణలు, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, చక్రవర్తి సంగీతం, భాస్కరరాజు శిల్పం, రామచంద్రయ్య కూర్పు ఇతర ఆకర్షణలు. ఆ మధ్య వారణాశిలో ఒక పాట చిత్రీకరించారు. రెండు పాటలు మైసూర్‌లో చిత్రీకరిస్తారు. జూలై 25 నుంచి ఆగస్టు 5 వరకు చివరి షెడ్యూల్ జరుగుతుంది. వేటూరి పాటలు రాశారు.

జి. సి. శేఖర్ దర్శకత్వంలో చిత్రాలు

అమరా సుబ్బారావు నిర్మించే సత్యజ్యోతి పిక్చర్స్ వారి చిత్రానికి భీశెట్టి లక్ష్మణరావు కథ, ఆత్రేయ మాటలు సమకూరుస్తారు. ఇద్దరు హీరోలు, ఇద్దరు హీరోయిన్‌లతో అక్టోబర్‌లో సెట్స్‌కు వెళ్తుంది.

"దొరబాబు, ఆటగాడు" చిత్ర నిర్మాత జి. రాజేంద్రప్రసాద్ అక్టోబర్ చివరి వారంలో షూటింగ్ ప్రారంభించే చిత్రంలో కొందరు కొత్త నటీనటులకు కూడా అవకాశమివ్వబడుతుంది.

కృష్ణ హీరోగా శ్రీ మారుతీ ప్రొడక్షన్స్ నవంబర్‌లో ప్రారంభించే చిత్రంలో నాయిక పాత్రకు కొత్త నటి ఎన్నుకోబడుతుంది. సంగీతం : చక్రవర్తి. ఛాయ : పుష్పాల గోపీకృష్ణ. కూర్పు : కోటగిరి. నిర్మాత : కుమార్.

పై మూడు చిత్రాలకూ జి. సి. శేఖర్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తారు.

'మట్టాలున్నారు జాగ్రత్త'లో కృష్ణ, శ్రీదేవి



పిల్ల జమీందార్‌లో పిల్లల మధ్య మధు

మధు (ఎ. ఎన్. ఆర్.), పద్మిని (దీప) ఒక పార్కులోకి రావడం చూసిన చిట్టి (జయసుధ) వెనుకగా ఒక పొదచాటున నక్కి, వాళ్ళిద్దర్నీ గమనించసాగింది.

''ఇక్కడ చాలా బాగుంది కదూ ? అందుకే తీసుకొచ్చాను. కూర్చో, రాణీ !'' అన్నాడు మధు.


''నా పేరు రాణీ కాదు; పద్మిని. ఫ్రెండ్స్ నన్ను ముద్దుగా 'పప్పీ' అని పిలుస్తారు.''

చిట్టికి ఒళ్ళు మండింది. ''పప్పీయా, పప్పుచారా ? ముద్దుమొహందానా ! ఉండు — పప్పులేపుతాను !'' అని గొణిగింది.

''పప్పీ ! నీతో ఇలా షికారుకు రావడం నాకెంత ఆనందంగా ఉందో తెలుసా ?'' అన్నాడు మధు.

''నాకూ అలాగే ఉంది — ఎప్పుడూ మిమ్మల్ని కలుస్తూ ఉండాలనీ... మీ కళ్ళల్లోని మత్తు, మీ మాటల్లోని మైకం నన్ను ఆకట్టుకున్నాయి. మీ విశాలమైన హృదయంలో నాకు రవ్వంత చోటిస్తారా ?'' అంది పద్మిని.

చిట్టికి అరికాలిమంట నెత్తికెక్కింది. ''ఇస్తాడిస్తాడు. ఆయన హృదయం చాలా విశాలం. పదెకరాలుంది — పడి దొర్లుదువుగాని,'' అని గొణుక్కుంటూ ఓ రాయి విసిరింది.



'యువతరం కదిలింది'

సినిమా

''అమ్మో ! ఎవరో రాయి విసిరారు,'' అంది పద్మిని.

''విసురుతారు విసురుతారు. పోకిరిపిల్లలు... పప్పీ ! నీకు టైమ్ అయింది. నువ్వెళ్ళిరా. నాకు పనుంది. నువ్వెళ్ళు !'' అన్నాడు మధు క్రీగంట చూస్తూ.

''బై—బై'' చెప్పి, పద్మిని వెళ్ళిపోగానే మధు, చిట్టి దగ్గరికి వచ్చి, ''ఏమిటి — విశాలంగా పదెకరాలుంది — దొర్లు ?'' అంటూ ప్రశ్నార్థకంగా చూశాడు.

''లేకపోతే ఏంటమ్మా ? నేను నిన్నదో మాదిరిగా చూసుకుంటున్నాను. నువ్వా టక్కులాడితో కారెక్కి తుర్రుమని వెళ్ళిపోతే, నాకు మండదేంటే ?'' అంది చిట్టి గోముగా.

''ఏంటే ? నన్నేక మాదిరిగా చూసుకుంటున్నావా ? ఏ మాదిరిగా ?''


''తెలీదేంటమ్మా ! నువ్వు కారు మెకానిక్ అని తెలియగానే నాకెంత ముచ్చటేసిందో తెలుసా ? నీ ప్రక్కన కూర్చోవాలని... కారు డ్రైవింగ్ నేర్చుకోవాలని... నాకు చెడ్డ సరదా.''

''సరదాగా ఉందా ? ఐతే, నేర్చుకో !'' అంటూ లేచాడు మధు.


''నేర్చుకో ఏంటి ? నేర్పు,'' అంటూ అతని చెయ్యి పట్టుకొని లాక్కెళ్ళింది చిట్టి.

మహా అవస్థలో పడిపోయాడు మధు.

శ్రీమతి అన్నపూర్ణ నాగేశ్వరరావు సమర్పణలో వెంకట్ అక్కినేని, నాగార్జున అక్కినేని నిర్మించే అన్నపూర్ణ స్టూడియోస్ ''పిల్ల జమీందార్'' చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు.


పరీక్షా ఫలితాలు
ఈ సారి నేను పరీక్ష తప్పకుండా పాసవుతాననుకున్నా నాన్నా కానీ... మనమొకటి తలిస్తే భగవంతుడు మరొకటి తలిచినట్లున్నాడు అందుకే — తప్పుతుంటాను!
వాడు పరీక్ష తప్పినా అందుకలా మండిపడతారూ! పాసయితే ఉద్యోగాలు రావాలా - ఊళ్ళేలాలా!!
పరీక్షపోతే మరి చీర పోయిందని ఏడుస్తున్నావేమిటి నాకర్థం కావట్లేదూ!
నే పరీక్ష పాసయితే కొత్త చీర కొనిపెడతానని నాన్నగారు అన్నారు.... పరీక్ష పోయింది! మరి చీర పోయినట్టే కదమ్మా!
మా తాత ఒకటో భాగంలో పాసయ్యాడట మా నాన్న రెండో భాగంల్లో పాసయ్యాడట నేను మూడో భాగంలో పాసయ్యాను — మన వాడికేది నాలుగో భాగంలో ఇక తప్పకుండా పాసయి పోతాడే!
మీ పక్కింటావిడ ఏమిటి కాసేపు నవ్వుతుంది కాసేపు కళ్ళనీళ్ళు పెట్టుకుంటుంది.... పాపం మైండ్ బాగుందా!!
అదేం లేదు వాళ్ళబ్బాయిల్లో ఒకడు పరీక్ష తప్పాడట ఒకడు పాసయ్యాడట!!
కుమారి రాగతిపండరి







మదనమంజరిలో మనుషుల్ని భక్షించే మంత్రగత్తెలు

భయంతో గజగజలాడిపోతున్న భటుని వంక మహారాణి (ఎస్. వరలక్ష్మి), మంత్రి (కాశీనాథ్ తాతా) చూస్తూండగా విచ్చులు ముగ్గురూ లోనికి ప్రవేశించి, "జయహో మహారాణీ, జయహో! పేరుమోసిన మంత్రగత్తెలం తిమ్మిని బొమ్మిని చేస్తాం. బొమ్మని తిమ్మిని చేస్తాం," అంటూ పరిచయం చేసుకున్నారు.

"మీ గొప్పను మా భటుడు చెప్పగా విన్నాం," అంది రాణి.

"ముందు మా భటులకు అసలు రూపాలివ్వండి," అన్నాడు మంత్రి.

"ఇస్తాం. ఇస్తాం ... గిడిగిడి అంబా! గడిబిడి పంబా! పోపో ఈరూపం. రారా అసలు రూపం!" అంటూ నేలమీద ఉంచబడిన కుందేలు, కోడి, పావురంమీద ఆ మంత్రగత్తెలు చేతులాడించగానే వాటి స్థానంలో భటులు ప్రత్యక్షమయ్యారు.

"శభాష్! మీ మంత్రశక్తి మెచ్చదగ్గది," అంది రాణి.

"మాది మలయాళదేశం ... దేశ దేశాలు తిరుగుతూ, మీ దేశానికి వచ్చాం ... కొంతకాలం పాటు మీ దేశంలో ఉండిపోవాలని నిశ్చయించుకున్నాం. మా మంత్రశక్తితో మనుషుల్ని రకరకాల జంతువులుగా మార్చి తినడం మా ఆచారం. అందుకు మాకు అనుమతివ్వండి," అన్నారు మంత్రగత్తెలు.

"అసంభవం. మీలాంటి క్రూరులకు ఏ పరిస్థితుల్లోనూ అనుమతివ్వము. ఆశ్రయమివ్వము," అంది రాణి.

"ఎవ్వరూ మమ్మల్ని ఆపలేరు. ప్రతిరోజూ ఒక్కర్ని మాత్రమే తింటాం. అదీ రహస్యంగానే తింటాం. ఏమంటావ్?" అన్నారు మంత్రగత్తెలు.

మంత్రి ఆలోచించి, "కాదని — వాళ్ళకు ఆగ్రహం కలిగించడం కన్నా, అందుకు అనుమతివ్వడమే అన్ని విధాలా శ్రేయస్కరం, మహారాణీ!" అని సలహా ఇచ్చాడు.

"అదీ నిజమే ... చూడండమ్మా! మీ ఇష్ట ప్రకారమే కానివ్వండి," అంది రాణి.

"సంతోషం సంతోషం ... ఊరికి ఉత్తరాన అరణ్యంలో, పలుగురాళ్ళ కొండగుహలో విడిదిచేసి ఉంటాం ... మా వలన మీకెప్పుడు ఏ సహాయం కావలసినా కబురు చేయుడు. చేసిపోదుము."

"అలాగే! ఆ అవసరం వచ్చినప్పుడు తప్పకుండా మిమ్మల్ని ఉపయోగించుకుంటాం."

"ఇక మేము పోయివత్తుము ... జయహో! జయహో!" అంటూ మంత్రగత్తెలు బయలుదేరారు.

మహారాణి దీర్ఘాలోచనలో మునిగిపోయింది.

రంగనాథ్, జయమాలిని, విజయలక్ష్మి, రాజేశ్వరి, ముక్కామల, సారథి, కె. వి. చలం పాల్గొన్న విఠల్ ప్రొడక్షన్స్ "మదనమంజరి" చిత్రం ఆగస్టులో విడుదలవుతుందని దర్శక నిర్మాత బి. విఠలాచార్య తెలియజేశారు.

మద్రాసులో నాటక కళాపరిషత్

మద్రాసులోని ఔత్సాహిక కళాకారులకు ప్రోత్సాహం కలిగించే నిమిత్తం 'మహాలక్ష్మి క్లబ్' సాంస్కృతిక విభాగంవారు ఏకాంక, ఏకపాత్రాభినయ పోటీలను ఆగస్టు 10 నుంచి 15 వరకు జరప నున్నట్లు ఇటీవల పాత్రికేయుల సమావేశంలో వివరించారు. ఈ నాటక కళాపరిషత్తుకు ఛైర్మన్ : జి. రామినీడు. అధ్యక్షుడు : సి. ఎస్. రావ్, బి. ఎ. (లిట్). ఉపాధ్యక్షుడు : మన సత్యం. కార్యదర్శులు : ఎం. సత్యనారాయణ, రాజా శివానంద, రావుశ్రీ. కోశాధికారి : సరస్వతీ సత్యనారాయణ. సభ్యులు : డాక్టర్ జయంతి రామారావు, ముఖర్జీ, బి. నారాయణరావు, వంకాయల సత్యనారాయణ, గురప్పచౌదరి, సి. వి. ఎస్. శర్మ, హేమలతా ఆంజనేయులు.



'తాతయ్య ప్రేమ లీలల్లో' కవిత



'రోజులు మారాలి'లో ప్రభ, చంద్రమోహన్


దాసరి నారాయణరావు
కృష్ణంరాజు సమర్పించు
జయకృష్ణా మూవీస్
సీతారాములు
LAKSHMI PUBS.
నిర్మాత: జయకృష్ణ
లక్ష్మీఫిలింస్



సినిమా

శ్రీ పావరివ్ ఫిలిమ్స్

'తపస్య' హిందీ చిత్రం ఆధారంగా తయారయ్యే చిత్రం షూటింగ్ జూలై 7న ప్రారంభమైంది. సుజాత, చంద్రమోహన్, శ్రీధర్, గుమ్మడి, కాంతారావు, అల్లు రామలింగయ్య, జగ్గయ్య, మిక్కిలినేని, పండరీబాయి, జయవిజయ, రాగిణి నటిస్తున్నారు. మొదటి షెడ్యూల్ జూలై 20 వరకు ఉంటుంది. "ఆగస్టు 15 నుంచి 25 వరకు జరిగే రెండవ షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు డైరెక్టర్ ఎ. కోదండరామిరెడ్డి. జంధ్యాల, చక్రవర్తి, ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, గోపాలరెడ్డి, కొండపనేని రామలింగేశ్వరరావు, నాయని మహేశ్వరరావు, సి. రాధాకృష్ణారెడ్డి, భావనారాయణ, పద్మనాభం తెరవెనుక కృషి చేస్తున్నారు. "దసరా విడుదల," అన్నారు కంచర్ల పూర్ణచంద్రరావు నిర్మించే ఈ చిత్రాన్ని సమర్పించే ఎ. ఆర్. ఎస్. శర్మ.

సీతాదేవి

భూమి చిత్ర పతాకంలో టి. రామన్ నిర్మించే "సీతాదేవి" చిత్రం పాటల రికార్డింగ్ జూలైలో, షూటింగ్ ఆగస్టులో మొదలెట్టనున్నట్లు తెలియజేశారు డైరెక్టర్ ఈరంకి శర్మ. ఈయన స్క్రీన్‌ప్లేకు ఎన్. ఆర్. నంది మాటలు రాస్తున్నారు. ఎం. ఎస్. విశ్వనాథం సంగీత దర్శకుడు. రఘునాథరెడ్డి ఛాయాగ్రాహకుడు. సుజాత, చిరంజీవి, పి. ఎల్. నారాయణ, హరిబాబు, సత్యేంద్రకుమార్, వంకాయల, రాళ్ళపల్లి, జావకి-పల్లవి పాల్గొంటారు.

బాబు ఆర్ట్సులో శోభన్, శ్రీదేవి

"జూలై నుంచి సెప్టెంబర్ వరకు ప్రతి నెలా 10-20 తేదీల మధ్య షూటింగ్ ఉంటుంది," అన్నారు జి. బాబు నిర్మించే చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే తాతినేని రామారావు. గొల్లపూడి రచయిత. చక్రవర్తి సంగీత దర్శకుడు. శోభన్‌బాబు, శ్రీదేవి నాయకా నాయికలు.

చుట్టాలున్నారు జాగ్రత్తలో
ధనం ఒకరిది – దానం మరొకరిది

వనజ (శ్రీదేవి) నలుగురు స్నేహితురాండ్రతో సినిమాకు వచ్చింది. థియేటర్ దగ్గర పెద్ద 'క్యూ' ఉంది. టిక్కెట్లు ఎలా కొనడమని వనజ విసుక్కుంటూంటే ఒక వాలంటీర్ వచ్చి, "అమ్మా, వరద బాధితుల సహాయనిధికి విరాళం ఇవ్వండమ్మా!" అంటూ ఉండీ చూపించేసరికి వనజకు చిర్రెత్తుకొచ్చింది. "వరదా లేదు, బురదా లేదు పోవయ్యా – టిక్కెట్లు దొరక్క మేం ఏడుస్తుంటే!" అని కస్సుమనడం క్యూలో ముందున్న రమేష్ (కృష్ణ) విన్నాడు. అతన్ని చూసిన ఓ అమ్మాయి "అదుగోనే వంద రూపాయల మెకానిక్. దర్జాగా డ్రెస్ వేసుకొచ్చాడే!" అంది.

"నెల్కి వంద రూపాయలు వసూలుచేసే వాడికి ఒక డ్రెస్ ఏం ఖర్మ! ఉండవే వస్తాను," అంటూ వనజ, రమేష్ దగ్గరికి వెళ్లి, "గుడ్ మార్నింగ్, సార్! మాకు నాలుగు టిక్కెట్లు కొనిపెడతారూ? ఇవిగోనండి ఇరవై రూపాయలు. నాలుగు బాల్కనీ టిక్కెట్స్," అంది.


"ఒక్కొక్కటి ఇరవై రూపాయలవుతుందండి," అన్నాడు రమేష్.

"వాట్! ఐదు రూపాయల టిక్కెట్ ఇరవై రూపాయలా?"

"ఒత్తిడ్నిబట్టండి. మీకిష్టమైతేనే తీసుకోండి. కొంచెం ఆగితే ఇంకా పెరగొచ్చు."

"ఏమిటే ఇంత అన్యాయం! ఈ జిడ్డు మనకెక్కడ తగిలాడే!" అని నొసలు చిట్లించింది ఓ అమ్మాయి.

"ఏమండీ! టిక్కెట్స్ కొనిపెట్టమని పక్కకు పిలిచి, జిడ్డూ గిడ్డూ అని బిరుదు లిస్తారా! ఇదా మీ మర్యాద?" అంటూ రమేష్ కోపం నటించాడు.




'జగమొండి'లో శోభన్‌బాబు, రతి

"అయ్యో, మర్యాదగారూ! నాలుగు టిక్కెట్స్ తీసుకురండి. ఇవిగో ఎనభై రూపాయలు," అంటూ గత్యంతరంలేక అంత డబ్బూ ఇచ్చింది వనజ.

"అలా అన్నారు. బాగుంది," అంటూ రమేష్ కాస్సేపటికి టిక్కెట్లు కొని తెచ్చి, "ఇవిగోనండి టిక్కెట్లు. మీకోసం ఎంతో కష్టపడి తెచ్చాను," అన్నాడు ఆయాసపడుతూన్నట్లు. వెంటనే పక్కనున్న వాలంటీర్‌ను పిలిచి, "ఇదిగో అరవై రూపాయలు. వాళ్ళ విరాళం," అన్నాడు డబ్బు ఇస్తూ.

వనజతోపాటు ఆమె స్నేహితురాండ్రు అమాంతంగా తెల్లబోయారు.

"జూలై 31న గాని, ఆగస్టు 1న గాని విడుదలవుతుంది," అన్నారు అమృతా ఫిలిమ్స్ "చుట్టాలున్నారు జాగ్రత్త" చిత్రాన్ని సమర్పించే నటుడు, కథకుడు ఎం. బాలయ్య. ద్విపాత్రాభినయం నిర్వహించే కృష్ణ సరసన శ్రీదేవి, కవిత. ఇంకా – నూతన్‌ప్రసాద్, అవు గోపాలరావు, సత్యేంద్రకుమార్, వంకాయల, మిక్కిలినేని, మమత, నిర్మల, సూర్యకాంతం, జయవిజయ పాల్గొన్నారు. డి. వి. నరసరాజు, ఎం. విశ్వనాథం, ఎస్. ఎస్. లాల్, వీరప్ప, రవికుమార్ ప్రభృత సాంకేతికవర్గం. బి. వి. ప్రసాద్ దర్శకత్వంలో అలపర్తి సూర్యనారాయణ, మన్నవ వెంకట్రావు నిర్మాతలు.





'డాక్టర్ మాలతి'లో సువర్ణ, నారాయణరావు

ఇరుగు - పొరుగు

★ బొంబాయిలో "ది బర్నింగ్ ట్రెయిన్" విడుదలైన రెండు థియేటర్లు రెండు స్టేషన్‌లకు ఎదురుగా ఉన్నాయి. సెంట్రల్ స్టేషన్ ఎదురుగా 'మరాఠా మందిర్', చర్చ్ గేట్ స్టేషన్ ఎదురుగా 'ఈరోస్' థియేటర్ ఉన్నాయి. సెంట్రల్ స్టేషన్‌లో ఆ చిత్రం షూటింగ్ ప్రారంభించబడింది. కాని, చిత్రంలో చివరన ఆ సెంట్రల్ స్టేషన్ చూపించబడు తుంది. బొంబాయిలో 'ది బర్నింగ్ ట్రెయిన్' చిత్రానికి 3 రూ. 50 పైసల టిక్కెట్టు బ్లాక్‌లో 50 రూపాయలకు అమ్మబడింది. కొన్నేళ్ళ క్రితం రాజ్ కపూర్ చిత్రం "సంగం" టిక్కెట్టు వందరూపాయలకు విక్రయించబడి రికార్డు స్థాపించింది.

★ తాను డాక్టర్ అవ్వాలనుకొని స్టార్ నయ్యానని కొందరు తారలు పత్రికలకు ఇచ్చే ఇంటర్‌వ్యూలలో అనడం కద్దు. ఐతే, డాక్టరవ్వాలనుకొని అయి, ఆ తర్వాత నటి అయిన తాళ్ళూరి కృష్ణకుమారి వివాహితురాలైనా – మెడలో తాలిబొట్టు కనిపించదు– స్టెతస్కోప్ తప్ప. అసలు నగలంటే ఇష్టం లేదామెకు. "నేను పాతకాలపు దాన్ని కాను. పురాతన సాంప్రదాయాలు నాకు నచ్చవు. తాలి ఉండితీరాలంటే నే నొప్పుకోను. అది లేకపోయినా చక్కని గృహిణిగా హాయిగా – అన్యోన్యంగా దాంపత్యజీవితం సాగిస్తున్నామే!" అంటుందట. ఈమె భర్త పేరు శ్రీరామగోపాల్. చి॥ కావ్య అనే రెండేళ్ళ కూతురుంది. "ఓ ఇంటి బాగోతం" తర్వాత తాళ్ళూరి కృష్ణకుమారి నటించిన "గ్రామత్తు అధ్యాయం" అనే తమిళ చిత్రం త్వరలో విడుదలవబోతోంది.

★ "నా అభిమాని ఒకతన్ని ఎప్పుడైనా కలుసుకోవాలని ఉంది," అంది సుజాత. "అతని పేరు శంకర్. తూత్తుకుడి నివాసి. నా సినిమాలు చూసిన వెంటనే నిర్మొహమాటంగా తన అభిప్రాయాలు తెలియ జేస్తూంటాడు. అతని విమర్శలు కరెక్ట్‌గా ఉంటాయి. అంతకన్నా కరెక్ట్‌గా ఉంటుంది అతను చెప్పే జోస్యం. మా అబ్బాయి పుట్టిన కొన్నిరోజులకు అతను ఓ ఉత్తరం రాస్తూ, ఫలానా తేదీ రాత్రి 11 గం. 51 ని.లకు మా నాన్నగారు మరణిస్తారని తెలియజేశాడు. నేను పట్టించుకోలేదు. కాని, అతను చెప్పిన టైమ్‌కు సరిగ్గా మా నాన్నగారు పోయారు. అప్పుడతని ఉత్తరాన్ని వెతికితీసి మళ్ళీ చదివాను. విస్తుపోయాను. అతన్ని ఎప్పుడైనా కలుసుకోవాలని ఉంది," అంది సుజాత.

పరిమళ ఆర్ట్ క్రియేషన్స్

"ఆగస్ట్‌లో సాంగ్స్ రికార్డ్ చేస్తాం. సెప్టెంబర్, అక్టోబర్‌లో రెండు షెడ్యూల్స్‌తో షూటింగ్ ఫినిష్ అవుతుంది," అన్నారు పై సంస్థ నిర్మించే చిత్రానికి దర్శకత్వం నెఱపే కట్టా సుబ్బారావు. శారద, మురళీమోహన్, నూతన్ ప్రసాద్, రాళ్ళపల్లి ఆదిగా గలవారుంటారు. కాశీ విశ్వనాథ్ కథ, మాటలు రాశారు. మోహనకృష్ణ ఛాయాగ్రాహకుడు. జి. వెంకట్రామన్ సంకలనకర్త. నందకుమార్, స్వామి, బాలనాగయ్య శంకరయ్య నిర్మాతలు. నిర్వహణ : అమర్‌నాథ్.



'మనవూరి రాముడు'లో కవిత



'కిలాడి కృష్ణుడు'లో విష

ఆ దేముడే వచ్చాడా ! అనుకుంటున్నాను'' అంది ఆవిడ ఆయాసపడ్తూ.

''ఇప్పుడా మాటలన్నీ ఎందుకు! మీరు కాస్సేపలా పడుకోండి''

సీతమ్మ తల ఊపింది, 'అలాగే' అన్నట్టు. రోజా లోపలకు వెళ్ళి టీ పట్టుకువచ్చి అతనికి ఇచ్చింది. మాష్టర్‌గారు టీ త్రాగరని 'లెమన్ వాటర్' కలిపి తీసుకువచ్చింది. కృష్ణనుమంత్ ఒక పదినిముషాల తరువాత చేతివాచీ చూసుకుంటూ ''నాకు టైము అయింది, నేను వస్తాను'' అంటూ చెప్పి, రోజావైపు తిరిగి ''రోజా! నాతో వస్తావా? నీకు మందులు కొని ఇచ్చి బస్ ఎక్కించేస్తాను'' అన్నాడు.

ఆమె తల్లివైపు చూసింది 'వెళ్ళమంటావా?' అన్నట్టు.

'వెళ్ళిరామ్మా! తప్పు ఏముంది!' అన్నట్టున్నాయి ఆవిడ చూపులు.

అతనివైపు తిరిగి ఇప్పుడే వస్తానని చెప్పి లోపలకు వెళ్ళి చీరమార్చుకు వచ్చింది. ఆ చీర రంగు వెలిసిపోయి వుంది. కాకపోతే ఉతికి ఆరవేసి, ఇస్త్రీచేసిన చీర. తన చీరవైపు ఒకసారి చూసుకుంది. అతని పక్కన తను సాదా చీరతో వెలవెల బోతోంది. తల భూమిలోకి కృంగిపోయినట్టు అయింది, రోజాకు.

కృష్ణనుమంత్ ఇవేమీ గ్రహించలేదు. కారు వైపు దారితీశాడు. వెనక రోజా చీర చెంగులు భుజాల చుట్టూ కప్పుకుని వెళ్ళి అతని పక్కన కారు ఫ్రంట్ సీట్లో కూర్చుంది.

ఇద్దరూ వెళ్తుంటే మాష్టర్‌గారు అలాగే చూస్తూ అన్నారు — ''వాళ్ళు అలా వెళ్ళటం చూస్తుంటే నాకు ఎంతో ముచ్చటగా వుంది.'' అలా అంటూనే ఎందుకలా అన్నానా! ఆవిడ ఏమనుకుంటుందో! అన్నట్టు నాలిక్కర్చుకున్నారు.

అయినా సీతమ్మ చెవిలో ఆ మాటలు సునాయాసంగా చొరబడ్డాయి. ఆ మాటలు వింటూనే తృళ్ళిపడినట్టు అయింది.

''ఏమిటి మాష్టర్‌గారు! ఏమిటి మీరు అంటున్నారు!'' అయోమయంగా చూస్తూ ప్రశ్నించింది.

''ఆఁ ఏం లేదమ్మా! ఊరికే అలా అన్నాను. ఏదో పెద్దకాలం, మాట వద్దనుకున్నా జారి పోతూంది'' అన్నారు తేలిగ్గా నవ్వేస్తూ తన తప్పు తాను దిద్దుకుంటూ.

ఆవిడ తేలిగ్గా ఊపిరి తీసుకుంది. ఏమిటో మనసులో తనకీ అలాగే అనిపిస్తూంది, వాళ్ళిద్దర్నీ చూస్తుంటే. రకరకాల ఆలోచనలు మనసుని చుట్టేసి, పాత జ్ఞాపకాలని తిరగదోడి మనసుని అటు మళ్ళిస్తాయి. సీతమ్మ కళ్ళల్లో నీరు గిర్రున తిరిగింది. బాధతో గుండెలు బరువెక్కాయి. తను ఎన్నాళ్ళు ఈ భూమ్మీద ఉంటుందో తనకే తెలీదు. తను బ్రతికి ఉండగా రోజా తలపై అక్షింతలు పడిపోతే తనకి ఇక ఏ బెంగా ఉండదు. హాయిగా, తృప్తిగా ప్రాణం వదిలేయవచ్చు.

అలా అంటున్న ఆవిడకి కృష్ణనుమంత్ కళ్ళల్లో మెదిలాడు. ఆవిడ గాఢంగా నిట్టూర్చింది.

మువ్వల మురళి

[24వ పేజీ తరువాయి]

ఎవరికి ఎవరు వ్రాసిపెట్టివున్నారో! ఏమైనా తన మనసులో మాట అతనికి తెలియచెయ్యాలని గట్టిగా మనసులోనే నిశ్చయించుకుంది.

10

కృష్ణనుమంత్ మెడికల్ షాపుదగ్గర కారు ఆపి మెడిసిన్స్ కొని, కారులో కూర్చుని కారు స్టార్ట్ చేశాడు. తలతిప్పి ఆమెవైపు చూస్తూ అన్నాడు ''హోటల్‌కివెళ్ళి కాఫీ త్రాగుదామా ?''

'మీ ఇష్టం' అన్నట్టు తలతిప్పింది. కారు తిన్నగా అప్సరాహోటల్ ముందు ఆగింది. ఇద్దరూ ఎ. సి. సెక్షన్స్‌లోకి వెళ్ళి కూర్చున్నారు. ఆ సెక్షన్‌లో ఎవరెవరో వస్తున్నారు ... వెళ్తున్నారు. రోజా కళ్ళు తిప్పి ఆశ్చర్యంగా చూసింది. అటువంటి చోట్లకి ఎప్పుడూ తను రాలేదు.

అంతా డబ్బు. డబ్బుతోనే ఉంది, ఖరీదయిన జీవితం అనుభవించాలంటే. తను కట్టుకున్న చీర తను అక్కడ వెలివేసినట్టు కనిపించి, తన పేదరికాన్ని లాలోపల తనే అసహ్యించుకుంది.

కాఫీ, టిఫిన్లు కోసం ఆర్డర్ చేశాడు. తెల్లని బట్టల్లో నీట్‌గా ఉన్న సర్వర్లు ఎవరికి ఏం కావాలో తెచ్చి ఇస్తున్నారు. ఇద్దరూ టిఫిన్లు తినసాగారు.

''రోజా !'' మృదువుగా పిలిచాడు.

తలఎత్తి అతని ముఖంలోకి చూసింది, 'ఏమిటి' అన్నట్టు.

''నేను ఒకటి అడుగుతాను, నువ్వు మాటిగా సమాధానం చెప్పాలి.''

అతని మాటలతో ఆమె కనురెప్పలు క్రిందకు వాలిపోయాయి.

''రోజా! నీకు చదువుకోవాలని ఉందా? పెళ్ళి చేసుకోవాలని ఉందా ?''



జూలై 12న హైదాబాద్ ప్రెస్‌క్లబ్ భవనంలో నృత్యంచేసి ప్రశంసలందుకున్న కుమారి విజయలక్ష్మి

ఆమె మాట్లాడలేదు. నేలచూపులు చూస్తూ కూర్చుంది.

''నీ మనసులో ఏవుందో తెలుసుకోవాలనే ఇలా నాకూడా తీసుకువచ్చాను. నా దగ్గర నీకు ఎలాటి సందేహాలు, సంకోచాలు వద్దు. నిర్మొహమాటంగా, నిర్భయంగా నీ మనసులో మాట చెప్పు!''

ఈసారి ఆమె ధైర్యంగా కళ్ళెత్తి అతని ముఖంలోకి చూసింది. అతని కళ్ళు సౌహార్దంతో చిరునవ్వు నవ్వాయి.

''నా గురించి నేను ఎప్పుడూ ఆలోచించుకో లేదు. చదువైనా, పెళ్ళి అయినా అది నా జీవితానికి అత్యాశే అవుతుంది. డబ్బులేని నాలాటి పేదపిల్లకు కోరికలు గగన కుసుమాలై చేతికి అందకుండా ఊరిస్తాయి అందుకే నేను వాటి గురించి ఆలోచించను. ఈ చదివి[illegible]దువు చాలు'' అంది. నిరాశ నిస్పృహలతోకూడిన నీరసహాసం ఒకటి ఆమె పెదవులమీద త్రుటికాలం మెరిసి మాయమైంది.

కృష్ణనుమంత్ ముఖంలో క్షణంసేపు బాధ కొట్టవచ్చినట్టు కనిపించింది. మనసు విలవిల్లాడింది.

''రోజా!'' ఎడంచేత్తో ఆమె చేతిని మృదువుగా నొక్కాడు.

''నీ జీవితం ఇంతకుముందు ఎలా గడిచినా ఇకముందు మాత్రం ఎంతో హాయిగా, నిశ్చింతగా రోజులు గడుస్తాయి. నీకు ఇక చీకూచింతా ఏం వద్దు. నీకు నేను ఆప్తుడుగా, అత్యంత ఆత్మీయునిగా ప్రేమాభిమానాలు నీకు అందిస్తాను. సుందరమైన ఈ జీవితాన్ని సంతృప్తిగా, సంతోషంగా, హాయిగా అనుభవించేటట్టు చేస్తాను. అనుక్షణం నా ఆలోచనలు, నా మనసు నీ చుట్టూ పరిభ్రమిస్తూ వుంటాయి!''

రోజా కళ్ళెత్తి అతనివైపు చూసింది.

'నిజం! నా మాటలు నమ్ము' అన్నట్టు ఉన్నాయి అతని చూపులు.

''పెళ్ళి చేసుకునే ఉద్దేశం ఉందా!''

''నే పెళ్ళి చేసుకుంటే అమ్మ!'' సందేహం వెళ్ళబుచ్చింది.

ఆ మాటలకు అర్థం గ్రహించుకున్న అతను అన్నాడు—''అమ్మ నీ కళ్ళ ఎదురుగానే ఉంటుంది.''

రోజా ఆలోచిస్తున్నట్టుగా క్షణం మౌనంగా ఉండిపోయింది.

''నువ్వీ ప్రశ్నకు సమాధానం ఆలోచించుకుని చెప్పు! తొందరలేదు.''

ఆమె తల ఊపి 'అలాగే' అన్నట్టు చెప్పింది.

ఇద్దరూ టిఫిన్ తినటం ముగించి కాఫీ తీసుకుని హోటల్ బయటకు వచ్చారు. కారులో బస్‌స్టాప్‌కి తీసుకువచ్చి ఆమెను బస్సు ఎక్కించి, తను అర్జంటు పనిమీద వెళ్ళిపోయాడు.

* * *

ఆ రోజు ఉదయం ఏడు గంటలకు కృష్ణనుమంత్ స్నానంచేసి, కాఫీ టిఫిన్ తీసుకుంటున్నాడు. అతనికోసం హాలులో చాలామంది క్లయింట్స్ వెయిట్ చేస్తున్నారు. అతనికోసం

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

సి. వి. ఆర్. — బొబ్బిలి.

తన మంచికని చెప్పిన మగవాడి మాట ఆడది ఎందుకు వినదు. మాట వినక తను బాధ పడుతుంది. మగవాడిని బాధ పెడుతుంది. ఉదా : లక్ష్మణరేఖ దాటిన సీత.

★ లక్ష్మణరేఖ లేకపోతే కనీసం కరాటే చేసేనా రక్షించుకునేది తనని తాను — సీత ! తన రక్షణకోసం తనని కూడా కాస్త బుర్ర వుపయోగించనిస్తే — కాస్త బాగుంటుంది.

పి. ఎస్. ఆర్. — తిన్‌సుకియా.

ప్రేమ పాఠాలు నేర్పుతారా ?

★ ఒజ్జ లెందున నేర్పరెందున !

మసిబొగ్గు, మాణిక్యానికి తేడా తెలుసుకోలేని వారిని ఏమనాలి గురువమ్మా ?

★ మహామహులకే — సానపట్టేదాకా మసిబొగ్గుకీ, మాణిక్యానికీ తేడా తెలియదు. ఇక మామూలు వాళ్ల గుర్తుపట్టలేదని దేనికి బెంగ ?

ఆర్. ఆర్. కె. ఖమ్మం.

ప్రపంచంలో అతి విలువైనది ?

★ స్నేహం !

జీవితంలో మరుపురానిది ఏది ?

★ స్వీయ కష్టం !

వై. బి. బి. టి. — తక్కెళ్లపాం.

మీరు 'దేవుడు లేనిచోటు' అనే నవల రాస్తున్నారట కదా ? సినీ రంగంలో మళ్లీ శ్రీ శోభన్‌గారికీయవలయును.

★ మాడు సోదరా! కథలు నిర్మాతలు తీసుకుంటారు. పాత్రలు నటులు పోషిస్తారు. 'దేవుడులేని చోటు' నవలలో ఒక'విప్లవ'యువకుడు హీరో. ఒరిస్సా ప్రాంతం లొకేషన్. చూద్దాం ! ఎవరికి నప్పుతుందో,

సి.హెచ్. వి. ఆర్. — ఒంగోలు

మీ వాలకం చూస్తూంటే ఓటమిని సహించలేని అసహన శీలిగా కన్పిస్తారే ?

★ పొరపాటు చేస్తే క్షమించమని అడగడానికీ నేనే మొదట వుంటాను. తప్పు చేయకపోతే ఫైట్ చేయడానికీ నేనే మొదట వుంటాను. దీట్లో అసహన శీలత ఏముంది ?

ఎస్. కె. కె. — ఆదిలాబాదు.

మీకు మళ్లీ మేము జవాబు ఇవ్వడానికి అర్హతలు కావాలా ? ఆకారం కావాలా? అద్యాన్సులు కావాలా ?

★ కాస్త బుర్రలో మసాలా వుండాలి !

డి. ఎస్. ఆర్. — నరసారావుపేట.

అమ్మాయిని అబ్బాయి గొడవ చేస్తే అమ్మాయి తరఫువారు చీపు సాపు చేస్తారు. అమ్మాయి అబ్బాయిని గొడవ చేస్తే — ఇలా జరగదు !

★ అబ్బాయిలకి పోయేదేం లేదు కనుక ! అప్పుడూ అమ్మాయిల పేర్లే గోడల కెక్కిస్తారు కనుక !

కె.ఆర్.బి; కె.ఎస్.బి; కె.జె.బి. — కాజూరు.

మీరు సెన్సారు బోర్డులో మెంబరయినప్పటి నుంచీ మీకు వేసే ప్రశ్నలన్నీ సినిమా గురించే వుంటున్నాయి. కారణం ఏమిటి అక్కయ్యా ?

★ ఏముంటుంది దీదీస్. ముచ్చటగా సెన్సారు గురించి సంసార పక్షమైన కబుర్లు చెప్తానని !

మీతో కలం స్నేహం చేయాలనివుంది ?

★ సారీ, నేను అశ్రద్ధమనిషిని - ఉత్తరాలు రాయను.

హిందూ స్త్రీకి అత్యంత పవిత్రం అయిన తాళి యీ మధ్య సినిమాలలో పుటుక్కు పుటుక్కున తెంపిపారేస్తున్నారు. కారణం ఏమిటో ?

★ సంఘంలో 'రెండో' కేసులెక్కువైపోయి దాని విలువనిలా దిగజార్చారు మరి ! మాంగల్యం స్త్రీ కొక్కతికే పవిత్రమయినది కాదు—మొగుడూ పెళ్లాలిద్దరికీ — వివాహబంధపు చిహ్నం పవిత్రంగా తోచాలి మరి !

ఎస్. ఆర్. పి. — కాకినాడ.

మా తండ్రి మా అమ్మను వదిలేసి యింకో పెళ్లి చేసుకున్నారు. నేను నాన్న దగ్గిర వుంటున్నాను. నాకు అమ్మని చూడాలని వుంటుంది. కాని నాన్నకి కోపం వస్తుందని భయం. నేను మెడిసిన్ చదువుతున్నాను. రహస్యంగా వెడితే! తెలుస్తే! దిక్కు తోచటంలేదు ?

★ మీరేం చిన్న కుర్రాళ్లు కాదు—యిలాంటి పనులు రహస్యంగా చేయక్కరలేదు — 'ఓ సారి అమ్మని చూసివస్తా'నని మాటిగా అడగండి. ఏ గ్రౌండుమీద వెళ్లడానికి వీల్లేదనకలరు ? విడిపోయింది వాళ్లుగాని మీరేం చేశారు మధ్య ? ఈ గొడవల్లో — చేతికంది రాబోతున్న చదువు పాడుచేసుకోకండి.

సావిత్రి — రాజమండ్రి.

మీరు యింటి పేరు 'కె' పెట్టుకోవడంలో విప్లవం ఏముంది ?

★ నేమందన్నానా !! నేను రచయిత్రిగా కె. రామలక్ష్మినే కద ? విప్లవం అంటేనే నాకు భయం !

కుమార్ — ఖుర్దారోడ్డు.

'రాయలసీమ' లాగే సాగరసీమగా వ్యవహరిస్తే బాగుంటుందని — సర్కారు కోస్తా ఆంధ్రను. నీవేమంటావు ?

★ నీ యిష్టం వచ్చినట్టు పిలుచుకో. కాని ఒక్క పనిచెయ్యి — అసలే సీరియస్ సమస్యలతో బాధపడుతున్నారు మన నాయకులు. కాస్త యీ గొడవ వారి చెవిన వేస్తివా అసలు సమస్యలు వదిలేసి దీనికో ఉద్యమం లేవతీస్తారు !

సి.హెచ్. ఎస్. — నిడదవోలు.

పూర్వం అక్కాచెల్లెళ్లకి పోలికలుండేవి. కాని యిప్పుడో — యిద్దరూ ఒకేలాగా వుంటున్నారు. కారణం ఏమిటి ?

★ హీరోయిన్ ప్రాబ్లెమ్ అంటారు దీన్ని. ఒకే దెబ్బకి రెండు పిట్టలన్నట్టు — కాల్‌షీట్ల బాధలేకుండా కాలం గడిపేయడానికిదో చిట్కా.

ఎమ్. కె. — హైదరాబాదు.

నేటి విద్యావిధానం — మరీ కప్పల తక్కెడగా తయారవడానికి కారణం ?

★ ఏముందీ — ఈ సంఘపు పునాదులు — మన యువతరపు చదువు సంధ్యలపై ఆధారపడి వుంటుందన్న సత్యం మరిచిపోవడమే.

ఉదయం, సాయంత్రం ఎవరో అలా వస్తూనే ఉంటారు — అతనికి క్షణం తీరిక ఉండదు.

కృష్ణసుమంత్ కేసు తీసుకున్నాడు అంటే అంతే ! వాళ్ళు గెలిచేసినట్టే లెక్క ! అందుకే చాలామంది డబ్బు ఉన్నవాళ్ళు అంతా అతని దగ్గరకే వస్తుంటారు. ఆ వైజాగ్‌లో ఎవరినోట విన్నా లాయర్ కృష్ణసుమంత్ పేరే ! డబ్బు ఉన్నవాళ్ళకే కాకుండా పేదవాళ్ళకు కూడా సాయం చేస్తుంటాడు.

సెక్రటరీ వచ్చి చెప్పాడు "సార్ ! మీ కోసం మల్లిఖార్జునరావుగారట వచ్చారు. మీతో ప్రత్యేకంగా మాట్లాడాలట."

అతనిపేరు వినటంతోనే కృష్ణసుమంత్ తల ఎత్తి చూస్తూ "హాల్‌లో వున్నారా ? లోపలకి రమ్మను" అన్నాడు.

వాళ్ళని డ్రాయింగ్ రూమ్‌లో కూర్చోబెట్టి మాట్లాడసాగాడు. మల్లిఖార్జునరావు, అతని ఫ్రెండ్ కలిసివచ్చారు. ఫ్రెండ్ తమ్ముడికి డి. జి. ఎస్. పి. లో ఉద్యోగం వేయించమనీ, అక్కడ పోస్ట్ ఒకటి ఖాళీగా ఉందని తెలిసి మీ దగ్గరకు వచ్చామనీ, అక్కడ ఆఫీసర్లంతా మీకు తెలును కాబట్టి రికమెండ్ చెయమని అడగడానికి వచ్చామనీ చెప్పారు.

అతను క్షణం ఆలోచించి ఆ ఉద్యోగ వివరాలు అన్నీ అడిగి పుస్తకంలో నోట్ చేసుకుని "అలాగే! చూద్దాం" అన్నాడు.

అతను 'అలాగే ! చూద్దాం' అని ఎప్పుడైతే అన్నాడో ఆ ఉద్యోగం ఆ అబ్బాయికి వచ్చేసిందన్నమాటే !

వచ్చిన ఇద్దరి ముఖాలు ఆ మాట వినటంతోనే సంతోషంతో వెలిగిపోయాయి, వచ్చినపని తేలిగ్గా అయినందుకు. ఆ వూళ్ళో అతనికి ఎంత ఇన్‌ఫ్లూయెన్స్ ఉందో అందరికీ తెలిసిన విషయమే !

"నన్ను మళ్ళీ ఎప్పుడు రమ్మంటారు !" మల్లిఖార్జునరావు ప్రశ్నించాడు.

"రేపు వస్తే మీకు ఏ సంగతీ చెపుతాను."

"నేను వస్తాను. మా ఫ్రెండ్ వూరు వెళ్ళిపోతున్నాడు, తమ్ముడి గురించి వచ్చాడు ఇక్కడికి."

"అలాగే !" చిరునవ్వుతో తల ఊపాడు.

✚ డాక్టర్ సలహాలు ✚

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎం. జి. — గుడివాడ

మా పాప వయస్సు 3 సం॥లు. 4 నెలల క్రితం 'నెఫ్రాటిక్ సింద్రోమ్' అనే రోగం వచ్చింది. హైదరాబాద్‌లో ఆస్పత్రిలో చూపించగా నయమయింది. ఈరోగం తిరిగి వస్తుందా? రాకుండా ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయండి?

★ ఈ రోగం తిరిగి రాగల అవకాశాలు వున్నాయి. ఈ రోగానికి నిర్ణీతంగా ఫలానా కారణం అంటూ కనుగొనబడలేదు కాబట్టి ముందు జాగ్రత్తల విషయంలో ప్రత్యేకంగా చెప్పటానికి ఏదీలేదు. కాని ఆహారంలో ఎక్కువ ప్రోటీన్లు యివ్వటం, శరీరంలో నీరు చేరకుండా 'కార్టిసోన్' వంటి మందులు వైద్య పరివేక్షణలో యివ్వటం, శరీరంలోని లవణాల అమరికను కాపాడటం, తీసుకోతగిన ముందు జాగ్రత్తలు.

వై. ఎస్. -- నిడుబ్రోలు

నాకు 3 నెలలనుండి నోటిపూత వున్నది. ఏమీ తినలేకుండా వున్నాను. ఆకలి బాగానే వుంటుంది. దీనికి ఏమి చెయ్యాలి?

★ నోటిలో తరచు పుండ్లు లేక పూత ఏర్పడటం ఆహారంలో విటమిన్ 'బికాంప్లెక్స్' తెగలోని 'రిబోఫ్లేవిన్' (విటమిన్ బి—2) అనేదాని లోపంవల్లే అని ప్రస్తుతం అందరికీ తెలిసిన విషయం. ఆకలి బాగానే వున్నా అన్నం ఎక్కువ మోతాదులో తీసుకుంటున్నా ప్రాధాన్య సత్తువలు గల పదార్థాలు తీసుకోకపోతే ప్రయోజనం శూన్యం కదా! అందులోనూ బియ్యాన్ని రెండు, మూడు సార్లు 'పాలిష్' చేయించి 'మల్లెపూవు'లాగా అన్నం వుడికించి తినటం ఒక అంతస్తు విలువగా మారిన ఈ రోజుల్లో మళ్ళీ దంపుడుబియ్యానికి మళ్ళే వారెందరు? అలా చేయలేని పక్షంలో నాగరికంగా 'రిబోఫ్లేవిన్' 5 మి. గ్రా. మాత్రలు రోజుకు 3 వంతున నిరంతరం వాడండి. దీనితోపాటే కొబ్బరిపాలు, కామంచి ఆకురసం, సగ్గుబియ్యం జావ మొదలయినవి వాడటం మంచిది. అన్నం ఉడికే సమయంలో గంజి వార్చినట్లయితే దాన్ని నిమ్మరసం కలిపిగాని, మజ్జిగ కలిపిగాని త్రాగితే చాలా మంచిది.

టి. ఎమ్. — హిందూపూర్

మా అబ్బాయి వయస్సు 12సంవత్సరములు. మొదట కడుపునెప్పికి 'మోషన్ టెస్టు' చేయిస్తే 'టేప్‌వర్మ్' వుందని తేలింది. దానికి 15 రోజుల కొకసారి ఒక మాత్ర యిచ్చి పగలు విరోచనాల మందు వేయమన్నారు. ఇలా 5 మార్లు వెయ్యటమైనది గాని పాము పూర్తిగా పడలేదు. ముక్కలుగా పడుతున్నవి. పిల్లాడు నీరసపడి పోతున్నాడు. దీనికి సరైన మందు ఏమైనావున్నదా?

★ 'ఫెక్స్ మాస్' అనే మందు క్రమబద్ధంగా వైద్య పర్యవేక్షణతోను 10 రోజుల ముందునుంచే లివర్ దెబ్బతినకుండా గ్లూకోజ్ మొదలైనవి వాడిగాని యివ్వకూడదు. అందులోనూ ఒకసారికీ మరొకసారికీ మధ్య కనీసం ఒక నెల వ్యవధి విధిగ అవుసరం. పైసూచనల ప్రకారం ప్రస్తుతానికి ఆ 'టేప్‌వర్మ్'తో పోరాటం ఆపి మంచి ఆహారం మొదలైనవి వాడి ఆరోగ్యం మెరుగు పరచండి. రెండు నెలల తర్వాత తిరిగి ప్రయత్నించండి.

వి. ఆర్. — గోకవరం

మా అబ్బాయికి 12 సం॥లు. పగలంతా బాగానే వుంటాడుగాని రాత్రిపూట మాత్రము పిచ్చిపనులు చేస్తూవుంటాడు. ఒక గంటసేపు ముక్కు విపరీతంగా పెద్దశబ్దముతో చీదుకొనటము, మరొక గంటసేపు నీటితో నోరు పుక్కిలించటము లాంటివి చేస్తూవుంటాడు. ఈ లక్షణాలేమిటి?

★ ఈ లక్షణాలు మానసిక దౌర్బల్యాన్ని మెదడులోని అతిసున్నిత భాగాలు ముఖ్యంగా నలుగురితో కలిసి తిరిగే విధానాన్ని గ్రహించి ఆచరింపచేసే ప్రదేశం సరిగా పనిచేయటంలేదని తెలుపుతున్నాయి.

మీరు నిపుణులైన 'సైకియాట్రిక్'లను కలుసుకోనటం వారి సలహాపై తగిన చికిత్స చేయించటం మంచిదని నా సలహా.

కె. వి. ఎన్. వి. -- బొబ్బిలి

మా అమ్మాయి వయస్సు 12 సం॥లు. ఆరోగ్యంగానే వుంటుందిగాని కాళ్ళు ముడుచుకొని మఠం వేసుకొని కూర్చోలేదు. భోజనం చేసే సమయంలో, ముందుకు వంగినప్పుడు మోకాలు, నడుము నెప్పని బాధపడుతుంది. పైకి వాపేమీ కనిపించదు.

★ పుట్టుకతోనే కొందరికి కొన్ని కీళ్ళ నిర్మాణంలో ఏర్పడే కొన్ని లోపాలవల్ల ఆ కీళ్ళు సాధారణంగా చేయగలిగే వనితనాల కన్నా తక్కువ పనితనం కలిగి వుండటం, ముఖ్యంగా జాపటం, ముడవటం మొదలైనవి మామూలుగా కూర్చోలేకపోవటం, నడవలేకపోవటం జరుగుతుంది. కీళ్ళలోపలి 'లిగమెంట్స్' అనబడే కండరాలు పొట్టివైతే ఇలా జరుగుతుంది.

ఇలా మాత్రమే కాకుండా స్థూలకాయంగల వారికి, ఎక్కువగా నడక మొదలైన వ్యాయామం చేయవలసిన అవసరం లేనివారికి ఇలా కీళ్ళ కదలికలలో అవరోధాలు ఏర్పడవచ్చును.

ఈ భాగాలను క్రమక్రమంగా వ్యాయామము చేయటం ద్వారా అక్కడి కండరాలను సడలింప చేసినట్లయితే పరిస్థితిలో చాలా మటుకు మార్పు వస్తుంది. ప్రకృతి సిద్ధమైన శరీరోపయోగాలని సక్రమంగా వాడబడటానికేగాని, నిరుపయోగపరచటం ద్వారా దానిని అణగత్రొక్కితే ఇలా జరిగే అవకాశం ఎక్కువ. ★

''రేపు సాయంత్రం ఏడు గంటల తరువాత వస్తాను.''

''అయితే మా ఇంటికి డిన్నర్‌కి వచ్చేయండి.''

''ఆఁ! ఎందుకండీ! మా సిస్టర్ షాపుకి వెళ్దాం అంటే ఈ రోజు పనివుంది, రేపువెళ్దాం అని చెప్పాను. రేపు తీసుకువెళ్ళకపోతే వూరుకోదు. షాపునుండి ఇలా వస్తాం'' అంటూ మొహమాటంగా నవ్వుతూ చెప్పాడు.

''నేనేం ప్రత్యేకంగా డిన్నర్‌కి పిలవటం లేదుగా! రేపు మీరు, మీ సిస్టర్ ఇలా మా ఇంటికి డిన్నర్‌కి వచ్చేయండి.''

ఇక అతని మాట తీసేయలేక 'అలాగే' అంటూ చెప్పి ఫ్రెండ్‌తో కలిసి వెళ్ళిపోయాడు.

వాళ్ళు వెళ్ళిపోయాక అతని ఆలోచనలు హారితమీదకు వెళ్ళాయి. చిరునవ్వు అతని పెదవుల మీద క్షణంసేపు లాస్యం చేసింది 'ఇతని చెల్లెలే ఆమె' అని తెలియదు. మల్లికార్జునరావు అతనికి

మువ్వల మురళి

పరిచయం అయి ఆరునెలలు అవుతూంది.

ఒక ఫ్రెండ్ ద్వారా పరిచయం అయితే, ఒక కేసు విషయమై మాట్లాడడానికి అతను ఫ్రెండ్‌ని తీసుకుని కృష్ణసుమంత్ ఇంటికి రెండు మూడుసార్లు వచ్చాడు. అతనితో ఏదో చిన్న పని ఉండి ఇంటికిగాని. ఆఫీసుకిగాని ఫోన్ చేద్దాం అనుకున్నాడు కృష్ణసుమంత్. సర్లే! ఎలాగా అలా వెళ్తున్నాను కాబట్టి వాళ్ల ఇంటిదగ్గర ఆగి మల్లికార్జునరావుతో మాట్లాడి వెళ్ళిపోవచ్చు అనుకున్నాడు. అతను ఆ సమయంలో లేనందువలన వాళ్ళ చెల్లెలు తలుపుతీసింది తను మద్రాసులో చూసిన అమ్మాయి ఆశ్చర్యపోయాడు తను.

హారిత మరో విధంగా అర్థం చేసుకుంది. ఆ అమ్మాయిని ఏడిపించటం కోసం అడ్రసు తెలుసుకు వచ్చినట్టు ఊహించి, అసలు తనను ఏం చెప్పనివ్వకుండా తలుపులు మూసేసింది. 'ఇది మరీ బాగుంది' అని మనసులో నవ్వుకుని ఇంటికి వచ్చేశాడు.

ఆ తరువాత ఆ సంగతి అతను మల్లికార్జునరావుకి చెప్పలేదు, చెల్లెల్ని కోప్పడతాడని. అతను చెప్పిన కేసు విషయంలో గెలవటంతో వాళ్ళ ఫ్రెండ్స్ అంతా తనకి డిన్నర్ ఇవ్వటంవలన కాదనలేక తప్పనిసరిగా వాళ్ళ ఇంటికి వెళ్ళాడు.

ఆ విషయాలు అన్నీ గుర్తువచ్చి నవ్వు వచ్చింది కృష్ణసుమంత్‌కి. హారిత విశాల నేత్రాలలో ఆ కాంతి, ముఖంలో కళ, మనిషిలో ఠీవి, దర్పం ఏ పురుషుడి మనసునైనా ఒక ఊపు ఊపుతాయి. ఆ లేడికళ్ళు చూస్తే గుండెలకి గేలం వేసి లాగినట్టు వుంటుంది.

సెక్రటరీ వచ్చి 'అవతల అంతా మీ కోసం చూస్తున్నారు' అని చెప్పటంతో ఆలోచనలు కట్టిపెట్టి, హాలులోకి దారితీశాడు.

[ఇంకా వుంది]

సున్నితమైన అందం సరిత అందం... ఆ అందాల
తార కోరుకునేది మృదుత్వాన్నిచ్చే లక్స్.






సరిత అందం సున్నితంగా, ముచ్చటగొల్పే అందం. ఆమె కోరుకునే మృదుత్వం కోసం ఆమె ఎప్పుడూ ఎన్నుకునేది లక్స్.

"నా చర్మ సౌందర్యాన్ని మృదువుగా, అందంగా తీర్చిదిద్దేది లక్స్. అందుకే నేనెప్పుడూ కావాలని కోరుకునేది లక్స్". అంటుంది సరిత.

శుద్ధమైన, సౌమ్యమైన లక్స్—
సినిమా తారలకు సౌందర్యాన్నిచ్చే సబ్బు

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్ట ఉత్పాదన

HLL 6102


శక్తివంతమైనది
SUPER POWER
Chek
DETERGENT POWDER
1 Kg.
సూపర్ పవర్
చెక్
తళతళలాడే
తెలుపునిచ్చే డిటర్జెంట్ పౌడర్.
రోజూ బట్టలు ఉతికే పని చాల సమయం తీసుకొంటుంది.
మీకు కావలసింది త్వరగా పని చేసే డిటర్జెంట్ పౌడర్ మాత్రమే.
చెక్ యొక్క సూపర్ పవర్ ఫార్ములా బట్టల లోనికి చొచ్చుకొని
పోయి ఎటువంటి మురికినైనా అతి సులువుగా తొలగిస్తుంది.
చెక్ మీ బట్టలకు అధిక తెల్లదనాన్నిస్తుంది.
మరింత తెల్లదనం కోసం
చెక్ తో ఉతకండి, తేడా చెక్ చేయండి
1 కి.గ్రా. రూ 12.37 (పన్నులు అదనం)

పెళ్లి

(18వ పేజీ తరువాయి)

అప్రయత్నంగా అతని చూపు కారు గరేజ్‌లో గొలుసుతో కట్టేసిన కుక్క మీద పడింది. లావుగా, ఆరోగ్యంగా, దృఢంగా, సింహంలా ఉందది. తన పిల్లల్ని అంత ఆరోగ్యంగా భైరవశాస్త్రి నిస్సందేహంగా చూడలేదు.

అసూయ తెలియని భైరవశాస్త్రి మనసులో సన్నగా మంట లాంటిది రేగింది.

ఇంతలో హఠాత్తుగా బాండ్ వినిపించింది. మేళ తాళాలతో పెళ్లివారికి మధ్యాహ్నం టిఫిన్ బయలుదేరింది. రెండు రకాల స్వీట్స్, రెండు హాట్స్‌తో టిఫిన్ విడిదికి బయలుదేరింది— బాండ్ వెనకాతల కవిత పెద్ద పెద్ద జరీ బుటాలున్న నీలం రంగు కంచి పట్టు పరికిణీ, అదేరంగు పట్టు జాకెట్టు వేసుకుని వెళ్తోంది. ఆ అమ్మాయి చేయి పట్టుకుని గులాబీరంగు పట్టుచీరతో, ఒంటినిండా రకరకాల రాళ్ల నగలతో మెరిసిపోతూ మాలతీదేవి కూడా ఉంది.

భైరవశాస్త్రి అలాంటి ఖరీదైన పట్టుబట్టలు కాలెండర్లలో దేవతా ఫొటోలకి తప్ప నిజంగా మనుషులు కట్టుకోగా చూడలేదు. కళ్లు విప్పార్చుకుని ధగధగా మెరుస్తున్న ఆ బట్టల వైపు చూస్తున్నాడు.

బాండ్ మేళం ఎదురింటి మేడలోకి వెళ్లిపోయింది.

ఈ సందడంతా చూస్తున్న భైరవశాస్త్రికి గొప్పవాళ్ల పెళ్లి ఎలా ఉంటుందో చూడాలని కుతూహలం కలిగింది. తనని గేటు దగ్గరికి కూడా రానివ్వరు. ఎలా చూడటం?... ఎలాగైనాసరే దొంగతనంగా చూడాలనిపించింది భైరవశాస్త్రికి.

మెల్లిగా గేటు పక్కనించి సందు చేసుకుని ఎదురింటి మేడలోకి వెళ్లాడు. పందిట్లో చాలామంది ఉన్నారు. అందరూ ఖరీదైన మనుషులే. డబ్బు తెచ్చిన హోదా, విశ్రాంతి, ఓ విధమైన అహంభావం ప్రతివారి మొహంలోనూ కనపడుతున్నాయి. అందరూ చలాకీగా తిరుగుతూ హుషారుగా మాట్లాడుకుంటున్నారు.

ఇంటిముందున్న తోటలో అశోకచెట్టు దగ్గర నిలబడి అందర్నీ పరకాయించి చూస్తున్న భైరవశాస్త్రికి పెళ్లికొడుకెవరో అర్థం కాలేదు.

కాఫీ ఫలహారాలయ్యాక ఆడపెళ్లివారు మళ్లీ బాండ్‌తో వెళ్లిపోయారు.

ముహూర్తం రాత్రి 7.30 కి. సాయంత్రానికే పెళ్లి మండపం తయారయింది. చిన్న మండపం ముద్దుగా ఉంది. మండపం చుట్టూ మల్లెలు, ఎర్ర గులాబీలు కలిపి కట్టిన దండలు వేలాడుతున్నాయి. మధ్యలో రకరకాల అందమైన పూసలతో తయారు చేసిన బుట్టలున్నాయి. తోటంతా కూడా చెట్ల ఆకుల మధ్య రకరకాల రంగుల్లో విరబూసిన పువ్వుల్లాగా రంగుల బల్బులు అమర్చారు. ఆ వీధి సగం వరకూ రకరకాల డిజైన్లతో బల్బుల తోరణాలు అమర్చారు. దూరం నుంచి చూస్తే, పట్టుచీర ముఖమల్ తివాసీమీద పేర్చినట్టు మంచి ముత్యాలతో, పగడాలతో చాకచక్యంగా కుట్టినట్టుంది.

ముహూర్తం సమీపిస్తోంది. ఆడపెళ్లివారింటి నుంచి ఊరేగింపు బయలుదేరింది. పట్టుచీరల గరగరలతో, రాళ్ల నగల ధగధగలతో, స్త్రీలు పళ్లాలలో పసుపు కుంకుమ,

వాయిదాల్లో బతుకు!

పెరుగుతున్న ధరలతో
కొనుగోలు శక్తి పోటీ పడలేక
సామాన్యులు ఆశలతో
రాజీ పడలేక
నిత్యావసర వస్తువులు తప్ప
చీరల నుండి స్టీల్ సామాను దాక
వాయిదాల వల్ల తెచ్చుకుంటున్నారు.
వాయిదాలపై
ఏనుగునైన కొనవచ్చు.
వస్తువుతెచ్చుకున్నప్పుడు తీపి చేస్తుంది
వాయిదా చెల్లించాలంటే వాంతివస్తుంది
అంతా వాయిదా బతుకులు
ఫాయిదాలేని అతుకులు.

— యస్. యస్. రెడ్డి

దగ్గు గప్‌చిప్

గ్లైకోడిన్, ఇబ్బందిపెట్టే
అన్ని రకాల
దగ్గుల కోసం



గ్లైకోడిన్, దగ్గును ప్రేరేపించే
నాలుగు స్థానాలలో పనిచేస్తుంది.

1. మెదడులో దగ్గాలని అనిపించే
   కోరికను కలగనివ్వదు.
2. గొంతులో గరగరలాడటం నుంచి
   ఉపశమనం ఇస్తుంది.
3. ఊపిరితిత్తుల్లోని కఫాన్ని బయటకు
   తెచ్చేస్తుంది.
4. ఛాతీలో, పట్టుకునేలాంటి అసౌకర్యాన్ని,
   దూరంచేసి విశ్రాంతినిస్తుంది.

గ్లైకోడిన్ శ్వాస హాయిగా తీసుకునేందుకు,
హాయిగా నిద్రపోయేందుకు తోడ్పడుతుంది.

గ్లైకోడిన్

దగ్గుల్ని తగ్గించడంలో
భారతదేశంలో ముందడుగు.

Alembic

అలెంబిక్ — డాక్టర్లకు
వీరి మందులపై
విశ్వాసం ఉంది.

everest/80/ACW/166 TL

గాజులబేరం - భోజనానికి సరి

వ్యాపారంలో, పెద్దగా లాభమూ లేకుండా నష్టం లేకుండా, దానిది దానికే సరిపోతూంటే, "గాజులబేరం – భోజనానికి సరి అన్నట్టున్నది మన వ్యాపారం" అంటూండటం వాడుకైంది.

ఈ సామెతకు పార్వతి పెట్టిన శాపమే కారణం.

ఒకసారి పార్వతీదేవికి గాజులపై మనస్సు పోయింది. అంతలోనే ఆవీధినొక గాజులసెట్టి వెళ్ళుతుండగ అతడిని పిల్చింది. గాజులసెట్టి లోపలకు వచ్చి గొంగడి పరచి మలారం దింపుకుని, పార్వతికి రకరకాల గాజులు చూపించాడు.

ఒకరకం గాజులు ఆమెకు నచ్చాయి. గాజుల బేరం ఆడుగాడుము కాబట్టి బేరం వేయకుండానే, గాజులు తొడిగించుకున్నది. డబ్బు తెచ్చి ఇవ్వటానికి లోనికెళ్ళింది. తన వద్ద డబ్బులేదు. భర్త పరమేశ్వరుడా ఇంట్లో లేడు. ఎక్కడికి వెళ్ళాడో, ఎప్పుడొస్తాడో, ఆమెకు తెలియదు. భర్త తిరిగి రావాలి, గాజులసెట్టికి డబ్బులివ్వాలి. "ఆయన ఇప్పుడే వస్తారు, డబ్బు ఇస్తా..." నని గాజులసెట్టిని కూర్చోబెట్టింది.

భోజన సమయం అవుతూంది. "పాపం సెట్టికి భోజన సమయమేగా... ఎలాగూ వంటచేయాలిగా.. కొంచెం ముందుగా వంట చేస్తే గాజులసెట్టికి బాగుంటుంది" అనుకొని వంటింటిలోకి వెళ్ళింది. భర్తకు భోజనం పెట్టకుండా సెట్టికి భోజనం పెట్టగూడదేమోననే అనుమానం వచ్చింది పార్వతీదేవికి.

"ఎందుకొచ్చిన గొడవ... కావలసిన సామానులిస్తే అతడే వంటచేసుకుంటాడు" ని సమాధానపడుకుని స్వయంపాకానికి కావలసిన సకల సామానూ తీసుకొచ్చి సెట్టి ముందు పెట్టి. వంటచేసుకుని భోజనం



చేయుమన్నది. "వంటచేసుకుని, భోజనం చేయటానికి గదిశుభ్రం చేసియిస్తా" నని లోపలకు వెళ్ళింది.

గాజులసెట్టి పార్వతి స్వయంపాకానికిచ్చిన సామాను చూచి ఆశ్చర్యపోయాడు. తను తొడిగిన గాజుల ఖరీదుకన్నా రెండింతల ఎక్కువ అవుతుంది ఆ సామాను ఖరీదు. పార్వతి అమాయకురాలనుకున్నాడు. ఆమె భర్త వచ్చి, ఆ సామాను చూస్తే, తనామెను మోసపుచ్చానని విరగతంతాడని తన మర్యాద దక్కదనుకొని, వంటసామానుమూట కట్టుకొని, గాజులమలారం సర్దుకుని, రోడ్డున పడ్డాడు గాజులసెట్టి.

గది శుభ్రంచేసి పార్వతి బైటకొచ్చింది. సెట్టి కన్పించలేదు. గుమ్మంలోకి వచ్చి బైటకు చూసింది. బజారున వెళ్ళుతున్నాడు సెట్టి. పిల్చింది. అతడు వినిపించనట్టుగా తొందరతొందరగా నడిచి వెళ్ళిపోతున్నాడు.

తన వద్ద డబ్బు తీసుకోకుండా, తనను ఋణస్థురాలుగా చేసి, సెట్టి వెళ్ళటం పార్వతి బాధ. ఎంత గొంతు చించుకుపిల్చినా సెట్టి తిరిగైనా చూడలేదు.

పార్వతి అతడికి గర్వమనుకొన్నది. ఆమెకు కోపం వచ్చింది "ఏనాటికీ ఇంతే! గాజుల బేరం- భోజనానికి సరి" అని శపించింది.

ఆనాటినుండీ, పార్వతి శాపం తగలటం వల్ల గాజులసెట్టి ఎంతజాగ్రత్తగా గాజులు తొడిగినా, సగానికిసగం చిట్లిపోతుంటాయి. అందువల్ల గాజులబేరం లాభసాటి లేక వాళ్ళ తిండికి మాత్రమే సరిపోతూంది.

ఆనాడు పార్వతి కోపం కొద్దీ పెట్టిన శాపం గాజులసెట్లకూ సెట్లకూ, మాత్రమేగాక సెట్లుగాని వాళ్ళకు కూడా తగిలి "గాజులబేరం భోజనానికి సరి" అన్నట్లు వాళ్ళ వాళ్ళ వ్యాపారాలు అవ్వటం మనకళ్ళెదుటే జరుగుతుందిగా

– పద్మావతి గంగాధర్

కొత్త బట్టలు పట్టుకుని ముత్తైదువలు బయలుదేరారు.

మంత్రాలు చదువుతూ మధ్యలో పదుస్తున్న పురోహితుడు అది మాలతీదేవితో నవ్వుతూ అన్నాడు, "అమ్మా! ఈ పసుపు కుంకుమ వగైరా పెట్టిన పళ్ళాలు మగపెళ్ళివారికే చెందుతాయి. ఆ ప్రయత్నం మీదే ఉన్నారు కదా! మళ్ళీ తర్వాత అయ్యో మాకు తెలీదే అంటారేమో! మీరు అన్నీ లాంఛనంగా పద్ధతి ప్రకారం జరిపించమన్నారు కనక గుర్తు చేస్తున్నాను."

'మరేం ఫరవాలేదన్న'ట్లు తలాడించింది మాలతీదేవి.

ఊరేగింపు మంటపందాకా వచ్చి ఆగిపోయింది. మంటపం చుట్టూ చిన్నా పెద్దా అందరూ మూగిపోయారు. పదడుగుల దూరంలో ఉన్నవారికి మంటపంలో ఏం జరుగుతున్నదీ తెలియటం లేదు. పెళ్ళి తతంగం మొదలయింది.

ఆడపెళ్ళివారు పెళ్ళికొడుక్కి లాంఛనంగా వెండి చెంబు, వెండి పళ్ళెం, పట్టు బట్టలు చదివించారు. అన్నీ పద్ధతిప్రకారం జరుగుతున్నాయి. పందిట్లో అందరికీ గోల్డ్‌స్పాట్ ఇస్తున్నారు. ఒకడు బాంద్బీ లడ్డూ, తాంబూలం ఉన్న పాకెట్లు అందరికీ పంచుతున్నాడు. అందరి ముఖాల్లోనూ చిరునవ్వులే.

పెళ్ళి ముగిసింది. మగపెళ్ళివారందరికీ బట్టలు పెట్టారు. అతిథులందరికీ అనేకరకాల పిండి వంటలతో, పాయసంతో మృష్టాన్నభోజనం లభించింది.

దూరంగా నిలబడి పెళ్ళి సందడంతా గమనిస్తున్న భైరవశాస్త్రికి ఒక్కసారి గొప్పవాళ్ళ పెళ్ళికొడుకునీ, పెళ్ళికూతుర్నీ చూడాలనిపించింది.

మంటపం దగ్గర జనం పల్చబడ్డారు. ఉన్న కొంచెంమంది మధ్యనుంచీ వంగి చూసాడు భైరవశాస్త్రి.

పెళ్ళికొడుకూ, పెళ్ళికూతురు స్థానంలో అందంగా పట్టుబట్టలతో, బుల్లి బుల్లి నగలతో సుందరంగా అలంకరింపబడిన రెండు చందనపు బొమ్మలున్నాయి !!

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. —సం.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ప్రశంసనీయం :

నేను చాలాకాలంగా చూస్తున్నాను, సాహిత్య రంగంలోనివారికంటె, ఇతర రంగాలలోనివారే సాహిత్యానికి ఎక్కువ సేవ చేయడం. అలాగే ఇతర రంగాల విద్యార్థులూ సాహిత్యంలో ముందుకువచ్చి ప్రశంసలు పొందుతున్నారు. దీనికి తాజా ఉదాహరణ గాంధీ మెడికల్ కాలేజి విద్యార్థిని టి. సుహాసిని ఇటీవల జరిగిన కాలేజి ఫౌండర్స్‌డే సందర్భంగా జరిగిన తెలుగు వ్యాసరచనపోటీలో ప్రథమ బహుమతి పొందటం. టి. సుహాసిని మొదటినుంచీ చదువుతోను వ్యాస రచనాదులలోను ప్రథమురాలిగా ఉంటున్నది. "మన సమాజంలో స్త్రీల ఉనికి" అనే విషయమై జరిగిన వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందింది. ఈమె డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ టి. గి. నారాయణాచారి కుమార్తె.

బస్సు చార్జీల హెచ్చింపు :

కాలంవారిసికొర్ధి వచ్చి మంచినీళ్లు పంగా వ్రాతం అయిందన్నాడు ఒక మిత్రుడు. పేదల నిత్యజీవితపు రాకపోకలు కూడా కాశీగంగాయాత్రల వంటివి అయ్యాయి బస్సు చార్జీల హెచ్చింపుతో. ఎనిమిదిసంవత్సరాల క్రితంసిటీ బస్సులలో కనీసపు చార్జి 10 పైసలు. అది నేడు 30 పైసలయింది. జూలై 2న మంత్రివర్గం చేసిన నిర్ణయం పుణ్యమా అని. ఆటోలో ప్రయాణం చేయడం విలాసం అనుకొనేవాళ్లం, ఇకమీద బస్సు ప్రయాణం కూడా విలాసమే. పెట్రోలు, ఆయిలు, లూబ్రికెంట్స్, టైర్లు, ట్యూబులు మున్నగు మోటారు అంగాల ధరలు, ఇతరఖర్చులు, ఉద్యోగుల జీతాలు పెరగడం వల్ల రోడ్డు రవాణా సంస్థకు ఏటా 27 కోట్ల, 12 లక్షల రూపాయల నష్టం కలుగుతున్నందున బస్సు చార్జీలు పెంచవలసి వచ్చిందని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పత్రికా ప్రతినిధులకు తెలిపారు. సిటీ సర్వీసులలో కనీసపు చార్జి 30 పైసలు. తర్వాత ప్రతి రెండు కిలోమీటర్ల దూరానికి పది పైసలు. ఎక్స్‌ప్రెస్ సర్వీసు అయితే, పది పైసలు అదనం.

పెక్కు సంస్థలకు సంజయ్ పేరు :

దేశంలో పలువురు ఇందిరా కాంగ్రెస్ వారు పెక్కు సంస్థలకు సంజయగాంధి పేరు పెట్ట దలచినట్లే, రాష్ట్ర ప్రభుత్వం కూడా పెక్కు సంస్థలను సంజయ్‌గాంధి పేరుతో స్థాపించడానికి నిర్ణయించింది. నగరంలో స్థాపించే ఆటోమొబైల్ అకాడమీకి సంజయగాంధి పేరుపెట్టాలని మంత్రి మండలి జూలై 2న నిర్ణయించింది. ఇటీవలనగరంలో నెలకొల్పిన వైద్య విజ్ఞాన సంస్థకు కూడ సంజయ్ గాంధి పేరుపెట్టడానికి నిర్ణయం జరిగింది. హంగరీ సహకారంతో ఆల్విన్ సంస్థ తయారు చేసే ఇంటెగ్రేటెడ్ బస్ కోచ్‌లకు సంజయగాంధి పేరుపెట్టాలని నిర్ణయమయిందనికూడా ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

కోర్టుకెక్కిన శ్రీ కొండయ్య హృద్రోగం :

రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య హృదయవ్యాధికి అమెరికాలో చికిత్స పొందదలచి చికిత్సా వ్యయం చెల్లించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. విదేశాలలో చికిత్సావ్యయాన్ని చెల్లించరాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దాని మీద శ్రీ కొండయ్య హైకోర్టుకు నివేదించుకొన్నారు. న్యాయమూర్తి శ్రీ మాధవరావుతో ఏర్పడిన ఏక సభ్య ధర్మాసనం . విదేశాలలో వైద్య

"మాకు పెళ్లొద్దు!"

జపానులో నానాటికీ స్త్రీ స్వాతంత్ర్యోద్యమం పాతుకుపోతోంది. వివాహ బెడదలతో సంబంధం లేకుండా వుండాలనుకునే స్త్రీలు రోజు రోజుకు ఎక్కువవుతున్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం లభించిన స్త్రీలు వివాహానికి సుముఖులుగా లేరు. వారిలో భర్తల అజమాయిషీ నుండి విముక్తి పొందాలనే ఆకాంక్ష హెచ్చు పెరుగుతోంది. క్రిందటి సంవత్సరం నూటికి 32 మంది వివాహం పట్ల సుముఖతను వ్యక్తపరచగా ఈ సంవత్సరం నూటికి 23 మంది మాత్రమే వివాహానికి సుముఖత వ్యక్తపరిచారు. ఈ 23 శాతం స్త్రీలు వివాహం జరగకపోతే మనశ్శాంతి వుండదు అంటున్నారు. మనశ్శాంతి కన్నా మించినది స్వాతంత్ర్యం అంటున్నారు మిగిలినవారు. ఉద్యోగాలకు, సాంఘిక సేవకు చాలామంది స్త్రీలు విడబడుతున్నారు.

చికిత్సకు ప్రభుత్వం డబ్బు చెల్లించవలసిందిగా తీర్పు చెప్పింది. దాని మీద రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు చేయగా తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి, న్యాయమూర్తి శ్రీ కె. పున్నయ్యలతో ఏర్పడిన ధర్మాసనం శ్రీ మాధవరావు ఇచ్చిన తీర్పును ధృవపరచి, ప్రభుత్వం అప్పీలును కొట్టివేసింది. ఈ విషయమై ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకోడానికి కూడా ఈ ధర్మాసనం అంగీకరించలేదు. ఈ ధర్మాసనం నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం జూలై 9న లక్ష 22వేలరూపాయలు విడుదలచేసింది. శ్రీ కొండయ్య జూలై 4వ తేదీన ప్రధాన న్యాయమూర్తి పదవి నుంచి విరమించారు. అమెరికాలోని క్లీవ్‌ల్యాండ్ ఆస్పత్రిలో ఆయనకు శస్త్ర చికిత్స జరిగింది, ఆయన కోలుకొంటున్నారు.


సంవత్సరం పాటు రజతోత్సవాలు :

ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే నవంబరు 1వ తేదీకి 25వ ఏడు వస్తుంది. ఆ సందర్భంగా సంవత్సరం పాటు రజతోత్సవాలు జరుపాలని రాష్ట్రప్రభుత్వం జరిపిన నిర్ణయం మేరకు జూలై 7వ తేదీన ముఖ్యమంత్రి పలువురు ప్రముఖులను సమావేశపరచి, వారిఅభిప్రాయాలు సేకరించారు. సమావేశం ప్రారంభంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, రజతోత్సవ కార్యక్రమం వివరించారు. బలహీన వర్గాలవారు, యువకులు, రైతులురజతోత్సవాలలోపాల్గొనేట్లు చూస్తామని ఆయన తెలిపారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఇళ్ళ స్థలాలు లేనివారికి ఇళ్ళస్థలాలు ఇవ్వాలని కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ గిరిప్రసాద్, జిల్లాల నుంచి వచ్చే అధికారులకు నగరంలో తాత్కాలిక వసతి కల్పించాలని ఆస్థానకవి డాక్టర్ దాశరధి, మత సామరస్యం కల్పించేందుకు వివిధ మతాలవారి ప్రార్థనాదుల కోసం ప్రార్థనా స్థల సముదాయం ఏర్పాటుచేయాలని పార్లమెంట్ మాజీ సభ్యులు శ్రీ కె. పి. మల్లికార్జున్, స్వర్గీయ చిత్తూరు నాగయ్య, శ్రీమతి కన్నాంబల విగ్రహాలు ప్రతిష్ఠించాలని చలనచిత్రతార శ్రీమతి జమున సూచించారు.

కలెక్టర్లకు ముఖ్యమంత్రి లేఖ :

పేదరికంతో అలమటిస్తున్న బలహీనవర్గాల జిల్లాకు కనీసం 5000 కుటుంబాల పరిస్థితిన్నా మెరుగుపరచాలని, ఈ కార్యక్రమం ఈ సంవత్సరం నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి జిల్లా కలెక్టర్లకు ఒక లేఖ వ్రాశారు. ఈ కార్యక్రమం వల్ల వారి జీవనప్రమాణం మెరుగుకావాలని ఆయన కోరారు. 1988 నాటికి బలహీనవర్గాలవారిలో సగానికి సగం మంది పరిస్థితి చక్కబడాలని ప్రధాని ఆశయం గనుక, వారి అభివృద్ధి ఉద్దేశించిన పథకాల పట్ల అత్యంత శ్రద్ధ చూపాలని కూడా ఆయన సూచించారు.

ఏ రో “రో హి ణి !”



ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి, జూలై 18న భారత్ మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం ‘రోహిణి’ని నాలుగంచెల రాకెట్ వాహనంమీద రోదసిలోకి పంపి భూమికక్ష్యలో ప్రవేశపెట్టి—యీ ఘనత సాధించిన ప్రపంచ దేశాల్లో ఆరవదైంది!

శ్రీనివాస సాహితీ సమితి పోటీలు :

శ్రీనివాస సాహితీ సమితి అంతర్జాతీయ సంవత్సరసందర్భంగా1979లో నిర్వహించినబాలల నాటికా రచన పోటీలో గెలుపొందిన బాలబాలికలకు బహుమతిప్రదానం శ్రీ త్యాగరాయ గాన సభ మినీ హాలులో మే నెలలో జరిగింది. బహుమతి ప్రదాన సభకు డాక్టర్ పి. ఎస్. ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేకాధికారి డాక్టర్ అంతటి నరసింహం ముఖ్య అతిథిగా విచ్చేసి బాలబాలికలకు నగదు బహుమతులు అందజేసి, సమితి కృషిని ప్రశంసించారు. బాల సాహిత్యంలో నాటికలు అనే విషయమై శ్రీయుతులు తిరుమల రామచంద్ర, ఏడిద కామేశ్వరరావు ప్రసంగించారు. బాలబాలికలలో సహజంగానే నాటకీయత ఉంటుందని దానికి దోహదం చేస్తే వారి సర్వతో ముఖాభివృద్ధి! అవకాశం ఉంటుందని, బాలబాలికలు తమ ప్రవర్తనతో, నాటకీయంగా తమ తల్లిదండ్రులకు, పెద్దలకు మార్గదర్శకులవుతారని వారు తమ ప్రసంగాలలో సూచించారు. బహుమతి నందుకొన్న వి తరపున బాలల పక్షాన కర్నూలు జిల్లా విద్యా

విద్యార్థి మాస్టర్ ఎస్. ఖలీల్ పాషా, బాలికల పక్షాన హైదరాబాద్ విద్యార్థిని కుమారి కె. శ్రీవల్లి కృతజ్ఞతలు తెలిపారు. ప్రారంభంలో సమితి కార్యదర్శి శ్రీ తుంగతుర్తి విశ్వనాథశాస్త్రి స్వాగతం చెప్పగా, చివర సహాయోపకర్త శ్రీ ఎ. వి. జనార్దనరావు ధన్యవాదాలు చెప్పారు.

మగవాడు గాని మగువ :

ఇటీవల ప్రపంచంలో లింగం మార్పిడి కేసులు తరచు వింటున్నాము. 60 సంవత్సరాల క్రితం

హైదరాబాద్ నోట్ బుక్

ఆంధ్ర దినపత్రికలో 'రామక్కగా మారిన రామన్న' అనే వార్త వెలువడింది. జనం ఆ విడ్డూరం చూడడానికి విరగబడి వెళ్ళారు. వృదనపల్లి సమీపంలోని గ్రామంలో 20 సంవత్సరాల యువకునిలో హఠాత్తుగా మార్పులు వచ్చాయి. రొమ్ములు పెరిగాయి, మీసాలు రాలిపోయాయి. మర్మాంగాలు కుచించుకుపోయాయి లోపలికి. అతడికి అప్పుడే పెండ్లయింది. కొంతకాలం కాపురం చేశాడు బాగానే. ఈవిడ్డూరానికి భయపడి మదనపల్లి ఆస్పత్రిలో చూపించాడు. అక్కడి వైద్యులు అతనిని కొన్ని నెలలు ఆస్పత్రిలో ఉంచుకొని సలక్షణంగా స్త్రీగా మార్చారు. అతని భార్య గోల పెట్టింది. అతడు, అతని భార్య తర్వాత మరొకరిని పెండ్లాడి సవతులయ్యారు.

ఇటీవల హైదరాబాదులో 20 సంవత్సరాలపాటు మగువగా మనుగడ సాగించి మగవాడయిన ఒక వ్యక్తి విచిత్రోదంతం తెలిసింది. ఈమె 18 సంవత్సరాలదాక మగువగా ఉంది. ఆమెలో స్త్రీత్వం క్రమంగా అంతరించడం ప్రారంభమయింది. ఆమె కొంత గాభరాపడి నగరంలోని జన్యశాస్త్ర వ్యాధి చికిత్సాలయంలో చేరింది. అక్కడ ఆమెను పూర్తిగా పురుషుణ్ణి చేశారు, వైద్యులు శస్త్ర చికిత్స చేసి. వైద్యులు ఈమె జననేంద్రియాన్ని శస్త్ర చికిత్స ద్వారా మూసివేశారు. ఈ ఆస్పత్రి డైరెక్టరు డాక్టరు ఒ. ఎస్. రెడ్డి ఈ చికిత్సా విధానాన్ని వివరించారు.

ఉత్ప్రేక్ష :

"ఇందిరా కాంగ్రెస్ వారు దేశమంతటా ప్రతిదానికీ శ్రీ సంజయగాంధి పేరు పెట్టాలని ఇంతగా తాపత్రయపడుతున్నారెందుకూ?" అనడిగాడు ఒక అమాయకుడు. "లాయర్ ద్యాన్ ది కింగ్ హిమ్‌సెల్ఫ్"—అనే సామెత పూరికే పుట్టిందా?" అన్నాడో కతల పండిన రాజకీయ పండా.

అవీ ఇవీ అన్నీ

[illegible]

గేయసంపుటి. రచన: శ్రీ ఇరువారం లోకనాథం. 32 పేజీలుగల ఈ పుస్తకంవెల రు. 3—50. ప్రతులకు : వల్లేసీమపబ్లికేషన్స్, చిత్తూరు లేదా రచయిత పేర, తెలుగుపండిట్, ఇరువారం, చిత్తూరు.

[illegible]

ఇతిహాసిక నాటిక. రచన : శ్రీ "దినమణి", 52 పేజీలు. వెల : పదరూపాయలు. ప్రతులకు : 1. శ్రీ ఎ. దినమణి, కొత్తపేట, నూజివీడు. 2. సాహితీ సమితి, నూజివీడు, కృష్ణా జిల్లా.

[illegible]

మినీ కవితా సంపుటి. రచన : శ్రీవెంపలి వెంకటశివప్రసాద్, 26 పేజీలు. వెల: రు. 2.50. ప్రతులకు : లవ్లీ బుక్ సెంటర్, ఆర్.టి.సి. బస్‌స్టాండ్, అనకాపల్లి, లేదా రచయిత పేర, బోయిన వారివీధి, అనకాపల్లి.

[VIBGYOR] ఇతర పద్యాలు

రచన : కే. వి. బి. వి. సింగరాచార్య, 78 పేజీలు. వెల: రు. 4.00. ప్రతులకు : సింగరాచార్య సంస్మరణ సమితి, 33, గజపతి లాలాలేన్, మదరాసు—600005.

బాలల నాటికలు

రెండు నాటికలు. రచన : శ్రీ కొల్లు మధుసూధనరావు, 22 పేజీలు, వెల : రు. 2.00. ప్రతులకు : 1. రచయిత పేర, జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, సూర్యాపేట, నల్లగొండజిల్లా. 2. స్టార్ బుక్ హౌస్, సూర్యాపేట, ఏలూరు రోడ్, విజయవాడ—2.

నెహ్రూ కళాపరిషత్

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యాన ఆగస్టులో అఖిలభారత స్థాయిలో లలిత సంగీతము, తెలుగు సినిమా పాటలు, హిందీ సినిమా పాటలలోను కూచిపూడి, భరత నాట్యం, రికార్డు డ్యాన్సులలోనూ, పోటీలు నిర్వహింపబడును. పై పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సినీ సంగీతదర్శకులు, నృత్య దర్శకులు వ్యవహరింతురు. వివరములకు నెహ్రూ నాటక కళాపరిషత్, నియర్ లీలామహల్, నెల్లూరు-3 వ్రాయవచ్చునని కార్యదర్శి తెలిపారు.★

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన లందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.

మేం మిత్రులం అయిదుగురం సెంటర్లో మంచిని కిళ్లీలు వేసుకుంటున్నాం. సాయంత్రం సమయం. చల్లటిగాలి మెల్లిగా వీస్తూ శరీరానికి సుఖాన్నిస్తోంది. షాపింగుకని బాగా మేకప్పు చేసుకున్న స్త్రీ పురుష వృద్ధాదులు బజార్ని నింపేసారు. బస్సులు, కార్లు, లారీలు, రిక్షాలు చిటీ చిటీగా వేగంగా దూసుకు పోతున్నాయి. బజారు సందడిలో మా సంభాషణల సరళి.

మిత్రుల సంభాషణ, నిత్య జీవిత సమస్యలు, రాజకీయాలు, ప్రపంచపు వింతల్ని దాటి సినిమాలలో చాలా సేపు తిరిగి తిరిగి–చివర్కి సాహిత్య చర్చలోకి నడిచింది. ఆ క్రితం వారపు పత్రికలో నా కథ 'ఖాళీ కుర్చీ' వచ్చింది. ఒకడు దాన్ని చీల్చి చెండాడగా, మరొకడు ఆకాశాన్కి ఎత్తేసాడు. ఆ చర్చ అలాగే సాగుతూ వుంది. నేను అంతా వింటూ చిరునవ్వు నవ్వుతూ వుండగా–చర్చ జీగటలాగా సాగుతూ వుంది. ఆవేశ కావేశాలు పెరిగాయి. అప్పుడు–

'నమస్కారం మాష్టారూ' అని ఒక అపరిచితుడు మా మధ్యకి వచ్చాడు. అతను నాసిన ప్యాంటూ, బుష్కర్టూ వేసుకున్నాడు. కాళ్ళకి అతుకుల చెప్పులు, మాసిన గడ్డమూ, కళ్ళకి జోడా గల అతన్ని అయిదుగురమూ, మాటలు ఆపి–చూస్తూ వుండిపోయాము.

“ప్రఖ్యాత రచయిత పుండరీకాక్షుడు గారు మీకు తెలుసా సార్?” అన్నాడతను.

“ఈయనే ఆయన” అని అతనికి నన్ను చూపించాడు మా రెడ్డి.

“నమస్కారం. నా జన్మ తరించింది. నేను చిరకాలం నుండీ మీ రచన్లని చదివి చదివి–పిచ్చెత్తిపోయి–మిమ్మల్ని చూడాలని తపించి తపించి క్షణించి క్షణించిపోయాను. ఇంతకాలానికి నా కలలు ఫలించాయి. నన్ను ఆశీర్వదించండి' అంటూ నా కాళ్లమీద పడబోయిన–అతన్నిపట్టుకుని ఆపి “ఇంతకు మీ పేరేమిటి? ఏం చేస్తూ వుంటారూ–” అని అడిగాడు శర్మ.

“నా పేరు నారాయణ. నేను సాహిత్య జీవిని. పుస్తకాలుంటే చాలు, సర్వం మరచిపోతాను. నా జీవితమంతా పుస్తకాలే. నా ఆరాధ్య దైవాలు రచయితలే (శ్రీ త పుండరీ కాక్షుడిగారి కథలూ, నవలూ,)



నారాయణ్లు

పాలడుగు వెంకటేశ్వరరావు

కవితలూ, నాటకాలూ అన్నీ చిన్నప్పట్నుండీ చదివి ఆశ్చర్యపోయి, మూర్ఛ వచ్చినంత పనయి, ఆయన్ని చూడాలని చిన్నప్పట్నుంచీ కలలుగని, ఆరాటపడి, పిచ్చెత్తిపోవటాన్కి సిద్ధంగావున్న నాకు ఈరోజు వారి దర్శనం కావటం నా అదృష్టమే అనాలి. నేను ఈ దారిన దావయ్య లాగ పోతూ వుండగా శ్రీ పుండరీకాక్షుడుగారి పేరు వినపడి ఆగి పోయాను. చివరికి నా 'దైవాన్ని' పట్టుకున్నాను. మీకు థాంక్సు చెప్పాలి—' అని వినయంగా చేతులు కట్టుకున్నాడు నారాయణ.

నారాయణ చూపుతున్న అభిమానాన్కి నా గుండె నీరవబోగా, దాన్ని అదిమి ఆపటుకుని—'వీరు శర్మగారు; కవులు. ఇతను రెడ్డి; గేయ రచయిత. ఈయన శాస్త్రి; ప్రఖ్యాత విమర్శకులు. పోతే వీడు నాయుడు; నావలిస్టు. వీళ్ళందరి రచనలూ పత్రికల్లో వస్తూ వుంటాయి' అని పరిచయం చేసాను. 'ఓహో!— ఆహా!!— అహహా!!!— అలాగా!!!!' అంటూ— నారాయణ క్రుంగిపోయి చేతులు జోడించాడు - అందరికీ, సొంతం కరిగిపోయినట్లాయి — 'అమ్మమ్మ, గురూగారూ! నా జన్మ తరించిందండీ.' అన్నాడు. మిగతా అందరం జావగారి అదోక లాగ అయిపోగా —

'సరస్వతీ మూర్తులయిన మీ అందరి పరిచయం వలన నా జన్మ పునీతమయిందండి. మీ అందరూ నన్నుక్షమించి' నాతో వచ్చి కాఫీలు సేవించాలి. తప్పదు మరి, దయచేయాలి' అంటూ బలవంతం పెట్టి మమ్మల్నందర్నీ కోమల విలాస్ లోకి లాక్కుపోయాడు నారాయణ.

కడుపుల్లో కాళీ లేకపోయినా — అతని మాటని కాదనలేక అందరం కోమల విలాస్ లోకి జొరబడి, మైసూరు పాకూ, పెసరట్లూ, కాఫీ లోపలికి తోసేసాం. బిల్లు మొత్తం పదిరూపాయలూ చెల్లించి, మరలా మా అందర్కీ కిళ్ళీలు, సిగరెట్లు సమర్పించి సంతోష పడిపోయిన నారాయణ — క్షణాల్లో మా అందర్కీ అప్తుడయి పోయాడు!

ఆ తర్వాత అతన్ని వివరాలు అడిగి — అతను ఒక కంపెనీలో గుమాస్తా అనీ - కథలు, కవితలు, నవల్సు మీదే బ్రతుకుతాడనీ — రచయితలంటే పడి ఛస్తాడనీ — ప్రక్క వూళ్ళో ఒక సాహితీ పీఠం వుందనీ - దానికి నారాయణ అధ్యక్షుడని మొదలగున వివరాలు తెలుసుకుని సంతోషించాం. సోయా, కాలు చేతులూ పడిపోయిన వాళ్ళమే అయాం.

బాగా ప్రొద్దుపోయేదాక అవీ ఇవీ మాట్లాడుకున్నాక మమ్మల్నందర్నీ ఇళ్ళ దగ్గర దింపి అడ్రసులు తెలుసుకుని, సెలవు పుచ్చుకుని వెళ్ళిపోయాడు నారాయణ

అది జరిగాక మూడోనాడు మా ఇంటికి వచ్చాడు నారాయణ. కూర్చోపెట్టి మర్యాద చేసాను.

“గురూగారూ! చెప్తే నమ్మరుగాని మొన్న నేను తెనాలి వెళి వచ్చాడు అక్కడి సాహితీ సమాఖ్య కార్యదర్శి, నా మిత్రుడుగా ఆయన మూర్తిగారు అన్న మాటల ద్వారా తెలిసింది. ఆ వూళ్ళో సాహితీపిపాసులందరూ మీగురించి ఎంతో గొప్పగా అనుకుంటారట,

మీ వంటి ప్రఖ్యాత రచయిత నాకు పరిచయులవటం నా అదృష్టంగా పొగిడాడతను. వీలు చూసుకుని మిమ్మల్ని ఆహ్వానించి, మీటింగు కండక్టు చెయ్యాలనుకుంటున్నార్ట! తప్పకుండా అక్కడ సభ పెట్టమని చెప్పివచ్చాను" అన్నాడు.

'అలాగా!' అన్నాను సంతోషం ముప్పిరిగొనగా.

'అతను అన్నీ ఏర్పాట్లు చేసి ఉత్తరం రాస్తానన్నాడు. మీటింగు గ్రాండుగా వుండాలని మరీ మరీ చెప్పి వచ్చాను' అన్నాడు. 'థాంక్స్ నారాయణగారూ! మీ అభిమానానికి కృతజ్ఞుడ్ని' అన్నాను.

'అన్నట్టు— అక్కయ్యగార్ని కూడా పిలుస్తారట. ఆమెకి పట్టుచీర పెట్టాలని వారి సంకల్పమట. మీ గొప్పతనంలో సగం వాటా ఆవిడదేనని వాళ్ల ఉద్దేశ్యం. ఏమంటారు?' అన్నాడు.

'ఏమంటాను?! మీ ఇష్టం' అన్నాను. కాసేపు అవీ ఇవీ మాట్లాడి—

నారాయణా !

'నాకు చిన్న సాయం చెయ్యాలి మీరు?' అన్నాడు నారాయణ.


'చెప్పండి. వీలయితే తప్పకుండా చేస్తాను' అన్నాను.

'మాకు నిన్ననే ఇంక్రిమెంటల్ ఎరియర్స్ వచ్చాయి. మరో పది రోజుల్లో ఫెస్టివల్ అడ్వాన్సు వస్తుంది. అదీ ఇదీ కలిపి కొంత మొత్తం అవుతుంది. మా సాహితీ పీఠం సభ్యుల నుంచి చందాలు పోగుచేసాం. అంతాకలిపి రెండు మూడు వేలు అయితే— దాంతో మీ కథలు కొన్నిట్ని ఏరి పుస్తకంగా వేస్తామని వుద్దేశ్యం' అన్నాడు.

'ఎందుకులే నారాయణా!' అన్నాను— అతని మీద నాలో కృతజ్ఞత పొంగి పొరలగా.

'అయ్యమ్మ! మీరు కాదనకూడదు. మొత్తం రెండువేల కాపీలు వేస్తాము. ఆంధ్రాలో బుక్ సెల్లర్సందరూ నాకు తెలుసు. వాళ్లంతా మీ పుస్తకాలంటే పడి చచ్చేవాళ్లే! అచ్చైన లైబ్రరీకెళ్తాయి. ఖర్చులన్నీ పోను అయిదారు వేలు మిగులుతాయి. అందులో మూడువేలు మీ యితర ప్రచురణలకీ వాటికీ పోగా— రెండు వేలు పెట్టి మీకు బెజవాడలో ఘనసన్మానం చెయ్యాలని ప్లాను. నా జేబులో రూపాయుంటే నిలవదు. అందువల్ల ఈ రెండు వందలూ మీ దగ్గర దాచండి. త్వరలోనే చందాల డబ్బూ మీకు తెచ్చి యిస్తాను.' అని ఆ డబ్బు నా చేతిలో కుక్కి వెళ్లి, పోయాడు— నారాయణ.

ఈ నారాయణవంటి నిస్వార్థ జీవి, సాహిత్య సేవకుడగా అసలు వుంటాడా అని అనుకున్నాను. ఇటువంటి సాహిత్యాభిమానుల వల్లనే మంచి సాహిత్యం వెలుగు చూడగలుగుతూ వుందని అనిపించింది. కేవలం అభిమానంతో నా గురించి ఇంత త్యాగం చేస్తున్నాడు నారాయణ! మరుసటి నెల మూడోనాడు లైబ్రరీలో కనపడ్డాడు నారాయణ. 'ఇలా రండి మాట' అని


ఛాంపియన్ డిటర్జంట్ కేక్!
1అప్
మరింత తెల్లదనంతో మీకు విజయం!
మీకు డబ్బులో మరింత ఆదా!
1up
అధిక తీవ్రంగా పని చేసే నురుగ, అధికంగా తెలుపుచేసే పదార్థాలతో శక్తి, దాంతోపాటు శుభ్రతతో పాటు తెల్లదనాన్ని ఇస్తుంది మీకు వన్-అప్- దాంతో తెల్లవాటికి మరింత తెలుపు, రంగువాటికి మరింత మెరుపూ వస్తుంది.
వన్-అప్, మరే ఇతర డిటర్జంట్ కేక్ కన్నా ఎక్కువకాలం మన్నుతుంది. ఎందుకంటే, వాడగానే తొందరగా అరిగిపోతుందిగనక. అంటే ఉతికే ప్రతిసారీ మీరు డబ్బును ఆదా చేస్తున్నారన్నమాటే!
POWER PLUS
1UP
THE CHAMPION DETERGENT CAKE
తెల్లదనానికి మీ పాలిట ఛాంపియన్!
ASP/WL-IUP 2R
విట్కో లిమిటెడ్, కాలోల్ 389 330 గుజరాత్.

హుషారుగా ప్రక్కకి తీసుకెళ్ళి చాలాసేపు మాట్లాడాడు నారాయణ. నా పుస్తక ప్రచురణకి అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయట! బెజవాడలో ప్రింటు చేయిస్తాడట. అందువలన మర్నాడు వస్తాననీ, ఒక ఇరవై మంచి కథలు ఏరి వుంచమనీ చెప్పి, అప్రకారమే వచ్చి పట్టుకెళ్ళాడు నారాయణ. వెళ్ళగా వెళ్ళగా— 'ఈ సంగతి మీకు తెలుసా? మీ పుస్తక ప్రచురణ సంగతి ఆ శర్మగారికి చెప్పాను. అప్పుడు అక్కడ రెడ్డిగారూ, శాస్త్రిగారూ, నాయుడుగారూ వున్నారు. వాళ్ళేమన్నారో తెలుసా? "అః! అతని కథలు ట్రాష్. ఏమంత బావుండవు. వీరి కథల్ని పట్టుకు ప్రేలాడతారు? మావి ఒక నవలో, కవితా సంపుటో లేక విమర్శనా గ్రంథమో వేయగాదా? బాగా వుంటుంది' - అని. నేను ఒప్పుకోలేదనుకోండి."

'వాళ్ళు అంత ఘోరంగా మాట్లాడారా? మిత్ర ద్రోహమా?' అన్నాను కోపంగా పళ్ళు కొరికి.

'ఏమో. నాకేం తెలుస్తుందండీ? అన్నట్టు మనలో మన మాట ఈ సంగతి నేను మీకు చెప్పినట్టు వాళ్ళతో అనకండి. కడుపులో వుంచుకుంటారని అన్నాను.

నారాయణా!

వాళ్ళ మాటలకి నాకే ఎంతో బాధ అనిపించిందనుకోండి. ఎవరేమన్నా మన పుస్తకం మాత్రం రాక ఆగదు. కాకపోతే వాళ్ళ స్వభావాల్ని వాళ్ళు బయట పెట్టుకున్నారు' అని వెళ్ళిపోయాడు నారాయణ.

ఒకనాడు మధ్యాహ్నం బజార్లో కనపడి చూడనట్టు తల వంచుకుని వెళ్ళిపోయాడు శర్మ. ఆ సాయంత్రం కూరగాయల మార్కెట్ దగ్గర ఎదురైనా శత్రువుని చూసినట్టు చూసి తొలగిపోయాడు రెడ్డి. ఒకరాత్రి సినిమాహాలో కలిసి – కోపంగా కొట్టేటట్టు చూసాడు శాస్త్రి. క్లబ్బులో నన్నుచూసి గాండ్రించి చూశాడు నాయుడు! ఏవిటీ వీళ్ళ అల్పత్వం?!! నిజంగా ఈ లిటరరీ ఫీల్డులో ఇంత జెలసీ మరెక్కడా వుండదేమో అనిపించింది. అప్పటివరకూ ఎంతో ఫ్రెండ్లీగా తిరిగిన మేం అయిదుగురం పరమ శత్రువుల్లాగా అయినట్టు నాకనిపించింది. ఇదేం పద్ధతి?

నేనయితే వాళ్ళకి ఏ మోసం, అన్యాయం చేయలేదు.

వాళ్ళ ఓర్వలేనితనాన్ని బాహాటా పెట్టుకుని వాళ్ళే గబ్బిగా తయారయ్యారు.

నా కథల్ని చెత్త కథలనీ, నేనో చెత్త రచయితననీ నారాయణతో వాళ్ళు అనటం నీచం, ఘోరం, వంచన, మిత్రద్రోహమున్నూ. పైగా నా పుస్తకం వేయొద్దనీ— తమ పుస్తకాల్ని వెయ్యమనీ వాళ్ళు నారాయణని బలవంతం చెయ్యటం నీచాతినీచం. ఈ ప్రబుద్ధులే, అప్పుడప్పుడు మిత్రులుగా నటిస్తూ నా కథలలో ఏవో లోపాల్ని వెతికి బయట పెట్టటం నాకు తెలుసు. అయితే అదంతా నా మంచిని కోరిన సద్విమర్శ అనుకున్నాను నేను — అప్పుడు. లోలోపల నిండిన వాళ్ళ కుళ్ళుతనం అలాగ బయట పడేదని అనిపిస్తుంది ఇప్పుడు. ఏమైనా నేను పొరపడ్డాను. నా తాహతుకి తగని దుర్మార్గులతో—వంచకులతో స్నేహం చేసాను. నారాయణ వంటి మంచి స్నేహితుడు దొరకటంవలన ఇప్పుడు వాళ్ళ బండారం బైట పడింది.

పది రోజుల తర్వాత— నారాయణ మా ఇంటికి వచ్చాడు.

కాఫీ తాగుతూ కబుర్లు చెప్పాడు. నిజంగా నారాయణది మంచి కంపెనీ. నిన్ననే ఆ తెనాలి వాళ్ళు లెటరు వ్రాశారట. నేను ఉపన్యాసమివ్వాలిట. ఆ తర్వాత నాకు సన్మానమట! 'మీ అంగీకారం తీసుకుని ఉత్తరం రాస్తే, డేటు ఫిక్సుచేసి కరపత్రాలు అచ్చువేసి 'ఇంటి మేటు' చేస్తామన్నారు' అన్నాడు నారాయణ హుషారుగా సిగరెట్ కాలుస్తూ.

'సరే అలాగే కానీండి' అన్నాను – కృతజ్ఞుడనయి.

'నేను ఇప్పుడే వాళ్ళకి రాస్తాను. ఏ.సి. రూం బుక్ చేయమంటాను. కారు పంపిస్తారు. మీరూ, అక్కయ్యగారూ అందులో వెడితే నేను ట్రైనులో వస్తానులెండి.'

'అదేంటి నారాయణా? అందరం కలిసి ఆ కారులోనే వెడదాం. సాహిత్య సేవకుడివి. నువ్వూ నా అంత వాడివే. నా కంటె గొప్పవాడివేమో అసలు.'

'అలాగే- అది మీ అభిమానం. అంతే.' అని నవ్వాడు నారాయణ.

"అన్నట్టు మీ పుస్తకానికి బొమ్మ వేయించాను. చాలా బాగా వచ్చింది

స్వీటి మెరుపులు అని పేరు పెట్టాము. ఎలా వుంది?'' అన్నాడు.

'బాగానే వుంది.'

'—ఐదు రంగుల్లో వస్తోంది. బ్లాక్ మేకింగుకి ఇచ్చాను. పేరుకొని ప్రెస్సులో ఇచ్చాను. ఈ నెలాఖర్లోనే ప్రింటింగు అయిపోతుంది. పోతే వచ్చేనెల మార్చి కనుక గ్రాంటు వుంటుంది. వెంటనే లైబ్రరీలకి పార్శిల్సు పంపుతాము. బుక్ సెల్లర్సు కూడా అడుగుతున్నారు. ఏది ఏమైనా ఏప్రిలు ఫస్టు వీక్‌లో క్యాషు మన చేతిలో వుంటుంది. బహుశా ఉగాది నాడే మీ సన్మాన సభ. అప్పుడే నా జన్మ ధన్యమయేది. నిజంగా నేను అదృష్టవంతుడ్ని గురూగారూ.' అన్నాడు నారాయణ తన్మయంగా.

నా గుండెల్లో ఆనందం లావాలా తన్నుకు వచ్చింది.

'ఆ ఫంక్షన్ ఏదో ఈ వూళ్లోనే పెడదాం నారాయణా! అది చూసి ఆ నయవంచకులు కుళ్లి కుళ్లి ఏడ్వాలి' అన్నాను. అని 'ఏమంటారు ఆ శాస్త్రి, శర్మ, రెడ్డి, నాయుళ్లు?' అన్నా. 'ఏమనగలరు? — అలాగే, అంతా మీ ఇష్టప్రకారమే చేద్దాం. కాని ...' అంటూ దిక్కులు చూసాడు నారాయణ. 'ఏమిటి నారాయణా? ఏమిటి ఏ సందేహం?' అని అడిగాను.

'ఆ చందాల డబ్బు బ్యాంకులో మా సెక్రటరీ మూర్తి పేర వుంది. వాడు వూళ్లో లేడు. అర్జెంటుగా ప్రెస్‌వాళ్లకీ, కాగితం వాళ్లకీ అడ్వాన్సు కట్టాలి. లేకపోతే పుస్తకం రావటం ఆలస్యమవుతుంది' అన్నాడు తల వంచుకుని బాధపడుతూ.

'పైకం ఎంత కావాలి నారాయణా?' అన్నాను.

'ఆ ఎంతా? పదిహేనువందలు కావాలి. లోకేషన్. వారం రోజుల్లో మీది మీకు ఇచ్చేస్తాను. ఇలా మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం నాకు బాధగా వుంది' అన్నాడు.

'పోన్లే. నా దగ్గర వుందిలే, పట్టుకెళ్లు. వారంలోపే అంటున్నావుగా' అని లోపలికి వెళ్లి— మా ఆవిడ వద్దంటున్నా వినకుండా— మా బావమరది నా దగ్గర దాచుకున్న పైకంలోంచి ఆ డబ్బు తెచ్చి ఇచ్చాను. నారాయణ కళ్లు ఉత్సాహంతో మెరిశాయి. శరీరం వుషారుగా వూగిపోగా థాంక్సు చెప్పి వెళ్లిపోయాడు అదిజరిగాక—

వారం తిరిగింది. నెలా అయింది— మూడు నెలలూ జరిగి జూన్ నెల వచ్చింది.

నారాయణ అయిపూ అజా లేడు. అతని ఇంటికెళ్ళి అడిగితే ఏవేళా దొరికేవాడుకాదు నారాయణ. ఏమయాడు?—?? అతను పని చేసే కంపెనీలో ఎంక్వయిరీ చేసాను. అతనికి గుడివాడ ట్రాన్స్ఫరయి వెళ్లిపోయాడని— తెలిసింది. ఇంటి ఓనరును అడిగాను. అతను సెలవుల్లోనే గుడివాడ నుంచి వచ్చి తిరిగి వెళ్తున్నాడనీ— ఆ నెలాఖరుకి మకాం మార్చి ఫామిలీని గూడా షిప్టు చేస్తాడని అన్నాడు— అతనికి ఇల్లు అద్దెకిచ్చినాయన.

నా మనస్సులోని అనుమానం క్రమక్రమంగా బలపడింది.

ఈ నారాయణ నన్ను ముంచలేదు కదా?!! అనుకున్నంత పని చేసాడా నారాయణ!

"ఈ జగతి"

రంగు రంగుల అంతరంగాలు
తీరాలు లేని ఈ జీవనతరంగాలు!
ఒకవైపు మన్మధుని పుష్పలావణ్య
సౌందర్యములు, మరియొకవైపు
ఆకలి చూపుల శరములు
జగతి నిండినది వీటితోనేరా
జాగ్రత్త! లేకపోతే నీ బతుకు గల్లంతురా!

—నాగార్జున

ఆ ఆదివారమే పనిగట్టుకొని నారాయణ ఇంటికి బయలుదేరాను పట్టుకోవాలని. నా అదృష్టవశాత్తూ వీధి మొదట్లోనే కనబడ్డాడు నారాయణ! కాని— నన్ను చూసి కూడా చూడనట్టు తలవంచుకొని వెళ్ళిపోతున్న అతని వాలకమే నాకు ఆశ్చర్యం తెప్పించింది. దుఃఖమూ ముంచుకొచ్చింది. నా కాళ్లు చేతులూ చల్లబడ్డాయి, మా బావమరది డబ్బు మరి!

''నారాయణా! నారాయణా' అని పిల్చాను. నారాయణ ఆగి నా వంక చూసాడు. ఆ చూపు అదోకలాగ వుంది. నన్ను క్రింద నుంచి పైకి చూసి—

'ఎవరండీ మీరు? మీకు ఎవరు కావాలి? ఈ వూరికి కొత్తా? నేను నారాయణను గాదు. నా పేరు వెంకట నారాయణ' అన్నాడు— స్టయిల్‌గా, మిస్చీవస్‌గా.

నాలో కోపం పొంగి వచ్చింది. నా నరాలు బిగిసాయి. కళ్ళు ఎర్రగా అయ్యాయి.

'సర్లే, నేను నీకు తెలీకపోయినా ఫర్వాలేదు. కాని నా దగ్గర తీసుకున్న పైకమన్నా తిరిగి 'యిచ్చెయ్యి నారాయణా! అది నాది గాదు, మా బావమరదిది' అన్నాను దిగులుగా.

'మీరెవరో ఏమో హాస్యమాడుతున్నారా? నడిరోడ్డుమీద ఇలా జోక్స్ వెయ్యటం నాకు బాగాలేదు. బాబ్బాయి నాకు పనుంది. వస్తా' అని గబగబా ముందుకి సాగాడు నారాయణ.

నా కాళ్లు భూమిలోకి దిగిపోతున్నట్లు అనిపించింది. నా కళ్లలో నీళ్లు తిరిగాయి. నిరాశగా చూసాను. నా ఎదురుగా రెడ్డి! జాలిగా నన్ను చూస్తున్నాడు.

'చూడు. రెడ్డీ, వీడు— వీడు...' నా గొంతు రుద్ధమయింది.

'విన్నాను. నా కంతా తెలుసు. మాట్లాడక. నా వెంట రా' అన్నాడు. నేను రెడ్డిని అనుసరించాను.

నారాయణ చకచక వెళ్తున్నాడు. అతని వెనకనే మేము. సరిగ్గా నారాయణ ఇంటి వద్దనే శర్మ, శాస్త్రి, నాయుడు కాపు వేసి వున్నారు. వాళ్లను చూసి గతుక్కుమన్నాడు నారాయణ. వెంటనే వెను దిరిగి చూసాడు. ఈ వయిపున నేనూ, రెడ్డీ. కుందేలులాగా చెవులు ఆడించి ప్రక్క సందులోకి తుర్రుమని దూరి అదృశ్యమయాడు నారాయణ— క్షణాల్లోనే.

తెల్లపోయి మిత్రులం అయిదుగురం నిలబడిపోయాం! కిక్కిర్లు లేవు. మాటలు మాత్రం సీరియస్‌గా సాగాయి. సారాంశం ఏమిటంటే— మా అయిదుగుర్ని బుట్టలో వడేసి— మోసం చేసాడు నారాయణ— ఒకే రకంగా! అలా చేసి తన పబ్బం గడుపుకున్నాడు తప్పు అతన్ని గాదు. చూదే!

గడ్డితో వేసిన మంటలు చప్పున వెలిగి గప్పున ఆరిపోతాయి. గడ్డిపరకల్లాంటి మా బలహీనతలతో మంటలు వేసి చలి కాచుకున్నాడు నారాయణ. ఎన్నాళ్లుగానో పెంచుకుంటున్న స్నేహాన్ని మరచి— అసూయ జెలసీ. ద్వేషాలకి చోటిచ్చినందుకు మా అయిదుగురికి తగిన ప్రాయశ్చిత్తం అయింది —అనుకుని నారాయణకి నమస్కారం చేసి ముందుకి సాగాం సీరియస్‌గా.

ముఖచిత్రం

18—7—80 నాటి శ్రీదేవి ముఖచిత్రం అందాలొలికిస్తూ మనస్సుకెంతో ఆహ్లాదాన్ని కలిగించింది. ఈమధ్య అసభ్య ముఖ చిత్రాలను చూసి చూసి విసుగు పుట్టిన మాకు ఎంతో రిలీఫ్‌గా ఉంది.

నాలుగు కథల్లోను సౌజన్యగారి శిలలో స్పందన చాలా బాగుంది. తను చేసింది తప్పని తెలిసి పశ్చాత్తాపంతో తనకు తనే శిక్ష విధించుకున్న జోగుతి లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు.

ఎస్. ఇందుకుమారి [హైదరాబాద్]

* * *

ఆంధ్రపత్రికలోని అన్ని శీర్షికలు చాలాతియ్యగా ఉంటున్నాయి, కాని ముఖ చిత్రాల విషయంలో కాస్త శ్రద్ధ తీసుకోవలెను. బాల నటీ నటుల చిత్రాలు కూడా ప్రచురిస్తే బాగుంటుంది.

తిరుపూరి గంగరాజు [కాకినాడ]

* * *

18—7—80 తేదీ నాటి పత్రికపై శ్రీదేవి ముఖ చిత్రము ఏమీ బాగాలేదు. ఇటువంటిపైటలు లేని చిత్రాలువేస్తే, ఆంధ్ర పత్రిక [ఆంధ్రప్రదేశ్] విలువ నానాటికి తగ్గుతుందనే చెప్పాలి.

వి. ఎస్. రావు [అహమ్మదాబాద్]

* * *

వృద్ధ కన్య కథ బాగుంది.

ఎం. శారద [పాలకొండ].

18—7—80వ తేదీ మన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "శిలలో స్పందన" కథ చాలా బాగుంది. సీరియల్ "జీవితగమ్యం" చాలా ఉత్సాహంగా ముందుకు పోతోంది. "దేశ దేశాల్లో తెలుగువారు" అన్న వ్యాసం బాగుంది. ఈసారి



కార్టూన్స్ ఎక్కువే కాకుండా అన్నీ బాగున్నాయి.

మొత్తంమీద గత ఐదేళ్లలో ఆంధ్ర పత్రిక చాలా అభివృద్ధి చెందిందని అనుకొంటున్నాము.

వేల్పూరి రామారావు [విశాఖపట్నము]

18—7—80 ఆంధ్రపత్రిక చాలా ఆకర్షణీయముగా ఉంది. "అనుభూతి—అనుబంధం" సీరియల్ రసవత్తరంగా సాగుతోంది.

శిలలో స్పందన, వృద్ధ కన్యలు కథలు చాలా బాగున్నాయి. ఈ మధ్య ఆంధ్రపత్రికలో మంచి కథలను ప్రచురిస్తూ "పత్రిక" విలువను మరింత అధికం చేస్తున్న సంపాదకులకు మా అభినందనలు. రమణయ్యగారి "ధర్మపథం" బాగుంది.

కె. జి. హేమలత, ఎల్. పి. చంద్ర, జె. చెన్నయ్య, జి. వెంకటయ్య [కుప్పం]

సీరియల్

25—7—80 సౌదామిని ముఖ చిత్రం ఆంధ్ర పత్రికకు ఏమీ బాగోలేదు. అనుభూతి—అనుబంధం సీరియల్ ముగింపు బాగుంది. జీవితం అనేది ఒక విచిత్రానుభూతి. ఆ అనుభూతికి భానుమూర్తి పాత్ర చిత్రీకరణ, శైలి, రచయిత జీడిగుంట రామచంద్రమూర్తిగారు చాల చక్కగా చిత్రీకరించారు! ముఖ్యంగా వీరు పాఠకులు వ్రాసే ఉత్తరాలను ఎక్కువగా ఉత్తరాల శీర్షికలో ప్రచురించక, సెన్సార్ పాటిస్తూ చెత్తబుట్టలో వేయడం వల్ల చాలా మంది నిరాశ చెంది వీరాకు లెటర్స్ రాయడం మానే ప్రమాదముంది! గమనించగలరు.

లక్కరాజా ప్రఫుల్లచంద్ర [ధర్మవరం]

* * *

25—7—80వతేదీ సౌదామిని ముఖచిత్రంతో వెలువడిన మీ [మా] పత్రిక నయనానందకరంగా ఉన్నది. ఈ వారం నుంచి కొత్తగా ప్రారంభమైన ఆర్. సంధ్యాదేవి సీరియల్ మువ్వల మురళి ఆదిలోనే మమ్మల్ని ఆకట్టుకొంది. ఈ సీరియల్‌కు వేసిన శంకుగారి బొమ్మ మాకు బాగా నచ్చినది. జీవిత గమ్యం సీరియల్ అనుకోని మలుపు తిరిగింది. ప్యాట్రాప్‌గారి కలువు మొక్కల కథ సూపర్బ్. సామాన్యుని సణుగుడు పత్రికకే హైలెట్.

ముప్పూరి కన్యాకుమారి, ముప్పూరి సుబ్బారావు [అమరావతి]

• • •

4.7.80 నాటి ఆంధ్రపత్రికలో "జీవిత గమ్యము" సీరియల్‌లో సెక్స్ పత్రికల్లో ఉండ వలసిన వర్ణన కన్పించింది. "వక్షాన్ని భాస్కర్ భుజానికి తగిలించినట్లు చేసింది, మెత్తగా ఒత్తింది, పైట జారింది, తెల్లని రవిక ఉబ్బి గుండ్రంగా, ఎత్తుగా ఉంది. హేమంత దీక్షగా జ్యోతిలక్ష్మి తొడల్ని చూస్తుంది. జ్యోతిలక్ష్మి తొడలు, హేమలత స్తనము తనలో ఏవో కాంక్షలు రేకెత్తిస్తుంటే —, ఇత్యాది ఉద్రేకమైన, అసభ్యమైన, అసందర్భమైన పద ప్రయోగాన్ని స్త్రీలయిన వరలక్ష్మిదేవి గారు వాడుకోవడం. . .

నల్లి ధర్మారావు [అర్జలి, శ్రీకాకుళం జిల్లా]

సామాన్యుని సణుగుడు

సామాన్యుని సణుగుడు శీర్షికలో విరాజీగారి రాసిన "ఎగురుతున్న ఆర్టీసి ఛార్జీలు" వ్యాసం చాలా బాగుంది. బస్సు ఛార్జీలు మరీ పెంచేశారు. బ్యాటు మార్కెటీర్లను, అధిక ధరలను అదుపులో ఉంచేది పోయి, సామాన్య మానవుడు ప్రయాణం చేసే బస్సులమీద, రైళ్ల మీదే ఛార్జీలు పెంచడం, మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టే !!

చి. వి. రామనాధరావు [మధిర]


లోకంపోకడ

"లోకం పోకడ"లో పూర్వెన్ గారి కార్టూన్లు నేటి రాజకీయ పరిస్థితులను గురించి వ్యంగ్యంగా ఉండి ఎత్తి చూపిస్తున్నాయి.

ఈ వారం రెండు కథలు రెండు ఆణిముత్యాల్లాగా ఉన్నాయి. కథల సంఖ్య పెంచితే పాఠకులు ఆనందించగలరు.

బట్టల మీద మరకలు పడితే ఏం చేయాలి? వ్యాసం విజ్ఞాన దాయకంగా ఉంది.

యు. యు. ఉరుకుందు [ఎమ్మిగనూరు]



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


భార్యాదానం..?
"ఆమె నా భార్య అని సందేహించకు! ఆవిడను ఆనందపరచు! సుఖపెట్టు! నావల్ల దక్కని సుఖం, సంతోషం నీవల్లనే ఆవిడకు ప్రసాదింపబడాలి! నా మాట కాదనకు" అంటూ అతిథిగా వచ్చిన ఆప్తమిత్రుడిని ప్రాధేయపడ్డాడా భర్త!....అందుకు అంగీకరించిన ఆ మిత్రుడికి ఆ తర్వాత ఎదురయిన అనుభవాలేమిటి?
చతుర ఆగస్టు సంచికలో ప్రచురిస్తున్న ప్రఖ్యాత రచయిత గుల్షన్ నందా నవల 'కారు మేఘం' చదవండి. నవలతో పాటు అదనంగా అద్భుత 'చతుర ప్రపంచం', నవ్వించే 'చతుర కథలు', రెండు రంగుల చిత్రాలు చతుర ప్రత్యేకతలు.
ప్రతి నెలా 1వ తేదీకి వెలువడే నవ నవలావేదిక 'చతుర'.
చతుర
132 పేజీలు, 125 పైసలే!


SALOFEN
ANALGESIC TABLET
SALOFEN